మాటలే నవ సాంకేతికల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 104, పేజీలు : 10+6 వెల : 6.50


## చీటింగ్ కేసులో దంపతులకు 12,640 యేళ్ల జైలు

13లో

## బిజెపి ఒత్తిడి, డబ్బు ప్రభావమే నా ఓటమికి కారణం: మాజీ సిఎం

# అర్బన్ ప్రాంతాల్లోనూ శాశ్వత భూ హక్కులు

## 123 పట్టణాల్లో 15,02,392 ఎకరాల్లో భూమిసర్వే

### పూర్తి ప్రామాణికాలతో, పారదర్శకంగా వివాదాలకు చోటులేకుండా పట్టాల పంపిణి



**విజయవాడ, మే14,ప్రభాతవార్తప్రతినిధి:** అర్బన్ ప్రాంతాల్లో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షపథకాన్ని క్రియాశీలకంగా అమలుచేసే దిశలో ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాల మేరకు ఈ సర్వేని నిర్దేశిత వ్యవధిల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి అధికారులతో ఆయన నేరుగా మాట్లాడే సందర్భంలో 123 అర్బన్ ప్రాంతాల్లో 15,02,392 సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటికే గ్రామీణ పత్రాల్లో మొదటి దశ సమగ్రభూసర్వేను పూర్తి చేసి, 2000 మందికి శాశ్వత భూమి హక్కు పత్రాలు అందించామన్నారు. దేశంలోనే ఒక ఆదర్శవంతంగా చేపట్టిన శాశ్వత భూహకు భూరక్షపథకం ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ఈ చర్య వలన గతంలో భూమి హక్కుదారులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, వివాదాలుండవన్నారు. రాష్ట్రంలో భూవివాదాలు ఉండకూడదన్నదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అందుకోసమే సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సర్వేను నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని, సాంకేతిక పరికరాలను అవసరాలకు అనుగుణంగా తెప్పించుకోవాలని ఆదేశించారు. సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన ఈ పని వలన రెవెన్యూ వ్యవస్థ సమగ్రంగా ప్రక్షాళనవుతుందన్నారు. దీని వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దుగ్ధతతో విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.

తాము ఎటువంటి అడ్డంకులు సృష్టి చేస్తున్నామన్నారు. ప్రజలు నమ్మి పాలన అప్పగించారని, వారికి మంచి చేసే దిశలోనే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు (మొబైల్ ట్రిబ్యునల్స్)ను తక్షణం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. సర్వేకి సంబంధించిన ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి, సంచార న్యాయశాలలు ఉంటాయన్నారు. ఇవి సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు. వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు. దీని వలన పక్షపాతం, వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కుడా వస్తోందన్నారు. సర్వేలో ఏరియల్ ప్లైయింగ్, డ్రోన్ ప్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. సర్వే అనంతరం శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీ చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యుఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు. ఆ విధంగా ఒక సంస్కరణ ప్రక్రియకు నాంది పలికామన్నారు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధుల కొరత లేకుండా చూడాలన్నారు.

సర్వే తరువాత అన్నింటికి పక్కగా హద్దులు చూపాలన్నారు. మొత్తం సర్వే పూర్తయిన తరువాత చెత్తా చెదారం తొలిగించి, పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలిగించి, చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు,. ఆవిధంగా రైతుల ప్రమేయం స్పష్టంగా ఉండాలన్నారు.. ప్రతి గ్రామ సచివాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర

≫2



# ఢిల్లీకి చేరిన సిఎం పంచాయతీ

## షిండే బృందం సమక్షంలో సిఎల్పీ సమావేశం

### సమావేశంలో పక్కపక్కనే కూర్చున్న సిద్దు, డికె

### మిత్రులందరికీ ఆహ్వానాలు!

### 18న కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే14:** కర్ణాటకలో రికార్డు స్థాయి మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే సన్నాహాలను ముమ్మరం చేసింది. అయితే కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ మేరకు కర్ణాటకలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశం అదివారం సాయంత్రం బెంగళూరులోని ఓ ప్రైవేటు హోటల్‌లోజరిగింది. ఐదున్నరగంటలకు ప్రారంభం కావాల్సిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశం ఏదున్నర గంటల తర్వాత ప్రారంభమైంది. కేవలం అర గంట పాటుమాత్రమే సమావేశమైంది.

ఈ సమావేశానికి ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ హాజరుకాలేదు. దాదాపు 120 మంది వరకు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సిద్దరామయ్య, డికె శివ కుమార్ సిఎల్పీ సమావేశంలో పక్కపక్కనే కూర్చున్నట్లుగా మీడియాకు ఫోటోలు విడుదల చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థిని

≫2



## సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్

**న్యూఢిల్లీ, మే 14:** కేంద్రదర్యాప్తు సంస్థ సిబిఐ కొత్త డైరెక్టర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి ప్రవీణ్‌సూద్ ఎంపికయ్యారు. ప్రధానమంత్రితో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ ప్రతిపక్షనేతతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ ఆయన్ను ఎంపికచేసింది. బాధ్యతలు చేపట్టినప్పటినుంచి రెండేళ్లపాటు ప్రవీణ్‌సూద్ ఈ పదవిలో కొనసాగుతారు. అయితే ఈపదవీ కాలాన్ని ఐదేళ్లవరకూ పొడిగించవచ్చు. 1986 బ్యాచ్ కర్ణాటక క్యాడర్‌కు చెందిన ఆయన ప్రస్తుతం ఆ రాష్ట్ర డిజిపిగా ఉన్నారు. ప్రస్తుత సిబిఐ డైరెక్టర్ సుభోద్‌కుమార్‌జైస్వాల్ రెండేళ్ల పదవీకాలం ఈనెల 25వ తేదీతో ముగుస్తుంది. దీనితో సిబిఐ కొత్త డైరెక్టర్ నియామకానికి ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లనుప్రధాని సిజె, లోక్‌సభ విపక్షనేతతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ శనివారం సమావేశమై పరిశీలించింది. వీరిలో కర్ణాటక డిజిపి ప్రవీణ్ సూద్; మధ్య

≫2

# చంద్రబాబు ఇంటిని జప్తు చేసిన సర్కార్



కరకట్టపై చంద్రబాబు నివాసగృహం, ఇన్‌సెట్ చంద్రబాబు

**విజయవాడ, మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనసభలో విపక్షనేత చంద్రబాబుకు ఎపి ప్రభుత్వం షాకిచ్చింది. విజయవాడ శివారు కరకట్ట మీద చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగంనేని అతిథి గృహాన్ని ప్రభుత్వం అటాచ్ ఆదివారం చేసింది. క్రిమినల్ లా అమెండ్మెంట్ 1944 చట్టాన్ని అనుసరించి అధికారులు ఈ అతిథి గృహాన్ని అటాచ్ చేసారు. స్థానిక న్యాయమూర్తికి సమాచారం అందించిన మీదటనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. లింగమనేనికి అనుకూలరీతిలో చంద్రబాబు వ్యవహరించారని ఈ కేసును విచారిస్తున్న సిఐడి ఆరోపించింది. ఇందుకు సంబంధించిన ఆధారాలు పొందుపర్చినట్లు వెల్లడించింది. చట్ట ప్రకారం చంద్రబాబు గెస్ట్‌హౌస్‌ను అటాచ్ చేయాలని సిఐడి ప్రభుత్వాన్ని కోరింది. దీంతో ప్రభుత్వ ఆ దిశలో చర్యలు తీసుకుంది. ఈ చర్యలన స్దానిక జడ్జికి సమాచారం అందించింది. ఈ అతిథి గృహానికి సంబంధించి గతంలోను వివాదాలు తలెత్తాయి. చట్టాన్ని అతిక్రమించి కరకట్టమీద ఇంటిని కట్టారనే అభియోగాలతో ఈ భవనానికి సంబంధించిన పలు కట్టడాలను కూల్చివేసేందుకు ప్రభుత్వం సిద్దపడింది. ఈ అక్రమ కట్టడాల వలన వరద ముంపు ప్రభావం ఉంటుందని ప్రభుత్వం అప్పట్లో స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్దానం పరిధిలో ఉంది. ఈ అతిథి గృహం స్థిరాస్ధి, భవన నిర్మాణ వ్యాపారంలో మంచి గుర్తింపు పొందిన వ్యాపారవేత్త లింగమనేనికి చెందింది. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అప్పటి సిఎం అభ్యర్ది చంద్రబాబు, పురపాలక శాఖా మంత్రి పి.నారాయణలు తమ పదవులను దుర్వినియోగం చేసి క్విడ్‌ప్రోకు పాల్పడ్డారని సిఐడి ఆరోపించింది.

వ్యాపారి లింగమనేనికి అనుకూల రీతిలో వ్యవహరించి లింగమనేని పలు అంశాల్లో సహకరించారని సిఐడి ఆరోపించింది. వ్యాపారి లింగమనేనికి లాభం కలిగించే విధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు సిఆర్‌డిఏ మాస్టర్ ప్లాన్. అమరావతి ఇన్నర్ రింగ్ అలైన్‌మెంట్ అవకతవలకు పాల్పడి బదులుగా కరకట్టపై లింగమనేని గెస్ట్‌హౌస్ పొందారని సిఐడి ఆరోపిస్తోంది. చట్టాలు, కేంద్ర విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకా

≫2



అవుకు జలాశయంలో బోటు బోల్తాపడిన దృశ్యం

# విహారయాత్రలో విషాదం

## బోటు ప్రమాదంలో ఇద్దరు మృతి

### ఒకరు గల్లంతు ముమ్మరంగా గాలింపు

### శోకసంద్రంలో కానిస్టేబుల్ కుటుంబం

**అవుకు,మే14,ప్రభాతవార్త:** విహారయాత్రలో విషాదం నెలకొంది. విహారయాత్రకు వెళ్లి మనస్సుకు, శరీరానికి ఎంతో ప్రశాంతత లభిస్తుందని ఈ వేసవిలో సరికొత్త అనుభవాలు మది నిండ దాచుకోవడానికై వచ్చిన ఓ కుటుంబంలో విషాదం నెలకొంది. పర్యాటక ప్రదేశాలకు వెళ్లే పర్యాటకుల జీవితాలతో కొందరు వ్యక్తులు ఆడుకుంటున్నారు. తమ బంధువు ఇంటికి వివాహ వేడుకకు వచ్చి వివాహ వేడుకకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొని సమీపంలోని అవుకు జలాశయానికి వెళ్లి విహారయాత్ర చేస్తుండగా బోటులోకి నీరు చేరడంతో పడవ బోల్తాపడి కానిస్టేబుల్ కుటుంబంలో ముగ్గురు సభ్యులను కోల్పోయిన సంఘటన చోటు చేసుకుంది.

అవుకు పట్టణ సమీపంలోని తిమ్మరాజు జలాశయంలో టూరిస్ట్ బోటింగ్ బోల్తాపడి ప్రమాదం జరిగింది. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన కోవెలకుంట్ల సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రసూల్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో అవుకు రిజర్వాయర్ బోటింగ్ షికారుకు రావడం జరిగింది. బోటింగ్‌లో 14 మంది విహరిస్తుండగా ప్రమాదవశాత్తూ బోటు బోల్తా పడడంతో ఇద్దరు మృతి చెందారు. మరో

≫2

## ఆఫీస్‌లోనే ఇక బార్‌లు

### టీ, కాఫీల్లాగే బీరూ బ్రాందీలు..

### హర్యానాలో కొత్త మద్యం పాలసీ

**చండీగఢ్, మే14:** ఆఫీస్‌లో పని ఒత్తిడిగా అనిపిస్తే చాలా మంది ఉద్యోగులు క్యాంటిన్‌కు వెళ్లి టీ,కాఫీ తాగుతుంటారు. మరికొంతమంది మాత్రం సాయంత్రం ఆఫీస్ అయ్యాక పబ్, బార్‌కో వెళ్లి రిలాక్స్ అవుతుంటారు. ఇకపై ఆఫీస్ అయ్యేదాకా ఎదురుచూడాల్సిన అవసరం లేదు. క్యాంటీన్‌కు వెళ్లి టీ,కాఫీ తాగినట్లు ఆ రాష్ట్రంలో క్యాంటిన్‌కు వెళ్లి బీర్ తాగొచ్చు. ఎక్కడంటారా? హర్యానాలో. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం ఉద్యోగులు ఆఫీస్‌లోనే మద్యం సేవించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇదికేవలం కార్పొరేట్ ఉద్యోగులకు మాత్రమేనని తెలిపింది. హర్యానా రాష్ట్ర ప్రభుత్వం 2023,24 సంవత్సరానికి రాష్ట్రంలో నూతన మద్యం విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా పెద్ద కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఆఫీస్ పరిసరాల్లో ఆల్కహాల్ శాతం తక్కువ ఉన్న బీర్, వైన్ వంటి వాటిని తాగేందుకు అనుమతించింది. జూన్ 12 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని తెలిపింది. మే 9వ తేదీన జరిగిన సమావేశంలో మంత్రివర్గం దీనికి ఆమోదం తెలిపింది. అయిదు వేల మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉండి, కనీసం లక్ష చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన సంస్థలు తమ ఉద్యోగులకు మద్యం సరఫరా చేయొచ్చు.



## అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్

### 44 డిగ్రీలకు చేరిన సగటు ఉష్ణోగ్రతలు

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎండలు మండుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల ప్రాంతానికే ప్రజలు ఎండలకు భయపడి ఇళ్లలోకి చేరుకుంటున్నారు. ప్రజలు ఇళ్ళల్లోనే ఉన్నా ఎండ తీవ్రత ప్రభావం వారిపై చూపిస్తుంది. వడ గాడ్పులకు ప్రజలు అల్లాడుతున్నారు. ఫ్యానులు, ఫ్రిడ్జ్‌లున్నవారు సైతం ఎండలు తట్టుకోలేక పోతున్నామంటూ వాపోతున్నారు. ఎండలకు పిల్లలు, వృద్ధులతో సహా అన్ని వయస్సులు వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎండ దాదాపు సాయంత్రం వరకు దాదాపుగా స్దిరమైన ఉష్ణోగ్రతతో ఉండటంతో ప్రజలకు అనువ్యారీతిలో సమస్యలు తలెత్తున్నాయి. సాధారణ జీవన విధానం స్దంభించింది. చిన్నచితకా వ్యాపారులు ఇళ్లకే పరిమితమవుతున్నారు. భవన నిర్మాణ, ఇతర రంగాలకు చెందిన కార్మికులు పనులకు హాజరుకాలేని స్దితిలో ఉంటున్నారు. ఉష్ణ మండలాన్ని తలపించే రీతిలో దాదాపు ఎండలు ఉంటున్నాయి. చలివేంద్రాలు చాలావరకు అందుబాటులో లేవు. శీతల పానీయాలు, కొబ్బరి బొండాలు వంటి దుకాణాలు కుడా వ్యాపారులు ఎండలు కారణంగా సాయంత్రం నాలుగు గంటల వరకు తెరవడం లేదు. దీంతో వేసవి తాపం తీరక పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. బజారులు, రోడ్లు, బస్‌స్టాండ్లు, ఆఖరికి బిజీగా ఉంటే రైల్వే స్టేషన్లు మధ్యాహ్న సమయంలో జనంలేక బోసిపోయి ఉంటున్నాయి.

ఆదివారం రాష్ట్రంలో ఉదయం తొమ్మిది గంటల ప్రాంతం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించడం ప్రారంభించాడు. సాధారణ ఉష్ణోగ్రతల కంటే 2 నుంచి 4 డి గ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. వాతావరణ శాఖాధికారుల సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రత 44డిగ్రీలుగా ఉంది, ఎండలకు అల్లాడుతున్న జనానికి వాతవరణశాఖ మరో మూడురోజులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. నేటి మధ్యాహ్ననికే కోస్తా జిల్లాల్లో పలు పట్టణాలు, నగరాల్లో 45- 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు

≫2

# రోజుకు మూడు కోట్లు జగన్ దోపిడీ

## ప్రతి మండలంలో నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం: లోకేష్



ఆదివారం వెలుగోడులో భవననిర్మాణ కార్మికుల ముఖాముఖీలో పాల్గొన్న లోకేష్

**వెలుగోడు, మే 14,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రోజుకు మూడు కోట్ల ప్రజాధనాన్ని దోచుకోకపోతే ఆయనకు నిద్ర పట్టదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్‌బాబు అన్నారు. యువగళం పాదయాత్రలో 99వ రోజు ఆదివారం నల్లకాలువ వద్ద ఉన్న స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి స్మృతి వనం వద్ద రాగానే శ్రీశైలం నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వివరించగా లోకేష్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి నివాళీలు అర్పించారు. అనంతరం వెలుగోడుకు చేరుకున్న లోకేష్‌కు నాయకులు ప్రజలు అడుగు అడుగున ఘనస్వాగతం పలికారు. వెలుగోడు ప్రాజెక్టు వద్ద భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి సమావేశంలో భవన కార్మికులు, పెయింటర్స్ జగన్ పాలనలో తమ కష్టాలను వివరించగా టిడిపి అధికారం చేపట్టగానే ప్రతి మండలంలో నైణ్యుశిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకుంటామన్నారు. జగన్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ కంటే జగన్ అత్యంత ప్రమాదకరమైన వైరస్ అన్నారు.

టిడిపి అధికారం చేపట్టగానే ఇసుకను పాత పద్దతిలో, అలాగే ధరలను నియంత్రిస్తామని, కార్మికులకు గతంలో చంద్రన్న భీమా పథకాన్ని వర్తింప చేశామని, జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే రూ.12 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రంపై అప్పులు చేశారని దీంతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి వచ్చిందన్నారు. మహనీయుడు ఎన్.టి.ఆర్.తెలుగుగంగ జలాశయాన్ని నిర్మించి రాయలసీమ రైతుల ఆకలి కష్టాలను తీర్చారని అయితే నేడు జగన్ ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడితే సరిచేసే పరిస్థితి కూడ లేదన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి చంద్రబాబును సిఎంగా చేసుకుందామని అంత వరకు నాయకులు, కార్యకర్తలు ఎవరికి భయపడకుండా పనిచేయాలని మీకు అండగా మేము ఉంటామని ఆయన తెలిపారు.

## నెక్స్ట్ ప్రధానిని ప్రజలే నిర్ణయిస్తారు: ప్రియాంక

13లో



న్యూఢిల్లీలో ఆదివారం జాతీయ టెక్నాలజీ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

# కర్ణాటక కాంగ్రెస్ విజయం వెనుక 'మిస్టర్ కె'!

**బెంగళూరు, మే 14:** అతడో రాజకీయ వ్యూహకర్త. పూర్తిగా లోప్రొఫైల్‌లో ఉంటారు. సామాజిక మాధ్యమాల్లో వెతికినా కనిపించరు. తన వాట్సాప్ ఖాతాలో ఫొటో కూడా పెట్టుకోరు. మీడియా కూడా ఆయన ఫొటో కోసం అవసోపాలు పడిన సందర్భాలున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ విజయంలో అన్నీ తానై వ్యవహరించిన చతురుడు. టికెట్ల పంపిణీ నుంచి ప్రచారం వరకు అతి జాగ్రత్తగా వ్యవహరించారు. ఆయన పేరు సునీల్ కనుగోలు. ప్రస్తుతం కాంగ్రెస్ చీఫ్ ఎలక్షన్ స్ట్రాటజిస్ట్. సునీల్ కర్ణాటకలోని బళ్లారిలో పుట్టారు. ఆ తర్వాత చదువు నిమిత్తం చెన్నైకి మకాం మార్చారు. అనంతరం అమెరికా వెళ్లి ఎంబిఏ చదివారు. తర్వాత అక్కడే అంతర్జాతీయ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ మెకిన్సీ కోసం పనిచేశారు. భారత్‌కు వచ్చిన తర్వాత గుజరాత్ రాజకీయ వ్యూహాల్లో చురుగ్గా పనిచేశారు. ది అసోసియేషన్ ఆఫ్ బిలియన్ మైండ్స్‌కు చీఫ్‌గా పనిచేశారు. 2014 ఎన్నికల్లో నరేంద్రమోదీ వ్యూహకర్తల బృందంలో సునీల్ కూడా ఒకరు. ఆ తర్వాత బిజెపి కోసం యుపి అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేశారు. 2019లో తమిళనాట స్టాలిన్ కోసం పనిచేశారు. ఆ తర్వాత ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఐప్యాక్ బృందం డిఎంకెకు సేవలందిస్తున్నారు. 2021లో అసెంబ్లీ ఎన్నికల్లో పళనిస్వామి అన్నాడిఎంకెకు పనిచేశారు. గతేడాది మార్చిలో సునీల్ కనుగోలు కాంగ్రెస్‌తో కలిసే నాటికి ఆ పార్టీలో ఎన్నికల సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. వ్యూహం పార్టీకు పనిచేస్తున్నాడని తెలిసి కర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మై బిజెపిలో తీసుకువచ్చేందుకు యత్నించారు. కానీ ఆయన విజ్ఞప్తిని సునీల్ తిరస్కరించారు. రాహుల్, ప్రియాంక మద్దతుతో సునీల్‌ఎన్నికల బాధ్యతలు స్వీకరించి ఓ వ్యూహకర్తల బృందాన్ని ఏర్పాటు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఆయన వ్యూహం ఉంది. ఇక కర్ణాటక కాంగ్రెస్‌లో సిద్ధరామయ్య, డికె శివకుమార్ వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి పనిచేశారు. అమూల్ వర్సెస్ నందిని డెయిరీల వ్యవహారాన్ని కన్నడిగుల ఆత్మగౌరవంతో ముడిపెట్టి ప్రచారం చేయడంలో సునీల్ బృందం పాత్ర ఉంది. బిజెపి భావోద్వేగాలను రెచ్చగొట్టే అంశాలతో ప్రచారానికి వెళుతుండగా కాంగ్రెస్ మేనిఫెస్టో మాత్రం పూర్తిగా సామాన్యులను ప్రభావితం చేసే అంశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకొంది. టికెట్ల పంపిణీలో సునీల్ బృందం సర్వే సూచనల మేరకే కాంగ్రెస్ చాలా కేటాయింపు చేసింది. ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీలో సునీల్ మరింత కీలకంగా మారారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేయనున్నారు. గతేడాది ఆయన పార్టీ తరఫున పనిచేయడం మొదలుపెట్టిన రెండు నెలలకే సోనియాగాంధీ ఆయన్ను 2024లోక్‌సభ ఎలక్షన్ టాస్క్‌ఫోర్స్‌లో సభ్యుడిగా నియమించారు.

# సిఎం పంచాయతీ

ఎంపిక చేసే బాధ్యతను పార్టీ అధిష్టానానికి (ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు)అప్పగిస్తూ కర్ణాటక సిఎల్పీ సమావేశం ఏకవాక్య తీర్మానం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఇచ్చిన గ్యారంటీ స్కీమ్‌ను అమలు చేయాలని సిఎల్పీ తీర్మానించింది. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను సోనియా గాంధీ బలపరిచారని కీలక పాత్ర పోషించారని తెలుపుతూ తీర్మానం చేశారు. కాగా, ఎట్టకేలకు కర్ణాటక సిఎం పంచాయతీ ఢిల్లీకి చేరుకుంది. సిఎం ఎవరు కావాలన్న నిర్ణయాన్ని కాంగ్రెస్ అధిష్టానం తీసుకోనుంది. ఈ మేరకు సిఎం రేసులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌లను ఢిల్లీకి రమ్మని అధిష్టానం ఆహ్వానించింది. అక్కడ వారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కలువనున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం వారు ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది. కాగా, ఈనెల 18న (గురువారం) కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. కొత్త ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్‌కు మిత్రులుగా ఉన్న పక్షాల నేతలందరినీ ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీతో పాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే పూర్తిస్థాయి కేబినెట్ కసరత్తు పూర్తి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే...పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశమైనట్లు సమాచారం. ఫలితాలు వెలువడినప్పటి నుంచి ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. సిద్ధరామయ్య, శివకుమార్ నేతల మధ్యన దాదాపు, అభిమానులు మాత్రం పోటాపోటీగా పోస్టర్ వార్‌కు దిగారు. తమ నేతనే సిఎంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ డికె ఫ్యాన్స్ ఆయన ఇంటి ముందు బ్యానర్లు ఏర్పాటు చేశారు. అటు సిద్ధరామయ్య మద్దతుదారులు కూడా తమ నేతనే సిఎంగా ప్రకటించాలని ఆయన నివాసం బయట పోస్టర్లను వెలిశారు. దీంతోఅధిష్ఠానం నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ పోస్టర్లు, బ్యానర్లు కట్టినంత మాత్రాన వారిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయరని పేర్కొన్నారు. అధిష్ఠానమే అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని సిఎం ఎవరనేది ఖరారు చేస్తుందని వ్యాఖ్యానించారు. సిఎల్పీ సమావేశం జరుగుతున్న హోటల్ వెలుపల ఆయా వర్గాలకు అనుకూలంగా నినాదాలు చేశారు. దీంతో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. ఈ సమస్యను సావధానంగా పరిష్కరించేందుకు అధిష్ఠానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. సిఎం అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నేతలతో కూడిన పరిశీలకుల బృందాన్ని బెంగళూరుకు పంపింది. ఇందులో మహా రాష్ట్ర మాజీ సిఎం సుశీల్‌కుమార్ షిండే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జితేంద్ర సింగ్ అల్వార్, ఎఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దీపక్ బబారియా ఉన్నారు. సిఎల్పీ నేత ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్న షిండే బృందం ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకుంది. ఈ క్రమంలో సిద్ధరామయ్య,డికె శివకుమార్‌లతో కాంగ్రెస్ పరిశీలకులు ప్రత్యేకంగా వేలుసార్లు భేటీ అయినట్లు సమాచారం. నిర్ణయం ఎవరికి అనుకూలంగావచ్చినా పార్టీలో విభేదాలు కాకుండా మరో వర్గంవారు సహకరించాలని వారికి నచ్చ జెప్పినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య, డికె 8సార్లు ఎమ్మెల్యే లుగా గెలుపొందారు. గతంలో సిఎంగా పనిచేసిన సిద్ద రామయ్యకు మళ్లీ సిఎంగా ఛాన్స్ ఇస్తుందా? లేకుంటే తన వ్యూహాలతో కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేర్చిన డికె శివకుమార్‌కు అవకాశం ఇస్తుందా? అనే అంశంపై ఆసక్తిగా మారింది.

**సింగిల్ లైన్ తీర్మానం సిద్దరామయ్య ప్రవేశపెట్టగా, శివకుమార్ బలపరిచారు: సుర్జేవాలా**

సిఎల్పీ లీడర్‌ను నియమించడానికి ఎఐసిసి అధ్యక్షుడికి అధికారం ఇస్తూ సింగిల్ లైన్ తీర్మానాన్ని సిద్ధరామయ్య ప్రవేశపెట్టగా, ఈ తీర్మానాన్ని 135 మంది ఎమ్మెల్యేలు సహా డికె శివకుమార్ కూడా ఏకగ్రీవంగా ఆమోదించినట్లు కర్ణాటక ఎఐసిసి ఇన్‌ఛార్జి రణదీప్ సూర్జేవాలా మీడియాకు తెలియజేశారు. తీర్మానం ప్రవేశపెట్టిన విషయాన్ని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలియజేశారని తెలిపారు. ప్రతి శాసనసభ్యుడి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకుని వాటిని హైకమాండ్‌కు తెలియజేయాలని ముగ్గురు సీనియర్ పరిశీలకులను ఖర్గే ఆదేశించారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటక సిఎల్పీ సమావేశానికి తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఒక పరిశీలకుడిగా హాజరయ్యారు.

**ఎన్నో త్యాగాలు చేశా: డికె శివకుమార్**

సిద్ధరామయ్యతో తనకు ఎలాంటి విభేదాలు లేవని డికె శివకుమార్ మరోమారు స్పష్టం చేశారు. పార్టీ కోసం ఎన్నోసార్లు త్యాగం చేసి ఆయనకు మద్దతుగా నిలిచానని తెలిపారు. సిద్దరామయ్యకు పూర్తి సహకారం అందించినట్లు సిఎల్పీ సమావేశానికి ముందు కీలక వ్యాఖ్యలు చేశారు.



న్యూఢిల్లీలో ఆదివారం ఏర్పాటు చేసిన జనశక్తి ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# ఆంధ్రప్రదేశ్

నమోద య్యాయి. రాష్ట్రంలోని 136 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 173 మండలాల్లో వడగాడ్పులు వీచినట్లు ప్రాథమికంగా సమాచారం ఉన్నట్లు విపత్తుల నిర్వాహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. సోమవారం 153 మండలాల్లో తీవ్ర వడగాడ్పుల, 132 మండలాల్లో వడగాడ్పులు వీయనున్నట్లు వివరించారు. ఇప్పటికే ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రభావిత జిల్లాల యంత్రాంగానికి, మండల అధికారులు సూచనలు జారీ చేసారు.

ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విజయనగరం, పార్వతీ పురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-47 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అందుబాటులో ఉన్న సమాచారం. శ్రీకాకుళం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలో 42 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. వాతావరణ శాఖ నేటి ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితులను గమనించి సోమవారం ఇదే పరిస్థితి పునారావృతం కావొచ్చునని తెలి పింది.

సోమవారం విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 47 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో45 నుంచి 47 డిగ్రీలు వరకు ఉష్ణో గ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్

ప్రదేశ్ డిజిపి సుధీర్ షక్సేనా, తాజ్‌హాసన్‌ల పేర్లు పరిశీలనకువచ్చాయి. ముందుగా ఊహించినట్లే కర్ణాటక డిజిపి ప్రవీణ్‌సూద్ నూతన డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలపై ఉద్దేశ్యపూర్వకంగా కేసులు నమోదుచేస్తున్నారంటూ డిజిపి ప్రవీణ్‌పై కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు డికె శివకుమార్ ఆరోపణలు చేసారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతుగా పనిచేస్తున్నారని డికె ఎన్నికల్లో విమర్శలుచేసారు. అధికార పార్టీకి వంతపాడుతున్న డిజిపిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి లేఖలురాస్తానని కొన్నివారాలక్రితమే ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చాక డిజిపిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన మరుసటిరోజే సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్ ఎంపికకావడం గమనించదగ్గ అంశం.

# అతి తీవ్రంగా 'మోచా' తుఫాను..

**న్యూఢిల్లీ, మే 14:** బంగాళాఖాతంలో ఏర్పడిన మోచా తుఫాను బంగ్లాదేశ్, మయన్మార్‌లను వణికిస్తోంది. గంటకు గరిష్ఠంగా 180,190 నుంచి 210 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న ఈదురు గాలులతో తీరప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. కాక్స్ బజార్, క్యయుక్‌ప్యూల మధ్య తీరాన్ని దాటింది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోనూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇక్కడి పుర్బా మేదినీపూర్, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. మోచా అయిదో కేటగిరి తుపానుగా రూపుదాల్చ డంతో బంగ్లాదేశ్, మయన్మార్‌లు అప్రమత్తమయ్యాయి.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:14/05/23

| DAY - SINGAM SERIES Dr No:186 | DAY - KUIL SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 425929 | 1st Prize Rs.100000/- 553376 |
| 2nd Prize Rs.7000/- 83112 | 2nd Prize Rs.7000/- 10203 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01975 07954 29302 31640 31850 | 03708 13580 16308 19665 42920 |
| 46238 56850 60685 70829 95907 | 49941 71858 72819 79496 96672 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4473 4775 5092 5231 5701 7024 7226 | 1268 2638 2946 4095 4726 4802 5241 |
| 7295 7553 9375 | 5424 5617 6399 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2304 2308 4668 4749 5119 5560 7043 | 0714 0845 1077 1231 1357 1999 2036 |
| 8433 8469 9615 | 3034 3981 6924 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0143 1613 2898 4071 4976 6674 7931 | 0005 1045 2495 3899 5347 7602 9134 |
| 0145 1649 2900 4132 5044 6688 8561 | 0034 1171 2742 3951 5359 7790 9233 |
| 0370 1680 2916 4135 5049 6690 8748 | 0112 1213 2768 4087 5375 7814 9245 |
| 0397 1748 3050 4149 5141 7014 9029 | 0144 1302 2923 4105 5943 7941 9264 |
| 0440 1788 3181 4209 5151 7048 9062 | 0250 1351 2951 4309 6177 7943 9460 |
| 0447 1819 3222 4217 5535 7075 9259 | 0352 1613 2965 4312 6256 8142 9512 |
| 0507 1835 3275 4341 5578 7093 9352 | 0430 1642 3030 4354 6532 8256 9528 |
| 0865 1842 3289 4392 5655 7268 9552 | 0452 1722 3106 4387 6537 8591 9582 |
| 0915 1846 3507 4439 5766 7331 9619 | 0462 1764 3128 4389 6549 8647 9829 |
| 0921 1867 3546 4445 5926 7529 9635 | 0475 1766 3291 4411 6678 8752 9898 |
| 0969 2353 3570 4469 6047 7638 | 0585 1827 3342 4778 7141 8755 |
| 0995 2363 3665 4490 6140 7692 | 0878 1998 3463 4852 7157 8855 |
| 1013 2460 3867 4621 6158 7718 | 0882 2182 3610 4954 7165 8961 |
| 1470 2529 3900 4721 6171 7775 | 0990 2187 3759 5006 7364 9052 |
| 1502 2609 4044 4951 6512 7783 | 1044 2405 3844 5191 7601 9073 |

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:14/05/23

| DAY - ROSA SERIES Dr No:186 | DAY - DEAR SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 851825 | 1st Prize Rs.100000/- 146124 |
| 2nd Prize Rs.7000/- 39572 | 2nd Prize Rs.7000/- 84066 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17881 23254 25995 29521 44048 | 01897 14162 21542 29084 34728 |
| 50396 73613 87427 91200 98197 | 62499 74763 79012 88749 92040 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0831 2293 4217 4614 5023 5382 5889 | 0476 2154 2890 4247 6228 6359 7303 |
| 6963 7797 7821 | 8064 8453 8566 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0431 1148 2103 2303 2705 3132 4063 | 0737 1619 2324 2995 4473 4711 6093 |
| 6040 8713 9257 | 7581 8069 8198 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1629 3374 4198 5474 7329 8644 | 0186 1578 2755 4526 5984 7597 9625 |
| 0233 1649 3407 4269 5533 7502 8768 | 0385 1653 2924 4627 6076 7620 9641 |
| 0238 1716 3439 4323 5536 7741 8803 | 0471 1735 3089 4920 6157 7860 9669 |
| 0332 1849 3451 4339 5553 7986 8910 | 0473 1784 3339 5064 6161 7873 9684 |
| 0522 2028 3586 4462 5769 8077 9266 | 0481 1789 3460 5071 6171 7993 9734 |
| 0590 2383 3607 4681 5775 8083 9804 | 0609 1823 3539 5175 6514 8029 9747 |
| 0661 2470 3660 4721 5872 8158 9833 | 0614 1835 3648 5295 6612 8100 9815 |
| 0830 2772 3712 4729 6061 8200 9885 | 0768 1842 3702 5377 6623 8216 9819 |
| 1064 2837 3844 4867 6087 8257 9913 | 0918 2057 3797 5382 6777 8462 9904 |
| 1238 2850 3877 4876 6392 8412 9984 | 0971 2244 3801 5725 6946 8579 9951 |
| 1296 2953 3885 4905 6680 8432 | 1075 2263 3940 5752 7154 8786 |
| 1317 3016 3902 4914 6685 8467 | 1087 2473 3954 5806 7165 9099 |
| 1413 3029 4060 4982 6781 8506 | 1188 2548 4002 5871 7188 9164 |
| 1496 3102 4081 5105 6810 8519 | 1263 2550 4301 5901 7358 9387 |
| 1580 3359 4192 5380 6985 8613 | 1301 2704 4328 5936 7555 9453 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:14/05/23

| DAY - THANGAM SERIES Dr No:186 | DAY - VAIRAM SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.100000/- 939540 | 1st Prize Rs.50000/- 316772 |
| 2nd Prize Rs.7000/- 34659 | 2nd Prize Rs.7000/- 20141 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12964 21066 24764 30274 34571 | 08491 14354 17044 20880 45240 |
| 41505 52954 76234 80410 92115 | 48113 54189 89036 96734 99609 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0309 0342 0692 1392 2440 4197 6802 | 0672 1533 2725 4171 6606 7475 7785 |
| 8906 9137 9145 | 8383 9254 9811 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0558 3845 4339 5094 6035 6216 6660 | 0279 0974 1461 2076 2530 4444 4504 |
| 7790 8140 9456 | 6854 8821 9716 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 2401 3354 4361 6560 7859 9090 | 0068 1660 2877 4839 6275 7077 8625 |
| 0057 2465 3365 4662 6580 8060 9154 | 0075 1701 2879 4920 6315 7093 8683 |
| 0446 2472 3418 4712 6665 8091 9186 | 0123 1751 3071 4981 6377 7341 8783 |
| 0732 2502 3495 4741 6683 8110 9294 | 0145 2045 3203 5024 6383 7435 8864 |
| 0747 2769 3540 4917 6698 8265 9458 | 0208 2114 3253 5163 6622 7635 8992 |
| 0752 2825 3543 5210 6766 8375 9536 | 0252 2165 3339 5173 6670 7767 9005 |
| 0867 2841 3654 5432 7013 8477 9783 | 0738 2196 3584 5190 6817 7783 9151 |
| 0888 2864 3744 5456 7038 8568 9854 | 0743 2315 3692 5281 6825 7905 9366 |
| 1319 2874 3871 5474 7086 8583 9945 | 0783 2498 3824 5374 6831 7991 9607 |
| 1389 2887 3893 5561 7222 8598 9992 | 0831 2545 3826 5604 6839 8020 9891 |
| 1396 3013 3895 5934 7280 8664 | 0857 2680 3888 5740 6847 8049 |
| 1419 3037 3956 6164 7742 8670 | 0932 2719 3905 5790 6864 8169 |
| 1675 3070 4116 6360 7759 8915 | 1047 2723 4002 5884 6872 8238 |
| 1896 3115 4205 6361 7816 8938 | 1071 2839 4381 6088 7046 8358 |
| 1952 3216 4338 6484 7831 9056 | 1111 2847 4596 6143 7051 8594 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:14/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:186 | DAY - MANI SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 341189 | 1st Prize Rs.50000/- 948730 |
| 2nd Prize Rs.7000/- 01450 | 2nd Prize Rs.7000/- 65737 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15985 18697 23964 27490 36162 | 06822 11671 29347 32872 39497 |
| 61752 78399 83026 92364 98734 | 42693 49583 82581 93188 93833 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0926 1243 1317 3345 4199 4708 7006 | 0257 0402 1722 1772 2447 2821 3564 |
| 7227 7894 8225 | 4339 5193 6872 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2079 2779 3811 4779 5423 6054 7847 | 0160 0397 2491 3066 4273 4440 5128 |
| 8018 9238 9826 | 5460 5880 6999 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 1499 2721 3761 5132 7157 8932 | 0282 1442 2436 3707 4938 6928 8868 |
| 0105 1502 2741 3813 5282 7284 8987 | 0353 1552 2539 3728 4957 6951 8906 |
| 0123 1665 2746 3854 5368 7385 9087 | 0434 1565 2741 3801 5038 7022 8954 |
| 0129 1924 2775 3903 5549 7430 9229 | 0565 1621 2825 3846 5144 7119 9013 |
| 0141 1926 2833 3917 5581 7606 9382 | 0626 1656 2832 4003 5217 7236 9296 |
| 0317 1979 2997 4045 5764 7623 9417 | 0657 1707 2840 4108 5262 7329 9375 |
| 0390 2183 3064 4069 5791 7632 9562 | 0675 1784 2961 4317 5502 7435 9663 |
| 0543 2245 3155 4136 5801 7703 9670 | 0686 1833 3130 4381 5817 7598 9813 |
| 0609 2392 3333 4294 5915 7781 9705 | 0719 1861 3137 4427 5829 7649 9896 |
| 0894 2428 3407 4462 6253 7858 9836 | 0811 1929 3218 4461 6105 7691 9996 |
| 0976 2463 3438 4733 6312 7915 | 0814 1958 3353 4492 6167 7727 |
| 0990 2487 3514 4747 6606 7988 | 0845 1985 3542 4538 6340 8041 |
| 1197 2601 3533 4754 6875 8449 | 1037 2019 3594 4623 6421 8466 |
| 1367 2707 3604 4836 7060 8889 | 1177 2125 3650 4806 6511 8538 |
| 1446 2719 3672 4876 7115 8892 | 1421 2367 3703 4846 6677 8823 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:14/05/23

| DAY - KUMARAN SERIES Dr No:186 | DAY - VISHNU SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.50000/- 556538 | 1st Prize Rs.50000/- 435415 |
| 2nd Prize Rs.7000/- 37411 | 2nd Prize Rs.7000/- 52199 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05000 05416 21863 30506 32344 | 00613 02186 03278 11876 12267 |
| 34509 44471 76270 91195 91984 | 59438 75388 80226 90489 98635 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0537 0736 2826 6729 6806 6896 7200 | 0334 1315 1674 2996 5779 5880 6141 |
| 7725 9216 9320 | 8320 8546 9719 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1722 1788 4088 5498 5852 6504 7146 | 0354 0919 1580 4138 4813 5929 6346 |
| 7162 7663 8200 | 8291 8601 9778 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0196 1695 2602 4795 5576 6843 8824 | 0068 1292 2721 3832 5236 6619 8984 |
| 0209 1704 2680 4814 5582 7228 8910 | 0079 1351 2802 3934 5337 6681 9131 |
| 0400 1762 2774 4868 5640 7386 9242 | 0108 1504 2916 4082 5474 6919 9179 |
| 0934 1775 2872 4882 5780 7408 9258 | 0170 1851 2952 4115 5518 6991 9321 |
| 0957 1930 2986 4935 5832 7478 9378 | 0331 2081 3036 4220 5567 7123 9461 |
| 1073 2168 3182 4966 5846 7999 9479 | 0468 2091 3245 4222 5609 7192 9499 |
| 1113 2220 3214 5098 5992 8138 9490 | 0472 2287 3296 4279 5680 7369 9755 |
| 1196 2253 3294 5216 6005 8246 9544 | 0479 2322 3349 4285 5906 7422 9768 |
| 1236 2262 3356 5294 6075 8306 9727 | 0541 2442 3360 4353 6009 7562 9787 |
| 1352 2419 3388 5313 6111 8332 9981 | 0583 2494 3386 4511 6085 7785 9832 |
| 1385 2479 3401 5325 6129 8344 | 0734 2514 3390 4712 6097 7789 |
| 1412 2524 3509 5347 6405 8403 | 0763 2608 3405 4759 6108 7820 |
| 1511 2544 4115 5391 6544 8469 | 0931 2639 3568 4802 6190 8554 |
| 1623 2548 4148 5417 6761 8672 | 0960 2660 3587 4928 6454 8572 |
| 1655 2591 4638 5513 6797 8823 | 1220 2703 3633 5007 6495 8707 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:14/05/23

| SWARNALAXMI SERIES Dr No:186 | DAY - LION SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 831616 | 1st Prize Rs.50000/- 728125 |
| 2nd Prize Rs.7000/- 86743 | 2nd Prize Rs.7000/- 41780 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18627 29426 31138 42726 53304 | 17708 28917 39534 52276 52809 |
| 53808 64931 75521 97144 97577 | 63652 74742 85481 96303 96958 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0563 1461 1580 2341 3489 5221 5683 | 1901 2645 2819 3101 4478 4717 6636 |
| 5815 7185 8760 | 6824 8391 9302 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0777 2161 3804 3836 3897 7601 8036 | 0162 1449 1552 1580 6903 7363 8197 |
| 8109 8469 9830 | 8212 8325 9299 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0338 1945 3172 4458 5827 7193 8904 | 0263 1617 3109 4360 5976 7598 9000 |
| 0343 1972 3545 4629 5859 7322 9086 | 0532 1730 3232 4430 5985 7630 9038 |
| 0382 2020 3595 4674 5862 7381 9435 | 0603 1822 3340 4483 6124 7704 9096 |
| 0403 2098 3614 4691 5919 7433 9461 | 0786 1843 3477 4860 6133 7854 9107 |
| 0476 2247 3640 4789 6074 7500 9616 | 0806 1932 3485 5013 6153 8068 9192 |
| 0506 2374 3644 4821 6106 7715 9656 | 0869 2025 3522 5073 6161 8272 9532 |
| 0544 2547 3666 4876 6294 7933 9760 | 0877 2059 3669 5122 6217 8382 9582 |
| 0693 2707 3704 5027 6311 8261 9888 | 0900 2281 3699 5293 6548 8511 9802 |
| 0795 2766 3838 5257 6364 8362 9977 | 1175 2332 3817 5348 6560 8533 9826 |
| 0877 2855 3927 5259 6459 8462 9983 | 1182 2537 3920 5489 6639 8543 9941 |
| 0920 2969 4051 5267 6588 8523 | 1211 2679 3984 5501 6988 8585 |
| 0940 2986 4158 5351 6705 8540 | 1285 2768 4126 5723 7154 8674 |
| 1279 3016 4215 5540 6727 8654 | 1305 2792 4162 5733 7225 8743 |
| 1611 3083 4280 5695 6862 8809 | 1385 2961 4191 5930 7475 8912 |
| 1741 3101 4424 5754 7145 8853 | 1514 2984 4226 5967 7513 8929 |

# జప్తు చేసిన సర్కార్

లను, సాధారణ ఆర్థిక నియమాలను పూర్తిగా ఉల్లంఘించారంటూ విచారణలో తేలింది. తమ పదవులను ఉపయోగించుకుని బంధువులకు, సన్నిహితులకు ప్రయోజనాలు కల్పించేలా వ్యవహరించారని అభియోగాలున్నాయి, లింగమనేని ఆర్థికనేరాలు, ఆయనకు ఈ విషయంలో ప్రయోజనాన్ని ఆశించిన సహకరించిన వారికి సంబంధించి సిఐడి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను ఇచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో పూర్తి సాక్ష్యాధారాలు, చట్ట ప్రకారం రంగంలోకి దిగేందుకు సన్నద్ధమవుతుంది. చంద్రబాబు తాను ఇప్పుడు విజయవాడలో ఉంటున్న అతిధి గృహం వ్యాపారవేత్త లింగమనేనిదని గతంలో ఈ ఇంటికి సంబంధించిన అక్రమ కట్టడాల తొలిగింపు స్వయంగా ప్రకటించారు. తనకు వ్యాపారంలో సహకరించినందుకు లింగమనేని చంద్రబాబుకు ఈ గృహాన్ని స్వచ్ఛంధంగా ఇచ్చినట్లు సిఐడి పేర్కొంటుంది.

# అర్బన్ ప్రాంతాల్లోనూ శాశ్వత భూ హక్కులు

సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్‌ఓ, ఒక విఆర్‌ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. బిడ్డకు తల్లిపై మమకారం ఎలా ఉంటుందో భూమిపై రైతుకూ అలాగే ఉంటుందన్నారు. ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్థిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాకు గురైతే యజమాని ఎలాంటి నరకాన్ని అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు. భూములు, స్థలాలు కాజేస్తే న్యాయపోరాటం చేసే శక్తిలేని కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈపరిస్థితులు మార్చాలి, మన ఆస్తిపై ఎవరైనా చేయివేసే అవకాశం ఇవ్వకూడదు అనే సంకల్పంతో ఈయజ్ఞాన్ని చేపట్టామన్నారు. ఏ ఒక్కరి భూమి వారి పరధి నుంచి చేజారి పోకూడదనే శాశ్వత భూమి హక్కు కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తొలి విడుతలో పలువురు శాశ్వత హక్కు పత్రాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ పథకంలో డ్రోనులను వినియోగించడం వలన మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం రైతులకు సంబంధించిన ప్రతి భూసమస్యను పరిష్కరిస్తుందన్నారు. చుక్కల భూమి సమస్యను పరిష్కరించిన విషయాన్ని ప్రస్తావించారు. అమరావతిలో ఎవ్వరెన్ని అడ్డంకులు పెట్టినా అక్కడ పేదలకు నివేశనస్థలాలు అందిస్తామన్నారు.

# విహారయాత్రలో విషాదం

కరు గల్లంతయ్యారు. మరో 11 మందిని అక్కడే ఉన్న స్థానికులు వారిని కాపాడడం జరిగింది. అయితే బోటు బోల్తాపడడంతో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రసూల్ భయాందోళనకు గురికాకుండా తమ కుటుంబాన్ని రక్షించే ప్రయత్నం చేశాడు. కాని బోటులో ఉన్న డ్రైవర్ బోటులోకి నీరు రావడం గమనించి నీళ్లల్లోకి దూకేశాడు. కొందరు బోటులో ఉన్న లైఫ్ జాకెట్లను వేసుకుని నీటిలోకి దూకగా మరికొందరు ప్రాణభయంతో తీవ్ర భయాందోళనకు గురై బోల్తాపడ్డ బోటుపై ఉండిపోయారు. అయితే ఈలోగా ఒడ్డున ఉన్నవారు వారి కేకలు విని వారిని తమ బోటులో ప్రమాదం జరిగిన సంఘటన ప్రాంతానికి వెళ్లి రక్షణ చర్యలు చేపట్టి కొందరిని ఒడ్డుకు చేర్చారు. ఈలోగా నీటిలో మునిగిన ఆశాబీ (26) అక్కడిక్కడే చనిపోయింది. ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని బనగానపల్లెకు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నూర్జహాన్(35) మృతి చెందింది. దీంతో ఈ సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోగా 11 మంది ప్రాణాలను దక్కించుకున్నారు. ఈ సంఘటనలో హెడ్‌కానిస్టేబుల్ రసూల్ తన కుమార్తెను కోల్పోగా ఆయన సోదరుని కుమార్తె, మరో కుటుంబ సభ్యురాలు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనలో బోటింగ్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఘటన స్థలానికి నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డోన్ డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి, కోవెలకుంట్ల సీఐ నారాయణరెడ్డి, ఆర్డీవో వెంకటరెడ్డిలు కలిసి ప్రమాదం జరిగిన బోటును పరిశీలించారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే డ్రైవర్ యొక్క లైసెన్స్, బోటు యొక్క ఫిట్‌నెస్, మేనేజ్‌మెంట్ తీసుకుంటున్న ప్రికాషన్స్‌ను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నాయకులు :**

అవుకు రిజర్వాయర్‌లోని బోటింగ్‌లో జరిగిన ప్రమాదాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్సీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి, వైసీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

## వారం - వర్జ్యం

15-5-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
ఏకాదశి రా.12-18; పూర్వాభాద్ర ఉ.09-53
వర్జ్యం రా.06-59 ల 08-30
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** రుణాలు చేయాల్సి వస్తుంది. భూమి/గృహం కొనుగోలు చేస్తారు.

**తుల:** మానసిక భయం ఉంటుంది. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**ధనుస్సు:** స్త్రీలకు శుభ యోగం. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పనివత్తిడి.

**మీనం:** వాహన యోగం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.12 కోట్లతో అతిథి గృహాలు

## సమాచారం లేక వెలవెల

## వసతి కోసం తిప్పలు



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్త జనం

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి వస్తున్న భక్తుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని గత ప్రభుత్వ హయాంలో లోబావిలో రూ.12కోట్లతో 125గదుల సత్రాలను నిర్మించారు. ఏడాది క్రితం ఈ సత్రాలను అంగరంగ వైభవంగా ప్రస్తుత పాలకులు ప్రారంభించారు. అయితే ఈ సత్రాలు పట్టణానికి దూరంగా ఉంటాయి. కానీ అన్ని సదుపాయాలతో ఉన్న ఈ సత్రాలకు సంబంధించిన సమాచారం అందించటంలో దేవాదాయ శాఖ అధికారులు విఫలమౌతున్నారని చెప్పవచ్చు. పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపం వద్ద సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పట్టణంలోని ప్రైవేటు లాడ్జిల వ్యాపారులకు లాభం చేకూర్చుతున్నారు. దాంతో రాత్రి వేళల్లో వచ్చే యాత్రికులు ప్రైవేటు లాడ్జిల మోసాల్లో నష్టపోతున్నారు.

**కిట కిట లాడిన ఆలయం:**

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. సాయంత్రం రాహుకాల సమయంలో రాహుకేతు దోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆదివారం ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది. రాహుకేతు దోష నివారణ పూజలు సుమారు 5వేలు పైగా జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**


తెలుగురాష్ట్రాల్లో పరీక్షా ఫలితాలు వెలువడటం, కర్ణాటకలో ఎన్నికలు ముగిసాక ఒక్క సారిగా ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఇక తమిళనాడు నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇక్కడ ఎండలు 43 డిగ్రీలు దాటినా భక్తులు లెక్క చేయక స్వామి దర్శనానికి వస్తున్నారు. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేలమంది ఆదివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డుస్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయు లింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు.

ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.

మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కడలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకట ముని నాగభూషణం వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



పారాచూట్లను అభివృద్ధి చేస్తున్న ఆగ్రాలోని ప్రాంతం

## గగన్‌యాన్ రీఎంట్రీ క్యాప్సూల్ కోసం

# ఇస్రో పారాచూట్ల అభివృద్ధి

**శ్రీహరికోట (తడ), మే 14 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల ప్రతిష్టాత్మక కార్యక్రమం గగన్‌యాన్ కోసం అనేక పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గగన్‌యాన్ రీఎంట్రీ క్యాప్సూల్ కోసం దేశీయంగా పారాచూట్లను అభివృద్ధి పరుస్తున్నారు. గగన్‌యాన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను భూసమీప కక్ష్యలోకి తీసుకెళ్లే క్యాప్సూల్ తిరిగి సురక్షితంగా రావడానికి అవసరమైన పారాచూట్ల తయారీపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు. ఆగ్రాలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏరియల్ డెలివరి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రయోగ శాలలో ఈ పారాచూట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన పారాచూట్లపై జూలైలో బెంగళూరులోని ఇస్రో శాటిలైట్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో కీలక పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటికే అభివృద్ధి పరిచిన పారాచూట్లకు సంబంధించి ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పారాచూట్ల యూనిట్‌ను ఆగ్రా నుంచి తరలించారు. పారాచూట్ల యూనిట్‌పై జూలైలో జరిగే తొలి పరీక్ష విజయవంతమైతే అనంతరం మరో రెండు పరీక్షలను ఈ విధంగా పూర్తి చేస్తారు. ఆ తర్వాత మాత్రమే మొదటి మానవ రహిత మిషన్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నట్లు తెలిసింది. టెస్ట్ వెహికల్ డిమానుస్ట్రేషన్ (టివిడి-1) ఫ్లైట్ దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చెప్తున్నారు. పారాచూట్ వ్యవస్థలో పది పారాచూట్లు ప్రయోగ సమయంలో సీక్వెన్స్ అపెక్స్ టవర్ సెపరేషన్ తదితర కార్యక్రమంతో మొదలవుతుంది. ఇది సిబ్బంది మాడ్యూల్ పారాచూట్ కంపార్ట్‌మెంట్‌కు రక్షణ కవచంగాను, వేగాన్ని స్థిరీకరించడానికి, తగ్గించడానికి కూడా రెండు డ్రోగ్ పారాచూట్ డిప్లాయ్‌మెంట్ కలిగి ఉంటుంది.

డ్రోగ్ పారాచూట్ విడుదలైన తర్వాత పైలెట్ పారాచూట్ వ్యవస్థలో మూడు పారాచూట్లు, ప్రధాన పారాచూట్ యొక్క మూడు పారాచూట్లు ఒక్కొక్కటిగా భూమిపైకి దిగివచ్చే సమయంలో ఉపయోగపడతాయి. సిబ్బంది మాడ్యూల్ యొక్క వేగాన్ని సురక్షిత స్థాయికి తగ్గించడానికి ఉపయోగపడతాయి. అంటే అంతరిక్షం నుంచి తిరిగి భూమికి క్షేమంగా, భద్రంగా దిగడానికి ఇవి అత్యంత జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంది. అందుకనే ఈ పారాచూట్లలో ప్రతి దానిసీ పనితీరు సంక్లిష్టమైన పరీక్ష పద్ధతుల ద్వారా తప్పనిసరిగా శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు.



# మొదటి ఘాట్‌లో ప్రమాదం

## ఇద్దరు భక్తులు మృతి

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనం చేసుకుని తిరుగుప్రయాణంలో తిరుపతికి దిగుతున్న భక్తుల వాహనాలు ఢీ కొనడంతో ఇద్దరు మహిళా భక్తులు ప్రాణాలుకోల్పోయారు. ఆగివున్న వాహనాన్ని వెనుకవచ్చిన మరో వాహనం ఢీ కొనడంతో ఆదివారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. తెలంగాణా మెదక్ జిల్లాకు చెందిన ఆరుమంది భక్తులు ఓ వాహనంలో తిరుమలకు వచ్చారు. ఆదివారం ఉదయం తిరుమలేశుని దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమయ్యారు. మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో 26వ మలుపువద్ద పిట్టగోడకు ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలుచేయడానికి భక్తులు క్రిందకు దిగారు. పార్వతమ్మ(72)పూజ చేస్తుండగా వెనుకవచ్చిన కర్నాటక రాయదుర్గం వాహనం ఆమెను ఢీకొంది. ఈ సంఘటనలో ఆ వాహనంలో ఉన్న రేణుకమ్మ(24)కూడా తలకు బలమైన గాయాలై ప్రాణాలు కోల్పోయింది. మరో నలుగురు భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. ఈ సంఘటనతో మొదటి ఘాట్‌లో భారీగా వాహనాలు ఆగిపోయాయి. 108 వాహనం సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను తరలించారు. తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య కేసు నమోదు చేశారు.

# దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడు

## హనుమత్ జయంతి వేడుకల్లో సచ్చిదానంద సరస్వతిమహాస్వామి

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** నవవిధ భక్తిమార్గాల్లో ఒకటైన దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడని తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి మహాస్వామి అన్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో అంజనాద్రిలో హనుమంతుడు జన్మించాడని, సూర్యనారాయణస్వామి వద్ద సకలవిద్యలు అభ్యసించాడని తెలిపారు. విద్యావినయం కలిగి ఉండి, స్వామి భక్తి పరాయణుడు హనుమంతుడని చెప్పారు. హనుమాన్‌జయంతి వేడుకల్లో భాగంగా తిరుమలలోని అంజనాద్రిలో ఆదివారం జరిగిన బాల ఆంజనేయస్వామి, అంజనాదేవిల అభిషేక పూజల్లో సచ్చిదానంద సరస్వతిస్వామి పాల్గొన్నారు. తన శిష్యులతో కలసి ఆయన విశేష పూజలు, అభిషేకాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ శ్రీరాముడు హనుమంతుడు మధ్య దాస్యభక్తిని, శరణాగతిని తెలియజేశారు. రామనామ జపానికి మాత్రమే హనుమంతుడు కట్టుబడుతారని చెప్పారు. హనుమంతుడిని సేవకుడిగా,నమ్మిన బంటుగా, బలశాలిగా, ధైర్యశాలిగా దూతగా వివరించారు. తిరుపతి ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, పురాణాలు, ఇతిహాసాలు, భక్తిసాహిత్యంలో ఆంజనేయస్వామి గురించి ప్రస్తావన ఉందన్నారు. భగవద్ రామానుజాచార్యులు 12 పురాణాల్లోని వెంకటాచల మహత్యం గురించి వెయ్యి సంవత్సరాల క్రితమే తెలియజేశారన్నారు. అంజనాదేవి, కేసరి, హనుమంతుని జన్మవృత్తాంతం ఘట్టాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్యుల ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణ శర్మ, అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

**అంజనాద్రిలో వేడుకగా హనుమత్‌జయంతి వేడుకలు:**

పుణ్యక్షేత్రం తిరుమలకొండపై మరోదివ్యక్షేత్రం ఆకాశగంగ వద్దఉన్న అంజనాద్రిలో హనుమత్‌జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఆకాశగంగ వద్ద అంజనాదేవి, బాల ఆంజనేయస్వామికి అభిషేకం, తమలపాకులతో పూజ,మల్లెపూలతో అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.తిరుమలలో జపాలిలో కొలువైన ఆంజనేయస్వామికి ఆదివారం మధ్యాహ్నం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం పట్టువస్త్రాలు సమర్పించారు. ఆంజనేయస్వామికి పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. హథీరాంజీమఠం మహంతు అర్జున్‌దాస్ స్వాగతం పలికి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, డిప్యూటీ ఇఒలు లోకనాథం, శెల్వం, విజిఒ బాలిరెడ్డి, వైఖానస ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆర్థిక నేరాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి

## మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో పలు ఆర్థిక నేరాలు చోటు చేసుకున్నాయని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) వెల్లడించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు దగ్గర నుంచి చంద్రబాబు పలు ఆర్థిక నేరాలకు పాల్పడ్డారన్నారు. వ్యాపార వేత్త లింగమనేనికి ప్రయోజనం కలిగించే విధంగా సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్ మార్పుచేసారన్నారు. ప్రతిగా లింగమనేని చంద్రబాబు, ఆ నాటి మంత్రి నారాయణకు బోలేడు ఆస్తులు కట్టిపెట్టారన్నారు. కరకట్టపై ఇల్లు చంద్రబాబుకు లింగమనేని ఆర్థిక వ్యవహారాల్లో లబ్ది కలిగించి నందునే ఇచ్చారన్నారు. ఆదివారం నాని మీడియాతో మాట్లాడుతూ సిఐడి వాస్తవాలను దర్యాప్తు చేసి తెలుసుకున్న తరువాతనే ప్రభుత్వాన్ని చంద్రబాబు ఉంటున్న ఇంటిని అటాచ్ చేసిందన్నారు. కరకట్టపై ఆక్రమణల సందర్భంలో తానుంటున్న ఇల్లు లింగమనేనిదని చెప్పిన విషయం ప్రజలకు గుర్తుందన్నారు. చంద్రబాబు సమయంలో జరిగిన ఆర్థికనేరాలన్ని ఒక్కొక్కటి బయటకు వస్తాయన్నారు. తప్పులు చేసారు కాబట్టే రూ.వందల కోట్లు పెట్టి న్యాయవాదులను తీసుకుని వచ్చి ఆయా కేసుల్లో స్టేలు తెచ్చుకుంటున్నారన్నారు. తప్పులేని వాడు వ్యవస్థలను మేనేజ్ చేసుకోవడం ఎందుకు ధైర్యం విచారణను ఎదుర్కోవచ్చునుకదా? అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కులప్రస్తావన తీసుకుని వచ్చేది పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన చంద్రబాబుకు బాకా ఊదటానికి ఆరునెలలకు ఒక సారి రాజకీయాల్లోకి వస్తారన్నారు. ఆయన సినిమాలు ఏవీ ఇప్పటికి రూ.100 కోట్లు క్లబ్బులో చేరిన దాఖలాలు లేవన్నారు. భీమా నాయక్ ద్వారా జనాన్ని ఆకట్టుకుంటే ఆ సినిమాకు డబ్బులు వచ్చేవన్నారు. ఏ సినిమానైనా సత్తా ఉంటే ఎవ్వరు విజయాన్ని ఆపలేరన్నారు.

పవన్ సినిమాకు రూ.100కోట్లు తీసుకుంటే, ఆయన నటించిన ప్రతి సినిమాకు లాస్ రావాలి కదా అన్నారు. తన వరకు తాను డబ్బుతీసుకుని రీలు చుట్టేయ మంటే సరిపోతుందా? అన్నారు. 60 ఏళ్ల దాటిన తరువాత చిరంజీవి సినిమా తీసి విజయం సాధించారన్నారు. వాల్తేరు వీరయ్యలో కంటెంట్ ఉంది, నటన బాగుందన్నారు. రాజకీయాలుచేస్తే సినిమాలు పోవన్నారు. కథలో దమ్ముంటే నటన ఉంటే విజయం సాధిస్తాయన్నారు. పవన్ కల్యాణ్‌కు ఒక్క స్ట్రేయిట్ సినిమా ఉందా? అన్నారు. అన్ని రీమెక్‌లే కదా! అన్నారు. పవన్ చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. చంద్రబాబు కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే జనం చాలా గట్టిగా బుద్ధి చెబుతారన్నారు.

# గంగమ్మకు సారె సమర్పణ అదృష్టం : మంత్రి రోజా



**తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే వారంరోజులుపాటు జరిగే గంగమ్మ జాతర ప్రత్యేకత తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోనే ఉందని, ఎంతో విశిష్టత ఉన్న, పవిత్రమైన గంగమ్మకు జాతర సందర్భంగా తనకుటుంబంతో కలసి సారె సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. చిత్తూరుజిల్లాలోపుట్టి పెరిగిన తాను, తిరుపతి గంగమ్మతల్లిని స్కూల్‌రోజులనుంచి దర్శించుకొంటున్నానన్నారు. అప్పటికీ ఇప్పటికీ ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రధానంగాతిరుపతి ఎమ్మెల్యే,నాగురువు భూమన కరుణాకర్‌రెడ్డి ఆలయాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారన్నారు. తిరుపతి,చిత్తూరు ప్రాంతాలకే పరిమితం గాకుండా దేశమంతటా తిరుపతి గంగమ్మతల్లి మహిమలు తెలిసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపండుగగా ప్రకటించారన్నారు. శాస్త్రోక్తంగా ఆలయ పునర్నిర్మాణం, మహాకుంభాభిషేకం నిర్వహించారని మంత్రి రోజా తెలిపారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లి అందరినీ చల్లంగాచూడాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్ర పరిపాలనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరిపాలించే విధంగా అమ్మవారి దీవెనలు నిండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు ఆదివారం ఉదయం మంత్రి రోజా దంపతులు, కుటుంబసభ్యులు పవిత్రంగా సారెను తలపై పెట్టుకుని తాళ్ళపాక పెద్దగంగమ్మ ఆలయం నుంచి తిరుపతి పురవీధుల్లో కోలాహలంగా శోభాయాత్రగా సారె తీసుకువచ్చి తాతయ్యగుంట గంగమ్మకు సమర్పించారు. ఆలయంలో అర్చకులు మంత్రి రోజా దంపతులకు అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, గంగమ్మ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న సేవలో కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌ఛార్జి

**తిరుమల, మే 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించిందని కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కునాల్‌చౌదరి తెలిపారు. స్వామివారి మహిమ,పవిత్రత అంతటి మహిమాన్వితమన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకుచేరుకున్న ఆయన విఐపి బ్రేక్ దర్శన సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తితో గోవింద అంటే ముక్తికలుగుతుంది

## సచ్చిదానంద సరస్వతి

**తిరుమల,మే 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణతోనే భక్తులకు ముక్తి కలుగుతుందని, భక్తులు భక్తితోగోవింద అంటే అన్ని కష్టాల నుంచి విముక్తి లభిస్తుందని శ్రీపీఠం పీఠాధిపతి సచ్చిదానందసరస్వతి స్వామి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేయించారు. ఆలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# రైల్వే కాలనీలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు

## కీకారణ్యాన్ని తలపిస్తున్న రైల్వే కాలనీలు

## భయభ్రాంతులకు గురి అవుతున్న కాలనీ వాసులు

## చోద్యంచూస్తున్న అధికారులు



రైల్వే కాలనీలలో రహదారులను కమ్మివేసిన ముళ్ల పొదలు

**గుంతకల్లు రైల్వే, మే 14 ప్రభాతవార్త :** రైల్వే అధికారుల అలసత్వం.. నిర్లక్ష్యం వెరసి రైల్వే కాలనీ వాసులపాలిట శాపంగామారాయి. రైల్వే బడ్జెట్‌లో సిబ్బంది (స్టాఫ్ అమెనిటిస్) సౌకర్యార్థం ఏటేటా కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్న రైల్వే శాఖ నిధులను వినియోగించుకోవడంలో డివిజన్ అవలంభిస్తున్న నిర్లక్ష్యం కారణంగా రైల్వే కాలనీలలో అసాంఘీక కార్యకలాపాలు పేట్రేగి పోతున్నాయి. రైల్వేకాలనీలు ముళ్లచెట్ల పొదల్లతో కీకారణ్యాన్ని సైతం తలపిస్తున్నాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ కేంద్రంలో మంగళవారం ఉదయం శాంతినగర్ కాలనీలో ఓ మహిళ మెడలోని మూడు తులాల బంగారు గొలుసుతో కూడిన తాళిబొట్టును ఆగంతకులు కారంపొడి చల్లి దొంగిలించుకుపోయిన విషయం తెలిసిందే. గతంలో కూడా శాంతినగర్‌లో నివసిస్తున్న విద్యుత్ (టిఆర్‌డి) విభాగంలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిని ఇంట్లోనూ, వివి నగర్‌లో పని చేస్తున్న ఓ మహిళ ఉద్యోగి క్వార్టర్స్‌లోను, అలాగే పలువురు రైల్వే కార్మికులకు సంబంధించిన ద్విచక్ర వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకోవడం విధితమే. రైల్వే కాలనీలలో అడపాదడపా హత్యలు, దొంగతనాలు సైతం జరుగుతున్నాయి. కొందరు దుండగులు రైల్వే కాలనీలలో కీకారణ్యాన్ని తలపించే రీతిలో పెరిగిపోతున్న ముళ్ల చెట్లపొదల్లో దాక్కొని ఒకరిద్దరు వెళ్తున్న సమయంలో అదును చూసి బయటికి వచ్చి దారిన వెళ్లే వారిని బెదిరించి, భయభ్రాంతులకు గురి చేసి వారి నుంచి దొరికినకాటికి దొరికినంత దోచుకోవడం పరిపాటి అయిపోయింది. మరీ ముఖ్యంగా రైల్వే కాలనీలలో ముళ్లచెట్లు విపరీతంగా పెరిగిపోయి రహదారులను సైతం కుమ్మేస్తున్న పట్టించుకునే నాథుడేలేడు. ముళ్లచెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో విష పురుగులు, విష సర్పాలు, ఎక్కువగా సంచరించడంతోపాటు, సిబ్బంది నివాస గృహాలలో (రైల్వే క్వార్టర్స్)లలో వెళ్లి తిష్ట వేస్తుండడంతో రైల్వే కాలనీ వాసులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. దీంతో రాత్రి వేళల్లో విధులకై వెళ్లే రైల్వే సిబ్బంది తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులకు వెళ్తున్నారు. రైల్వే సిబ్బంది కుటుంబాల వినియోగార్థం అక్కడక్కడా ఏర్పాటు చేసిన పార్కులు సైతం నిర్వహణలోపం తగిన పర్యవేక్షణ లేకపోవడంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. దీంతో వాకింగ్‌కు వెళ్లే వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరహా సంఘటనలు జరగకుండా రైల్వేశాఖ రైల్వే పరిసరాల్లోని కీలకమైన కూడలిల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ, డిఎస్పీ, పోలీసు స్టేషన్లకు, సెక్యూరిటీ కంట్రోల్ లింకప్ చేసి పర్యవేక్షిస్తే, అసాంఘీక కార్యకలాపాలకు కొంత మేరకు అరికట్టవచ్చు అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పోలీసుల అవగాహన కార్యక్రమం :**

గుంతకల్లు పట్టణం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతి నగర్ రైల్వే కాలనీలో జరిగుతున్న చైన్‌స్నాచింగ్ కేసుల నేపథ్యంలో గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప ఆదేశాల మేరకు వన్‌టౌన్ సిఐ రామ సుబ్బయ్య తన సిబ్బందితో కలిసి శాంతినగర్, అరవింద్ నగర్ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి చైన్ స్నాచింగ్ దొంగతనాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో మహిళలు ఒంటరిగా వాకింగ్‌లకు వెళ్లవద్దని సూచించారు. పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే పోలీసులకుగాని, 100 నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీసులు రమేష్, మన్నాన్ బాషా హరిత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సన్నిధిలో హనుమజ్జయంతి

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద ఆదివారం హనుమజ్జయంతి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయంలోని 16 కాళ్ళ మండపంలో వెలసిన హనుమజ్జయంతి వేడుకలను స్థానిక సంప్రదాయం మేరకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఆదివారం కావటంతో ఆలయానికి రద్దీ అధికంగా ఉండటంతో జయంతి పూజలు,అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఇక్కడి స్థంభంపై ఉన్న మారుతి విగ్రహానికి ప్రతి మంగళవారం పూజలు,అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ హనుమజ్జయంతి సందర్భంగా కలశం ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి నిర్వహించిన చందనాలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంది. తరువాత ధూప దీప నైవేద్యాలను అందిం చారు. పూర్ణహారతులందించారు. ఈ సందర్భంగా భక్తులు జైహనుమాన్ అంటూ నినాదాలు చేసారు. అభిషేకాలు, హోమాలు, కలశస్థాపన పూజలను అర్చకులు తులసీ నిర్వహించగా వేదపండితులు మారుతీశర్మ వారి సహాచరులు వేదమంత్రాలను పఠించారు. పూజలకు సంబంధించిన ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

**అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో..**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన అభయ అంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వెలసిన హనుమంతుని విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఉదయం 11 ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. కాగా మధ్యాహ్నం భక్తులకు నిత్యాన్న ప్రసాదం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధి అంతా కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు. ఆలయం వద్ద భక్తులు భారీ ఎత్తున రావటంతో నిర్వాహాకులుచక్కటి ఏర్పాట్లు చేసారు.

# గర్భిణీలకు ఉచితంగా టీఫా స్కానింగ్ సదుపాయం

**విజయవాడ.మే14, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం గర్భిణీలకు తీపి కబురు చెప్పింది. రాష్ట్రంలోని గర్భిణిలందరి ప్రభుత్వ ఆస్పత్రుల్లోను, ఆరోగ్యశ్రీ సేవలు పరిధిలోను టిఫా స్కానింగ్ సదుపాయాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకుని వచ్చింది. సాధారణంగా ఈ టిఫా స్కాన్‌ను తల్లిగర్భంలో ఉండగానే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని, పిండం ఎదుగుదలలో లోపాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఒక్కో టిఫా స్కానింగ్ టెస్ట్‌ద్వారా గర్భంలోని శిశువుల ఎదుగుదలలో ఏవైనాలోపాలుఉంటే వాటిని గుర్తించి, ముందుగానే జాగ్రత్తపడేందుకు వీలు కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.తిరుమల కృష్ణబాబు తెలిపారు. రేడియాలజిస్టులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ సేవలను అందబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసపత్రుల్లోను టిఫా స్కానింగ్ సౌకర్యం త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణిలు ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం అనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ప్రత్యేకంగా కాల్‌సెంటర్ ద్వారా గర్భిణిలకు ప్రభుత్వ ఆస్పత్రుల మధ్య ఒక అనుబంధ వ్యవస్థ ఏర్పాటైనట్లు తెలిపారు. గర్భం ధరించిన 18 నుంచి 22 వారాల గర్భస్థ దశలో స్కానింగ్ చేస్తారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో గర్భిణీలకు సమస్యలు ఉంటే వైద్యుల సూచనలను అనుసరించి ఒక టిఫా స్కాన్, రెండు అల్ట్రాసోనోగ్రామ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు, సమస్యలు లేని వారికి మూడు అల్ట్రాసోనోగ్రామ్ స్కాన్‌లు చేస్తారు.

చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు కాని, నిజానికి అదొక నరకం.

-జనరల్ విలియం షెర్మన్

# 'డెట్ సీలింగ్' చిక్కులు!

ప్రపంచదేశాలన్నింటికీ నిధులు, విధులు ఇతరత్రా అండదండలందించే అగ్ర రాజ్యానికి ఇపుడు ఆర్థిక సంక్షోభం ఛాయలు అలుముకుంటున్నాయి. ఇతర దేశాలకు ఇబ్బడిముబ్బడిగా నిధులు అందించే పెద్దన్నకు ఇపుడు రుణపరిమితిని పెంచుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇవన్నీ సహజపరిణామాలే అయినా అమెరికా వంటి దేశానికి ఈపరిస్థితి ఎదురయితే ఇతర అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థలపై తీవ్రస్థాయి ప్రభావం చూపిస్తుంది. వీటికితోడు పెద్దన్న ఆపన్న హస్తం ఉన్న దేశాలకు మరింత గడ్డుసమస్యలు ఎదురవుతాయి. దేశ రుణభారం పెరుగుతోందని అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వు హెచ్చరికలు జారీచేసింది. రుణపరపతిని కూడా 3.14 లక్షల కోట్ల డాలర్లకు పెంచనిపక్షంలో అమెరికా తీరని సంక్షోభంలో ఇరుక్కుంటుందని ఆర్థికమంత్రి జానెట్ యెల్లెన్ హెచ్చరించేసారు కూడా. అమెరికాలో ఈ తరహా సంక్షోభం తలెత్తితే ప్రపంచదేశాలపై తీవ్రస్థాయి ప్రభావం పడుతుంది. అంతర్జాతీయంగా చెలామణి కరెన్సీగా డాలర్ కొనసాగుతుండటంవల్ల ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షోభం మరింతపెరిగితే డాలరు విలువలు తగ్గి మరింత ప్రమాదకరపరిస్థితులు ఎదుర్కొనకతప్పదు. కరోనా మహమ్మారి నుంచి రికవరీ అయ్యేందుకు గడచిన రెండేళ్లుగా కృషి చేస్తూనే వస్తున్నామని, ఇపుడిపుడే కుదురుకుంటున్న దేశంలో ఇదేపరిస్థితి కొనసాగితే మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని ఆమె హెచ్చరించారు. రుణభారం పెరుగుతుండటంవల్ల రుణాలు చెల్లింపులు, వడ్డీ చెల్లింపులు, సైనిక, ఇతర కీలకశాఖల వేతనాల చెల్లింపులు కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవిధంగా చెప్పాలంటే అప్రకటిత షట్‌డౌన్‌కువెళ్లాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతాయని ఆర్థికరంగ నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. రుణపరిమితిని పెంచాలంటే ఇపుడు అమెరికా సెనేట్‌కంటే ప్రతినిధులసభలో ఆమోదం పొందాల్సిన అవసరం ఉంది. అయితే రిపబ్లికన్ల ఆధిపత్యంలో ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లును ఆమోదిస్తారా లేక ప్రతిష్టంభన కొనసాగిస్తే ప్రత్యామ్నాయ మార్గాలేమిటి అన్న అంశాలపై ఇపుడు బైడెన్ ప్రభుత్వం యోచనచేస్తోంది. ఇదేపరిస్థితిని కొనసాగిస్తే ఆర్థికరంగ మార్కెట్లు, ఆర్థిక సంస్థలు, వినియోగదారుల్లో విశ్వాసం సన్నగిల్లి ఆలోచనకు సైతం అందని విధంగా ఆర్థిక మాంద్యంవైపు దేశం వెళ్లిపోతుందని ఆదేశ ఆర్థిక మంత్రి తోపాటు ఇతరత్రా ఆర్థికరంగ నిపుణులుసైతం హెచ్చరికలు చేస్తున్నారు. ఇందుకు కీలకంగా ఇపుడు జూన్ ఒకటవ తేదీలోపు బిల్లు ఆమోదం పొందనిపక్షంలో ట్రెజరీ శాఖ తనకున్న ప్రత్యేక విచక్షణాధికారాలను ఉపయోగించి కొంతమేర పొడిగించుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఆర్థికసంక్షోభం పరిస్థితులనుంచి తాత్కాలిక ఉపశమనం కలుగుతుంది. రుణచెల్లింపులు, వడ్డీ చెల్లింపులు వంటివి వాయిదా వేసుకోవచ్చు. ఇక బీమా బిల్లులు, పింఛన్ చెల్లింపులు వంటివి కూడా వాయిదా వేసుకోక తప్పనిసరి పరిస్థితులు అలుముకుంటాయి. అత్యవసర చెల్లింపులకు మాత్రమే బైడెన్ సర్కారు ఉభయసభలు అనుమతిస్తాయి. వీటన్నింటినీ పక్కనపెడితే ఇపుడు సెనేట్ ఆమోదం సులువుగానే సాధించే అవకాశం ఉన్నా ప్రతినిధుల సభలోనే బిల్లును గట్టెక్కించుకునే మార్గాలను బైడెన్ సర్కారు అన్వేషిస్తోంది. ఆ దిశగా చూస్తే బైడెన్ కేబినెట్ ఏ దిశగా అడుగులు వేస్తుందన్నది సందేహాస్పదంగా ఉంది. రిపబ్లికన్లకు నచ్చచెప్పి ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను వివరిస్తే దేశ విస్తృత ప్రయోజనాలదృష్ట్యా కొంతమేర సహకరించే అవకాశం ఉంది. అలా కాకుండా రాజకీయ ప్రయోజనాలను ఆశించి వచ్చే ఏడాది అధ్యక్ష ఎన్నికలే లక్ష్యంగా చూస్తే రిపబ్లికన్లు ఆమోదించకపోవచ్చన్న అంచనాలు కూడా లేకపోలేదు. ఆ దిశగా చూస్తే అపుడు ఆర్థికశాఖ తన విచక్షణాధికారాలను ప్రయోగించి గండంగట్టెక్కించే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. రుణపరిమితి ప్రతిష్టంభనల కారణంగానే బైడెన్ వచ్చేవారం జపాన్‌లోని హీరోషిమాలో జరిగే జి7 నేతల భేటీని కూడా వాయిదా వేసుకున్నారు. మరోసారి ఉన్నతస్థాయి రిపబ్లికన్లు, డెమొక్రాట్ నేతలతో భేటీ అయి ముందు డెట్‌సీలింగ్ పరిమితిని పెంచుకునే కసరత్తుల్లోనే ఇపుడు బైడెన్ తలమునకలై ఉన్నారు. ఇతర అభివృద్ధిచెందిన దేశాలవలే కాకుండా అమెరికా రుణపరిమితులకు నిర్దిష్టమైన మొత్తం వద్ద సీలింగ్ ఉంటుంది. ప్రభుత్వం అంతకుమించి వ్యయం చేసిన పక్షంలో ప్రజాప్రతినిధులు సమయానుకూలంగా పరిమితిని పెంచే అధికారాలుంటాయి. ఇందుకు చట్టసభల్లో ఆమోదం పొందాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు ముందుగా ద్రవ్యోల్బణం కట్టడిచేయాల్సిన అవసరం ఉంటుంది. ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాల ఆర్థికవ్యవస్థలు ప్రస్తుతం మెరుగ్గానే ఉన్నాయి. గడచిన ఆరునెలల క్రితం అంచనా వేసిన ప్రపంచ ఆర్థికవృద్ధి రేటుతో పోలిస్తే ఇపుడు మరికొంత మెరుగ్గానే ఉన్నందున ఈ ప్రభావం ప్రపంచదేశాలపై తక్కువగానే చూపిస్తుందన్నది ఆర్థికమంత్రి యెల్లెన్ వాదన. పెట్టుబడులు పెంచేందుకు అవకాశాలు ఎక్కువ సృష్టించాలి. ప్రస్తుత కార్యాచరణతో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాగలవని జి7 దేశాల భేటీతోనే లక్ష్యం పూర్తవుతుందని అమెరికా పెద్దలు యోచిస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇపుడు చట్టసభల్లో రుణపరిమితి పెంపును ఆమోదింప చేసుకోవడమే ఇపుడు బైడెన్ సర్కారు ముందున్న తక్షణ కర్తవ్యం. ప్రత్యేకించి రిపబ్లికన్లు బడ్జెట్‌లో కోతలు సూచించే అవకాశం ఉంది. తక్షణ చెల్లింపుల్లోను కోతను విధించే సిఫారసులు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆ దిశగా ఆలోచిస్తే బైడెన్‌కు ఇపుడు ఈ గడ్డు సమస్యనుంచి బయటపడటం తలకుమించిన భారంగానే పరిణమిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

# అటవీ చట్టాలకు తూట్లు పొడవొద్దు!

**సత్వర న్యాయం అనేది అభాగ్యులకు నిరుపేదలకు ఆదివాసీలకు ఎంత దూరాన ఉందో ఈ ఘటన తెలియచేస్తుంది. ఆదివాసీల ఆడబిడ్డ దేశ అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ వారికి కొద్దిపాటి న్యాయం జరగడం కొనసమెరుపు. ఆదివాసీల బతుకుతెరువు కోసం తరతరాలుగా సాగుచేస్తున్న పోడుభూములకు అటవీహక్కుపత్రాలు అందించి అడవి నుండి దూరం చేయకుండా అటవీ చట్టాలకు తూట్లుపొడవకుండా కనీస అవసరాలు, మౌలిక వసతులు కల్పించి మూలనివాసులైన ఆదివాసి అడవి బిడ్డలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత పాలకవర్గాలదే. కాకులను కొట్టి గద్దలకు వేసే దుర్మార్గాన్ని విడనాడి, సంపన్నులను కొట్టి పేదలకు పంచే ఆదర్శాన్ని స్వీక రించి కోటలుదాటే పాలకుల మాటలు ఆచరణ సాధ్యం కావాలని, ఆదిశగా పాలకుల ప్రయత్నాలు ఉండాలని ఆశిద్దాం.**


తండ సదానందం

న్యాయం నాలుగు పాదాల మీద నడవాలి. అందరికీ సమన్యాయం జరగాలి. సామాన్యునికైనా సంపన్నునికైనా చట్టప్రకారం ఒకేవిధంగా న్యాయం జరగాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో న్యాయ వ్యవస్థకు స్వయం ప్రతిపత్తి ఉంది. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అంటారు. కానీ అది డైలాగ్ వరకు మాత్రమే పరిమితం. వాస్తవంలోనికి తొంగి చూస్తే పూర్తి విరుద్ధంగా ఉంటుంది. సామాన్యులైన ఆదివాసీ అడవి బిడ్డలకు అన్యాయం జరిగిందని చెప్పడమే న్యాయం జరిగినట్లు హర్షాతిరేకలు వ్యక్తం చేయడం విచారకరం. అది కూడా అన్యాయం జరిగిన 16 సంవత్సరాలకు దోషులకు శిక్ష లేకుండా బాధితులకు అన్యాయం జరిగిందని న్యాయస్థానం గుర్తించడం, ఎట్టకేలకు తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించినందుకు అడవి బిడ్డలు సంతోషంతో సర్దుకుంటున్నారు. ఎందుకంటే తమపై అత్యాచారం జరిగిందని మాకు న్యాయం చేయండి అని ఆదివాసి మహిళలు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయిస్తే కేసు కూడా ఫైల్ చేయలేదు. చట్ట ప్రకారం నిందితుల్ని అరెస్టు చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా వ్యవహరించాల్సిన అధికారులు అసలు ఘటన జరగలేదని తెలపడం ఆశ్చర్యకరం. ఆ ప్రాంతపు ప్రజాప్రతినిధులు వారి పక్షాన నిలబడి పోరాడితే గాని కేసు విచారణ ప్రారంభం కాలేదు. కేసు సాక్షాధారాలు లభించకుండా తత్సారం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ, వారి వెంట నడిచే వారిని బెదిరించి ప్రలోభాలకు గురిచేసి, బాధిత మహిళలను వేధింపులకు గురి చేయడం జరిగింది. అయినను ఆదివాసీ మహిళలు ధైర్యంతో న్యాయం కోసం తిరుగని చోటు ఎక్కని కోర్టు మెట్లు లేవు. న్యాయం కోసం సుదీర్ఘపోరాటం చేయడం, ఆ పోరాటంలో తుదివరకు నిలబడితే విచారణ జరిపిన ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టు తుది తీర్పు ఏప్రిల్ 6, 2023న వెల్లడించింది. తీర్పులో నిందితులను నిర్ధారణ చేసేందుకు సరైన ఆధారాలు లేవని నేరానికి నిందితులకు మధ్య ఉన్న సంబంధాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని దర్యాప్తు నిర్వహించిన ఇద్దరి అధికారులపై చర్య తీసుకోవాలని బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని తీర్పుచెప్పింది. 2007 ఆగస్టు 20వ తేదీ తెల్లవారుజామున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో జిమాడుగుల మండలం వాకపల్లి ఆదివాసి గ్రామంలో నక్సల్స్ వ్యతిరేక పోలీసు దళం కుంబింగ్‌కు వచ్చింది. ఆ గ్రామంలోని పురుషులంతా తమ పొలాలకు పనులకు వెళ్లారు. స్త్రీలు మాత్రమే ఇండ్లలో ఉన్నారు. వీరిపై 13 మంది పోలీసులు దాడి చేసి 11 మంది ఆదివాసి మహిళలపై అత్యంత క్రూరంగా అత్యాచారం చేశారు. రక్షించాల్సిన రక్షకభటులే భక్షించారు. కంచే చేను మేసిన చందంగా సభ్యసమాజం తలదించుకునేలా అత్యాచారం జరగడం ఒక ఎత్తుఅయితే, పాలక అధికారవర్గాలు స్పందించకపోవడం మరో ఎత్తు. బాధ్యతాయుతమైన వ్యక్తులు కాపాడి ఆదుకోవాల్సిన వారే నేరానికి పాల్పడితే పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను శిక్షించి అమాయకపు అభంశుభం తెలియని, అబద్ధం ఎరుగని ఆదివాసీ మహిళల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన పాలకపక్షం వకాల్తా పుచ్చుకొని నేరాన్ని కప్పిపుచ్చడానికి ఎటువంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా, అత్యాచార ఆరోపణలు అవాస్తమని అసత్యమని తేలికగా కొట్టిపారేశారు. అత్యాచారాలు జరిగిన సందర్భాలలో చట్టబద్ధంగా జరపవలసిన మెడికల్ పరీక్షలకోసం ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు డిమాండ్ చేయవలసి వచ్చింది. అత్యాచారం జరిగిన 12 గంటలలోపే బాధితులకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తేనే నేర నిర్ధారణ జరుగుతుందని వైద్యశాస్త్రం వివరిస్తుండగా బాధితులైన మహిళలకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించకుండా కాలయాపన చేసి నేరం రుజువు కాకుండా ఉండేందుకు ఆధారాలు లభించకుండా చేసేందుకు ప్రయత్నించడం సామాన్యులకు న్యాయం అందించాలనే



అంశంపై రాజ్యం చిత్తశుద్ధిని అర్థంచేసుకోవచ్చు. ఈ అడవి బిడ్డల సుదీర్ఘ న్యాయపోరాటం క్రమం ఒకసారి పరిశీలిస్తే 2007 ఆగస్టు 20న తెల్లవారుజామున ఈ దుశ్చర్య జరిగింది. ఆగస్టు 20, 2007 సాయంత్రం 5.30గంటలకు పాడేరు సబ్ కలెక్టర్‌గారికి 11 మంది బాధిత మహిళలు ఫిర్యాదు చేశారు. దీంతో సబ్‌కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పాడేరు పోలీసులు పీసీ 372సబ్ సెక్షన్ 4ప్రకారం, సెక్షన్ 3 సబ్‌సెక్షన్ రెండు ప్రకారం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసునమోదు చేశారు. అదే రోజు రాత్రి 10 గంటలకు అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అటునుండి విశాఖపట్టణంలోని కింగ్‌జార్జ్ హాస్పిటల్‌కు తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆగస్టు 22, 2007న 21 మంది గ్రేహౌండ్స్ పోలీసులను విడివిడిగా పిలిపించి విచారణ చేశామని అత్యాచార ఘటన ఏదీ జరగలేదని, అప్పటి ఉన్నతాధికారి ప్రకటించారు. ఆగస్టు 24న బాధిత మహిళలు హైదరాబాద్‌కువెళ్లి స్వతంత్ర న్యాయ నేరపరిశోధన సంస్థతో విచారణ జరిపించాలని హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఆగస్టు 28న హైకోర్టు ఆదేశాలమేరకు చోడవరంలో జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు 11మంది బాధిత మహిళల వాంగ్మూలం రికార్డు చేశారు. ఆగస్టు 29న అత్యాచారం జరిగినట్లు ఆధారాలు లభించలేదని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది. ఆగస్టు 30న వాకపల్లి ఘటనపైజాతీయ మానవహక్కుల కమిషన్ జిల్లా ఎస్పీకి, రాష్ట్ర డిజిపికి నోటీసులు జారీ చేసింది. బాధిత మహిళల ఫిర్యాదుపై స్పందించడానికి 15 నెలలు పట్టింది. ఎన్నో పోరాటాల తర్వాత కేసు నమోదు చేశారు. 2007 నుంచి 2012 వరకు హైకోర్టులో విచారణ జరిగింది. అటు తరువాత సుప్రీంకు చేరింది. నిందితులుగా ఉన్న పోలీసులు ఈ కేసునుండి విముక్తి కల్పించాలని 2017లో సుప్రీంలో లీవ్ పిటిషన్ దాఖలుచేశారు. పోలీసుల పిటిషన్‌పై విచారణ స్వీకరించిన సుప్రీంకోర్టు 10ఏళ్లుగా విచారణ గావించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులు చేసుకున్న పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది. అదే విధంగా విశాఖలో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏర్పాటు చేసి ఆరు నెలల్లో విచారణ చేయాలని ఆదేశించింది. విచారణ చేయడానికి ఆరు నెలలు అని సుప్రీంకోర్టు గడువు విధిస్తే ఏప్రిల్ 6, 2023న ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు తుది తీర్పునిచ్చింది. మొత్తానికి వాకపల్లి న్యాయపోరాటం గిరిపుత్రికల చేదుజ్ఞాపకం. వారి ఆత్మగౌరవ పోరాటం నోరులేని అమాయకం, అమాయకపు అడవి బిడ్డలపై జరిగిన అఘాయిత్యానికి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ పేరిట లోపాలు వారి పాలిట శాపాలుగా మారిన తీరుకు ఈకేసు చక్కటిఉదాహరణ. డబ్బులేకున్నా, చదువురాకున్నా, చట్టాలు రాజ్యాంగం తెలియకున్నా జరిగిన అన్యాయానికి న్యాయం జరిగే వరకూ పిడికెడు మంది ఆదివాసీ మహిళల సుదీర్ఘ పోరాటం సమాజానికి కనువిప్పు కావాలి. నేరం జరగడం అతి దారుణం అయితే దానిని కనుమరుగు చేయడానికి ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరించడం, నేరాన్ని నమోదు చేయడంలో పలు తప్పిదాలకుతావు ఇవ్వడం, విచారణ అధికారుల వైఫల్యంతో కేసు కొట్టి వేయడం జరిగింది. 38 మంది సాక్షులను విచారించిన కోర్టు నిందితులకు శిక్షలేకుండా బాధితులైన నిరుపేద ఆదివాసి అభాగ్యులకు అన్యాయం జరిగిందని, నష్టపరిహారం చెల్లించాలన్న తీర్పుతో 16 ఏళ్లుగా మానసికంగా కృంగిపోయి, సమాజం చేత అవహేళన అవమానాలకు, ఛీదరింపులకు, బెదిరింపులకు గురైన మహిళలకు కొంతఊరట కలిగించింది వాస్తవమే అయినప్పటికీ పూర్తి న్యాయం జరగలేదనడం నిజం. నేరమే జరగలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రచారం చేసిన వారికి ఇది సరైన జవాబు. వారి సుదీర్ఘాత్మ గౌరవ న్యాయపోరాటం తర్వాత వారికి అన్యాయం జరిగిందనడమే న్యాయమనే తీర్పు వెలువడటం ఒకవైపు అయితే నేరం నిర్ధారించబడి శిక్షను అనుభవిస్తున్న నేరస్తులకు రేమిషన్ ఇచ్చి విడుదల చేసి పూలమాలలతో స్వాగతించడం ఏ మేరకు న్యాయమో సమంజసమో ఏలికలకే తెలియాలి. దేశంలో కులాల ఆధిపత్య ఆదాయ అసమానతల అంతరాలు మాత్రమే కాకుండా న్యాయాన్ని అందుకోవడంలో విచారణ గావించడంలో కూడా అంతరాలు ఉన్నాయనడానికి చక్కటి ఉదాహరణ. ఆలస్యంగా జరిగిన న్యాయం అన్యాయంతో సమానం అన్నట్టు అది కూడా అన్యాయం జరిగిందని మాత్రమే తేల్చడం ఇంకా అన్యాయమే. సత్వర న్యాయం అనేది అభాగ్యులకు నిరుపేదలకు ఆదివాసీలకు ఎంత దూరాన ఉందో ఈ ఘటన తెలియచేస్తుంది. ఆదివాసీల ఆడబిడ్డ దేశ అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ వారికి కొద్దిపాటి న్యాయం జరగడం కొసమెరుపు. ఆదివాసీల బతుకుతెరువు కోసం తరతరాలుగా సాగుచేస్తున్న పోడుభూములకు అటవీహక్కుపత్రాలు అందించి అడవి నుండి దూరం చేయకుండా అటవీ చట్టాలకు తూట్లుపొడవకుండా కనీస అవసరాలు, మౌలిక వసతులు కల్పించి మూలనివాసులైన ఆదివాసి అడవి బిడ్డలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత పాలకవర్గాలదే. కాకులను కొట్టి గద్దలకు వేసే దుర్మార్గాన్ని విడనాడి, సంపన్నులను కొట్టి పేదలకు పంచే ఆదర్శాన్ని స్వీక రించి కోటలుదాటే పాలకుల మాటలు ఆచరణ సాధ్యం కావాలని, ఆదిశగా పాలకుల ప్రయత్నాలు ఉండాలని ఆశిద్దాం. ●

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయాలి.


జాన్ కెనడీ

మితంగా మాట్లాడాలి, మంచిగా మాట్లాడాలి. మనిషికి గౌరవం తెచ్చేవి ఇవే.


మహాత్మాగాంధీ

# విద్యార్థులపై సిలబస్ భారం తగ్గించాలి

టి.సాంబశివరావు

మన విద్యాలయాల్లో నానాటికి ప్రాథమిక స్థాయి నుండే పసిపిల్లలపై సిలబస్ భారం పెరిగిపోతుంది. అసలే మాతృభాష కాని ఇంగ్లీష్, హిందీ భాషలకు తోడు పెరిగిపోతున్న పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేక బాలలు ఒత్తిడికి గురవుతున్నారు. ఉపాధ్యాయులిచ్చే హోంవర్క్‌లను విద్యావంతులైన పెద్దలు సైతం పిల్లలకు అర్థం అయ్యేటట్లు చెప్పలేని విధంగా ఉంటున్నాయి. తల్లిదండ్రులు విద్యావంతులు కాకపోతే మరికొంత ఇబ్బంది. కొత్త కొత్త పాఠ్యాంశాలను చొప్పించే ముందు విద్యాశాఖ అధికారులు వారి మేధాస్థాయితో కాక పిల్లల స్థాయి గురించి ఆలోచించాలి. ఆడుతూపాడుతూ చదవాల్సిన పసిహృదయాలని ఒత్తిడికి గురి చేస్తే ఎలా? అసలే క్రీడామైదానాలు లేక, తోటివారితో కలిసి సాయంకాలపు వేళల్లో ఆడుకునే అవకాశం, సమయం, లభించక పులిమీద పుట్రలా స్మార్ట్‌ఫోన్ల వల్లను, చిన్నతనం నుండే వారు ఊబకాయులుగా, యాంత్రికంగా తయారవుతున్నారు. ఈ పాఠ్యాంశాలు ప్రాథమిక విద్యాస్థాయి నుండే మనదేశంలో అధికంగా ఉన్నాయి. ఉదాహరణకు నాలుగో తరగతిలో కంప్యూటర్ విజ్ఞానం గురించి టూకీగా వివరిస్తే సరిపోతుందిగాని, ఇప్పుడు పాఠ్యాంశంలో ఉన్నంత విస్తృతంగా అవసరం లేదు. కన్నుపోయేటంత కాటుక అవసరం



లేదు అంటారు పెద్దలు. నేటి ఐటి కంపెనీల అధిపతులు, సీఇవోలు, డా.అబ్దుల్‌కలాం వంటి మేధావులైనా ప్రాథమిక, మాధ్యమికస్థాయి తరువాతే తమ అభిరుచి, సామర్థ్యం మేర శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మెరుగుపరుచుకున్నారు. ఇక సామాజిక భౌగోళిక, గణితం వంటి శాస్త్రాల్లో కూడా ఎన్నో క్లిష్టమైన పాఠ్యాంశాలు ఉంటున్నాయి. అటువంటి క్లిష్టమైన హోంవర్క్‌లను చేయలేక, చేయకపోతే టీచర్‌లు ఏమంటారోనని, చదువుల్లో వెనుకబడితే పెద్దలు మందలిస్తారనో నేటి బాలలు, యువత ఒత్తిడితో ఆత్మహత్యలకు, గుండెపోటుకి గురైపోతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే తమ పిల్లలకి ధైర్యం చెప్పి ఓదార్చాలి. అందరూ ఏక సంతగ్రాహులుగా, సూక్ష్మగ్రాహులుగా ఉండరు. కొందరికి క్రీడల్లో, కళలపై మక్కువ ఉండవచ్చు. అటువైపు ప్రోత్సహించవచ్చు. తెలివైన విద్యార్థులతో పోలుస్తూ ర్యాంకులు అంటూ తమ బిడ్డలను ఒత్తిడికి, అనారోగ్యాలకు గురిచేయడం మంచిది కాదు. ఇక ప్రభుత్వం కూడా అన్ని విద్యాలయాల్లో సాయంత్రపువేళల్లో ఆటలాడుకునే అవకాశం కల్పిస్తూ ప్రాథమిక స్థాయి నుండే అవసరం లేని అర్థంకాని పాఠ్యాంశాలను వచ్చే విద్యాసంవత్సరం నుండైనా తొలగించే ఏర్పాటు చేయాలి. పిల్లలపై సిలబస్ భారం తగ్గేలా చర్యలు తీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



## సుప్రీం తీర్పు స్ఫూర్తిదాయకం

ఢిల్లీపాలనా వ్యవహారాలపై సుప్రీంకోర్టు బెంచ్ స్ఫూర్తిదాయకమైన తీర్పువెలువరించింది. చాన్నాళ్లుగా ఢిల్లీరాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య నలుగుతున్న వివాదానికి ముగింపు పలికింది. 2015లో కేంద్ర హోమ్‌శాఖ అక్కడి పాలనా వ్యవహారాల్ని కేంద్రమే చూస్తుందంటూ వెలువరించిన ఉత్తర్వుపై అక్కడి రాష్ట్రసర్కారు కోర్టు మెట్లెక్కింది. నేడు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికే పాలనా వ్యవహారాలపై పూర్తి అధికారముందని తీర్పు వెలువడింది. ఇది అక్కడి ఆప్ సర్కారుకి పెద్ద ఊరట. అంతేకాదు ఎన్నికలకు, ప్రజాస్వామ్యానికి విలువనిచ్చే తీర్పు ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు వారి సమ్మతితో ఎన్నికైన ప్రభుత్వానికి అందులో మంత్రులకుఅ ప్రజల తరపున అధికార దండం ఉంటుంది. ఆ దండాన్ని ప్రజల తరపున వారికి సంబంధించిన పాలనా వ్యవహారాల కోసం వినియోగించాల్సి ఉంటుంది. వాటిని అమలుచేయడానికి కార్య నిర్వాహక వ్యవస్థఉంటుంది. మంత్రివర్గం తప్పొప్పులు ఎప్పటికప్పుడు చెక్‌చేయడానికి శాసన వ్యవస్థ, ప్రజాతీర్పు కోసం ఎన్నికల వ్యవస్థ ఉన్నాయి. అమలు చేయాల్సిన కార్యనిర్వాహక వ్యవస్థలకు అలాంటి చెక్‌లు లేవు.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## కాలనీలలో భూమి తగాదాలు

ప్రభుత్వ పేదలకు పెంచిన కాలనీలలో ఇళ్లస్థలాలు పక్క ఇంటి యజమానుల చేతకబ్జాలు అక్రమకట్టడాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. న్యాయం కోసం పోలీస్ స్టేషన్, రెవెన్యూశాఖల వద్దకు వెళ్లిన న్యాయం జరగడం లేదు. భూమి కొలతలు, ఇళ్ల నిర్మాణాలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, అక్రమంగా నిర్మాణాలుజరుగుతున్నాయి. పేదప్రజలు, అమాయకులు, మహిళలు, వికలాంగులు, అక్రమ కట్టడాలు నిర్మాణాల వలన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ద్వారా న్యాయం చేయాలి. పోలీసు, రెవెన్యూశాఖ ద్వారావిచారణ చేపట్టాలి. విద్యావంతుల చేత కాలనీలా అభివృద్ధి కమిటీలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## పాఠశాలలపై నిఘా పెట్టాలి

వేసవి సెలవుల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక నిఘానుఉంచాలి. చాలామంది ఆకతాయిలు పేకాట ఆడటానికి, మద్యం సేవించడానికి ప్రభుత్వ పాఠశాలలను అడ్డాలుగా మార్చేస్తున్నారు. అంతేకాదు పాఠశాల్లోని విలువైన సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారు. ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టాలి. అందుకు పాఠశాలలపై నిఘా పెంచాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ఇంధన పొదుపు ప్రగతికి మలుపు

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధానమూలమైన ఇంధనాన్ని ఆదాచేయాలి. ఇంధనాలుఅమూల్యమైనవి. ఆవనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు డబ్బు దండగ. ఇటు ఇంధనానికి కొరతవచ్చే ప్రమాదంఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిల సమస్య పొంచి ఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలను అతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్‌పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో కష్టాల ఊబిలో కూరుకుపోయినట్లవుతుంది మన పని. వాతావరణ కాలుష్యంఅతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ కారణమవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యంగా భావించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## కోర్టు తీర్పు హర్షణీయం!

ప్రజల ప్రాథమికహక్కులకు విఘాతంకలిగించే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.నెం.1ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేయడం హర్షణీయం. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కాలనుకుంటున్న పాలకుల దుష్ట ఆలోచనలకు కోర్టుతీర్పు చెంపపెట్టు అని చెప్పాలి. అయితే ఎప్పుడో జనవరిమాసంలో విచారణ ముగించి తీర్పు రిజర్వు చేసిన న్యాయస్థానం తీర్పు వెలువరించడానికి ఇంతకాలం తీసుకోవడం సామాన్యులకు అర్థంకాని అంశం. మరి ఈమధ్యకాలంలో అదేజి.ఓ.ను అడ్డంపెట్టుకొని పోలీసులు విధించిన వేధింపులకు గురైన వారికి ఎవరు జవాబుదారీ?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## మంత్రి తీరు సరికాదు!


విజయనగరం జిల్లాలో జూట్ మిల్లు మూతపడి 1500 మంది కార్మికులు వీధినపడ్డారు. అదేజిల్లాకు చెందిన సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రైవేట్ మిల్లు మూసివేస్తే మేము ఏం చేస్తాం అని చెప్పడం సరికాదు. మంత్రిగారు మూసివేతకు కారణాలు తెలుసుకొని పరిష్కారం ఆలోచించాలి. మిల్లు యాజమాన్యంతో మాట్లాడవలసిన కనీస బాధ్యత పాలకులది. విద్యుత్, నీటి ఛార్జీలు, పలురకాల పన్నులభారంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. ఇక రాజకీయ కక్ష సాధింపుల సంగతి చెప్పనవసరం లేదు. వీధినపడిన కార్మికులు ఎలా బతకాలి? రాష్ట్రం వదిలిపోవాలి? నమ్మి ఓట్లేసి, గెలిపించినందుకు దక్కిన ఫలితంగా భావించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# భూతాపం భవిష్యత్తు తరాలకు శాపం!

డా. బి.మధుసూదన్ రెడ్డి

అసాధారణ అతి ఉష్ణోగ్రతలు, దీర్ఘకాలం కొనసాగుతున్న వడగాలులు, తీవ్రమైన వాతావరణ మార్పులతో ప్రపంచ మానవాళి, ప్రాణికోటి నిప్పుల కొలిమిలో నివసించాల్సిన అగత్యం ఏర్పడుతున్నదని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ప్రతికూల మార్పులతో ప్రతి వేసవిలో దేశాల గరిష్ట ఉష్ణోగ్రతలు అస్థిరంగా, అవాంఛనీయంగా, అనారోగ్యకరంగా మారుతూనే ఉన్నాయి. భూతాపాన్ని అంచనా వేయడం హరితగృహ ప్రభావాన్ని తగ్గించడం లాంటి లక్ష్యాలను అధ్యయనం చేయడం, పరిష్కారాలు ఇవ్వడానికి పలు దేశాల మహానగరాల్లో 'చీఫ్ హీట్ ఆఫీసర్' ఉద్యోగులను నియమించాల్సిన అగత్యం ఏర్పడింది. కార్చిచ్చులు, హరికేన్లు, వరదలు లాంటి విపత్తులతో అధిక ఆస్తి, ప్రాణనష్టాలు నమోదు అవుతున్నప్పటికీ నేడు వాతావరణ ఉష్ణోగ్రతలు పెరగడం, వడగాడ్పులు వీచడంతో సకల ప్రాణికోటి ఉనికి ప్రమాదంలో పడనుందని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2030నుంచి 2050 మధ్య కాలంలో ప్రతికూల వాతావరణ మార్పులతో పోషకాహారలోపం, మలేరియా, డయేరియా, ఉష్ణోగ్రత ఒత్తిడుల కారణంగా అదనంగా 2.5 లక్షల మరణాలు నమోదు కావచ్చనే భయానక వార్తలను వెల్లడిస్తున్నారు. ఐరాస ఇంటర్ గవర్నమెంటల్ పానెల్ ఆన్ క్లైమెట్ చేంజ్ నివేదిక ప్రకారం ఇండియా, యూయస్, స్పెయిన్ లాంటి దేశాల్లో రికార్డుస్థాయిలో పాదరస మట్టాలు పైపైకి పొంగడం జరుగుతూనే ఉన్నది. వేసవికాలంలో స్పెయిన్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు 47.2 డిగ్రీ సెంటిగ్రేడ్, ఇండియాలో 45.8 డిగ్రీలు చేరడం, అమెరికాలో 40 డిగ్రీలు తరుచుగా దాటడం సర్వసాధారణమైంది. ఉష్ణోగ్రతలతోపాటు వడగాల్పులు తోడై ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఆసియా ఖండంలో వడగాడ్పులు, నీటి తేమ సమస్యలతో రాజస్థాన్, గుజరాత్, యూపీ, ఢిల్లీ రాష్ట్రాల్లో పాదరస మట్టాలు పరుగులు తీయడం, వడగాలులు వీచడం చూస్తూనే ఉన్నాం. గత 122 ఏళ్లల్లో ఎన్నడూ చూడని వడగాడ్పులను మార్చి-2022లో చూశాం. గత 72 ఏళ్లలో అత్యధికంగా 09 ఏప్రిల్ 2022న ఢిల్లీలో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఏప్రిల్ 1941లో ఢిల్లీలో 45.6 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత రికార్డుగా ఇప్పటికీ రికార్డులో ఉంది. రాజస్థాన్‌లో గరిష్టంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని గమనించాలి. అమెరికాలో వడగాలులతో యేడాది సగటున 702 మంది మరణించగా 2004-18మధ్యకాలంలో మాత్రమే 10,527 మంది వేడిగాలులకు ప్రాణాలు అర్పించారని గణాంకాలు తెలుపుతున్నాయి. 1880 నుంచి ప్రతి దశాబ్దకాలంలో భూ ఉష్ణోగ్రతలు 0.08 డిగ్రీలు పెరుగుతుండగా గత నాలుగు దశాబ్దాల్లో సగటున 0.18 డిగ్రీలు పెరగడం ప్రమాదకర భవిష్యత్తును సూచిస్తున్నది. ప్రతియేటా మార్చి నుంచి జూన్ వరకు ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు మానవాళిని ఉక్కిరిబిక్కిరి



చేస్తున్నాయి. అతిశీతల చలికాలం, అత్యధిక వేసవి ఉష్ణోగ్రతలు, కరవులు, కార్చిచ్చులు, తుఫాన్లు, వరదలు లాంటి విపత్తులు అసాధారణ వాతావరణ ప్రతికూల మార్పుల వల్ల జరుగుతున్నాయని నిర్ధారణ అయింది. భూతాపంతో ఆర్కిటిక్, అంటార్కిటిక్ ధృవాల్లో మంచుకరగడంతో సముద్రమట్టాలు క్రమంగా పెరుగుతూ తీరప్రాంతాలను సముద్ర నీరు ముంచనుందని ఐపి సిసి నివేదిక వివరిస్తున్నది. 1990-2019 కాలంలో మానవ ప్రేరేపిత గ్రీన్‌హౌజ్ వాయువుల కారణంగా ఉష్ణోగ్రతలు 45శాతం పెరుగుతున్నాయని, వీటిలో కార్బన్ డై ఆక్సైడ్ మూలంగానే 36శాతం హరితగృహ ప్రభావం పెరిగిందని తెలుస్తున్నది. హరిత గృహవాయువులు పెరగడంతో ఉష్ణోగ్రతలు అధికంకావడమే కాకుండా వాతావరణం, నేల సముద్రజలాలు ప్రతికూల మార్పులను పొందుతున్నాయని గమనించాలి. 2030 నాటికి భూతాపంతో క్రమంగా మొక్కజొన్న లాంటి ధాన్యదిగుబడులు 24 శాతం వరకు తగ్గవచ్చనే కఠిన వాస్తవాన్ని వెల్లడిస్తున్నారు. ఆఫ్రికాలోని సోమాలియా, ఇథియోపియా లాంటి దేశాల్లో అత్యంత పొడిగాలుల అసాధారణ వాతావరణం నెలకొం టున్నట్లు తేలింది. ఐపిసిసి హెచ్చరిక ప్రకారం శిలాజఇంధనాల విచక్షణారహిత వినియోగం, మానవ ప్రమేయ పర్యావరణకాలుష్యాలతో వాతావరణ ప్రతికూల మార్పులతో తీవ్ర వడగాలులు వీచడం జరుగుతోంది. స్విట్జర్లాండ్‌లోని పిజోల్ మంచు కొండలు హరిత గృహ వాయువులతో 2006 నుంచి నేటివరకు 80శాతం వరకు కరిగాయని రానున్న దశాబ్దాల్లో 90శాతం వరకు కరిగిపోవడంతో 2100 వరకు సముద్ర మట్టం రెండుమీటర్లు పెరిగి 63కోట్ల జనులు తమ నేలను కోల్పోయే ప్రమాదం ఏర్పడనుంది. ప్రపంచ దేశాలు గ్రీన్‌హౌజ్ వాయువులను నియంత్రించకపోతే ప్రపంచ మానవమనుగడ ప్రశ్నార్థకం కానుం దని ఐపిసిసి హెచ్చరిస్తున్నది. భూతాపం ఇలాగే పెరిగితేరానున్న దశాబ్దాల్లో మానవ ఆవాసాలు, గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలు, నగరాలు, సముద్రజలాలతో నిండనున్నాయని నైజీరియా లాంటి కొన్నిదేశాలు తమ తీరప్రాంత రాజధానులను కోల్పోనున్నాయని తెలుస్తున్నది. ప్రపంచ కార్బన్‌ఉద్గారాల్లో 30శాతం చైనా బొగ్గు ఆధార పవర్ కేంద్రాల నుండి వెలువడుతున్నాయి. 2060 నాటికి జీరోకార్బన్ ఉద్గారాల దేశంగా చైనా 2070 నాటికి ఇండియాలను మార్చుటకు చర్యలు చేపడుతున్నారు. పారిస్ అగ్రిమెంట్ సిఫార్సు ప్రకారం 2050 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని, లేని యెడల ప్రస్తుత కార్బన్ ఉద్గార రేటు ఇలాగే కొనసాగితే 2100 వరకు ఉష్ణోగ్రతలు 3-4డిగ్రీలు పెరుగుతాయని సూచిస్తున్నారు. నగరాల్లో విస్తారమైన రోడ్లు, అధిక జనాభా, వాహనాల గుంపులు, సిమెంట్ కాంక్రీట్ భవనాలు, స్టీల్‌వాడకాల వల్ల వాతావరణ ఉష్ణోగ్రతలు ప్రభావితం అవుతున్నాయి. హరితక్షేత్రాల పెంపు, అడవుల సంరక్షణ, అడవుల నరికివేతను కట్టడిచేయడం, నగరాలను నందనవనాలుగా మార్చడం, గ్రీన్‌స్పేస్‌లను నిర్మించడం, నిర్మాణరంగంలో సానుకూల మార్పు లు చేపట్టడం, కాంక్రీట్ వాడకాన్ని తగ్గించడం, కిటికీల వైశాల్యాలు పెంచడం, కృత్రిమ మేధో ఆధారిత హీటింగ్ మేయింటెనెన్స్ లతో కనిష్ట శక్తిని వినియోగించడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని కట్టడి చేయడం, నీటి వినియోగాన్ని నియంత్రించడం, ఫ్లైఓవర్ల నిర్మా ణాలను నియంత్రించడం, నెట్-జీరో ఎనర్జీ కాలనీలను నిర్మించడం, లాంటి పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 15 మే, 2023





తిమ్మాపురంలోని వేంచేసిన పవన్ గ్రూప్ ఆఫ్ హెచరీస్‌లోని నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి వారికి హనుమత్ జయంతి సందర్భంగా ఆదివారం శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి వివిధ రకాల పండ్లతోనూ పిండివంటలతోను స్వామివారికి ఘనంగా పూజ నిర్వహించారు. అనంతరం పవన్ గ్రూప్ ఆఫ్ హెచరీస్ సిబ్బంది శ్రీస్వామి వారికి పూజలు నిర్వహించారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి గంటా


12లో


# విశాఖలో ఐదు తరాల తల్లులు

-అమ్మ రుణం ఎన్ని జన్మలెత్తినా తీరనిది
-సృష్టిలో అపురూపమైనది అమ్మ


7లో

# పర్యావరణ అనుకూల సాగరతీరంగా రుషికొండ

ఏపీ నుంచి బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్


7లో

# సామాజిక భవనం ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు


7లో

# హనుమత్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్

## స్వామివారికి ప్రత్యేక పూజలు

అనకాపల్లి, మే 14, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు గొన్నవాన్నపాలెంలో వెలిసిన శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువజాము నుంచే అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆంజనేయస్వామిని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు, మీజీ ఎమ్మెల్యే, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి తదితరులు అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకు ప్రత్యేక పూజలు న్విహించారు అనంతరం సుమారు 3000 మందికి భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ అన్న సమారాధనను ప్రముఖులు చేతుల మీదుగా ప్రారంభించబడింది. చుట్టుపక్కల భక్తులు ప్రజలు తదితరులు ఈ అన్న సమారాధనలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఏర్పాటు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను మంత్రి గుడివాడ అమర్నాథ్ అభినందించారు.



# రాష్ట్రంలో పెరగనున్న వడగాడ్పులు

-అధిక ఉష్ణోగ్రతలు నమోదు
-అడపా దడపా వర్షాలు గాలులు, పిడుగులు
-ఉత్తర దక్షిణ కోస్తాంధ్రలపై అధిక ప్రభావం
-రాయలసీమకు ఒకింత ఉపశమనం




విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వేడి వార్త మోసుకొచ్చింది మే నెలలో తీవ్రమైన వేడిని వెదజల్లే వాతావరణం నెలకొటుందని తెలిపింది. అధిక ఉష్ణోగ్రతలతో పాటు వడగాడ్పులు కూడా ఎక్కువగానే ఉంటాయని వెల్లడించింది. సాధారణంగా వేసవి మొత్తమ్మీద మే నెలలోనే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ ఏడాది ఎండలు మండిపోయాయి. రోహిణీకార్తె వలన ఎండలు వడగాడ్పులు రాష్ట్రంలో అనేక చోట్ల కొనసాగాయి. వివిధ ప్రాంతాల్లో గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు నమోదయ్యాయి. దీంతో మే నెలలో వేసవి తాపం ఎలా ఉండబోతోందోనన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. అందుకు అనుగుణంగానే ఈనెలలో ఎండలు, వడగాల్పులు తీవ్ర ప్రభావం చూపుతాయని ఐఎండీ వెల్లడించింది.

**కోస్తాంధ్ర కుతకుత:**

ఐఎండీ అంచనాల ప్రకారం మే నెలలో ఉత్తర కోస్తా దక్షిణ కోస్తాంధ్రలో ఉష్ణతీవ్రతతో పాటు వడగాడ్పుల ప్రభావం అధికంగా ఉండనుంది. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంత జిల్లాల్లో ఉష్టతాపం కొనసాగుతుంది అయితే ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలతో పోల్చుకుంటే రాయలసీమలో వేసవి తీవ్రత ఒకింత తక్కువగా ఉంటుందని అంచనా వేసింది. ఫలితంగా సీమ ప్రాంతానికి ఉపశమనం కలుగనుంది. మరోవైపు మే నెలలో రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణం కంటే తక్కువగా నమోదు కానున్నాయి. దీని ఫలితంగా పగలంతా సెగలు పుట్టించినా రాత్రి వేళ మాత్రం కాస్త వాతావరణం ఊరట కలిగించనుంది. ఉష్ణత్రీవత వడగాడ్పులు, ఈదురుగాలులు, పిడుగులు సంభవించే వాతావరణం నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



# ఘనంగా ప్రారంభమైన పాడేరు శ్రీమోదకొండమ్మ జాతర మహోత్సవాలు

సతకంపట్టు కొలువుదీరిన అమ్మవారు - సతకంపట్టు వద్ద కొలువుదీరిన ఘటాలు, పాదాలు ఉత్సవ విగ్రహం


6లో

# బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో మాతృదినోత్సవ వేడుకలు

నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



7లో

# ఒడ్డుమెట్ట జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం




## మహిళ మృతి... చిన్నారి పరిస్థితి విషమం

నక్కపల్లి, మే 14, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై శనివారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ములగపూడికి చెందిన వై.నారాయణమ్మ తన మనవరాలు ఏ.నందును తీసుకొని ఒడ్డుమెట్లో ఉన్న వివాహానికి హాజరై హాజరవడానికి ఆటోలో వచ్చింది. ఒడ్డిమెట్ట హెచ్పి పెట్రోల్ బంక్ రోడ్డు పక్కన దిగి అవతలి వైపు వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నారాయణమ్మ అక్కడికక్కడే మృతి చెందగా నందుకు తలకు బలమైన గాయం కావడంతో విషయం తెలిసిన వెంటనే 108 సిబ్బంది శ్రీనివాస్, నాగార్జునలు చేరుకుని కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసు కేసు నమోదు చేయాల్సి ఉంది.

# మృతదేహం కోసం 50 రోజులుగా ఎదురు చూపు

- తల్లడిల్లుతున్న వృద్ధ దంపతులు - కనికరించమంటూ వేడుకుంటున్న భార్య, కుమార్తెలు - మానవత్వంతో కనికరించమంటూ వేడుకోలు


7లో

## వెంకటనగరంలో తలెత్తిన తాగునీటి ఇబ్బందులు

**గొంతెండిపోతుందంటూ గొంతెత్తిఅరుస్తున్న గ్రామస్తులు -ఆక్వాచెరువుల నిర్వాహకంపై గ్రామస్తుల ఆగ్రహం**

**-కలెక్టర్‌కు కంప్లైంట్ చేస్తామంటున్న సర్పంచ్ రమణ**



పాయకరావుపేటరూరల్, మే 14 ప్రభాతవార్త

5వేలమంది గ్రామజనాభాగల పేటమండలం వెంకటనగరం గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. గుక్కెడు మంచినీటితో దాహార్తిని తీర్చుకుందామని ఎంతో ఆశతో గొంతెండుపోతున్న గ్రామస్తులకు కుళాయిలద్వారా వస్తున్న బురదనీరు వీరిని వెక్కిరిస్తుంది. గ్రామంలో చుట్టూ రొయ్యలచెరువులు ఉండటంతో వాటికి చెందిన కలుషితనీరంతా పైపులైన్లద్వారా కుళాయిలపంపుల్లో చేరడంతో గ్రామాలలో ఉన్న కుళాయిల్లోనుంచి గతవారంరోజులుగా బురదతో కలిసిపోయిన నీరు రావడంతో గ్రామస్తుల గొంతులు దాహంతో ఎండిపోతున్నట్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే రొయ్యలచెరువుల పుణ్యమా అంటూ భూగర్భజలాలలో నీరు ఇంకిపోవడంతో త్రాగునీరంతా కలుషితమైపోయింది. అధికారులకు ఎంతమొత్తుకున్నా చెవిటోడు చెవిముందు శంఖం ఊదినట్లుగా పరిస్థితి ఉన్నట్లు గ్రామసర్పంచ్ వంకారమణ తెలియచేస్తున్నారు. గ్రామంలో గ్రామప్రజలకు తాగునీరు అందించలేని దుస్థితి రొయ్యల చెరువుల కలుషితనీటి కారణంగా నెలకొందన్నారు. సమయానుకూలంగా వచ్చే కుళాయిలద్వారా త్రాగునీటికోసం మహిళలు ఆశతో పట్టుకున్న పాత్రల్లో కలుషిత బురదనీరు దుర్వాసనతో వస్తుండటంతో త్రాగునీటి ఇబ్బందులు తొంగిచూస్తున్నట్లు చెప్పారు. వేసవి ఎద్దడిలో ప్రభుత్వం ఆర్థికసంఘం నిదులతో త్రాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు రూపొందిస్తున్న ప్రణాళికలు ఎందుకూ కొరగాకుండా పోతున్నట్లు సర్పంచ్ రమణ అంటున్నారు. ప్రజలకు దాహంతీర్చలేని అధికారవ్యవస్థ ఉండి ఎవరిని ఉద్దరించడానికంటూ వాపోతున్నారు. గతంలో రొయ్యలచెరువుల పుణ్యమా అంటూ వెంకటనగరం గ్రామంలో జలచరాలన్నీ మృత్యువాత పడటంతో మత్సకారుల జీవనోపాధి అగమ్యగోచరంగా తలెత్తిన సంగతి తెలిసిందే. కాలుష్యకోరల్లో చిక్కుకుని అనేకమంది వైద్యాసుపత్రులను ఆశ్రయించిన విషయం కూడా విదితమే. అప్పట్లో అవిషయంపై సర్పంచ్ రమణ ఇచ్చిన పిర్యాదుల మేరకు విచారణాధికారులు వెలగబెట్టిందేదీ లేదు. తూతూమంత్రంగా తమ ఉనికిని తెలియచేప్పేందుకు పర్యవేక్షణచేసి మిన్నకుండిపోయారు. ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న త్రాగునీటి వెతలుపట్ల జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారమార్గంగా కోరనున్నట్లు వంకారమణ ఈసందర్భంగా తెలియచేసారు.

## హైమాకంటి వైద్యసేవలు అభినందనీయం

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోటనగేష్**

పాయకరావుపేటరూరల్, మే 14 ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఉన్న హైమాసూపర్‌స్పెషాలటీ నేత్రాలయం ద్వారా అందుతున్న వైద్యసేవలు అభినందనీయంగా జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోటనగేష్ తెలిపారు. ఆదివారం వెంకటనగరం గ్రామంలో కంటిసమస్యలతో సతమతమవుతున్న బాదితులకోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసంధర్భంగా జరిగిన కార్యక్రమంలో తోటనగేష్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి జయంతి సంధర్భంగా కంటివైద్య నిపుణులు డాక్టర్ శివరాజప్రసాద్ ఉచితకంటి వైద్యశిబిరం ఏర్పాటుద్వారా కంటిబాదితులకోసం అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. జిల్లాలో మొట్టమొదటిగా ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతోమందికి అందులకు అందత్వం తొలగించి అటువంటి వారందరికీ కంటిచూపును ప్రసాదించినట్లు చెప్పారు. కంటి ఆపరేషన్లకోసం విశాఖపట్నం, కాకినాడ సుధీరప్రాంతాలకు వెళ్ళకుండా ఆరోగ్యశ్రీద్వారా పాయకరావుపేటలోనే ఏర్పాటుచేసిన ఉచిత ఆపరేషన్ల ప్రక్రియను అంతా సద్వినియోగం చేసుకోవలసిందిగా తోట కోరారు. 54మందికి కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందచేసారు. 25మంది కంటిశుక్లాలు ఉన్న భాదితులకు మెరుగైన వైద్యచికిత్సలో భాగంగా ఆపరేషన్లు అవసరంగా గుర్తించారు. తుని ప్రభుత్వడిగ్రీకళాశాల విద్యార్ధులు శిబిరంలో నిర్వహించిన సేవాకార్యక్రమాల్లో తమవంతుసేవలు అందించారు. రాష్ట్రమత్సకారకార్పోరేషన్ డైరెక్టర్ చోడిపల్లిశ్రీనివాస్, రవి తదితరులు ఈకార్యక్రమంలో ఉన్నారు.

## మాతృదినోత్సవం విశిష్టత పట్ల విద్యార్ధులకు అవగాహన

పాయకరావుపేట, మే 14 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణశాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణాశిబిరంలో భాగంగా 7వరోజు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. యోగాక్లాసుల్లో భాగంగా విద్యార్ధులచే యోగాసనాలు అభ్యశింపచేసారు. మాతృదినోత్సవం విశిష్టత పట్ల సీతారామమూర్తి విద్యార్ధులకు విపులంగా వివరించారు. ఆంజనేయజయంతి సంధర్భంగా సుందరాకాండ పట్ల విద్యార్ధులకు అచ్చుతరావు తెలియచేసారు. విద్యార్ధులచే డ్రాయింగ్‌పోటీలు నిర్వహించారు. గ్రంధాలయ ఇంచార్జి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాలలో 32మంది విద్యార్ధులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా ఆంజనేయ జయంతి వేడుకలు

పాయకరావుపేట, మే 14 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ లింగాలకోలనీ వద్ద ఉన్న ఆంజనేయభారీ విగ్రహం వద్ద ఆదివారం శ్రీరామభక్తుడు హనుమ జయంతి పురస్కరించుకుని భక్తులంతా స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఇందుకు సంభందించిన ప్రత్యేకపూజలు ఆచరించారు. ఉమ్మడిజిల్లాల వ్యవసాయశాఖ సలహామండలి అభివృద్ధికమిటీ చైర్మన్ చిక్కాలరామారావు, వైఎస్సార్‌సిపిఅనకాపల్లి జిల్లాప్రచారపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా ఆంజనేయుని దర్శించి ప్రణామాలు సమర్పించారు. అలాగే మండలంలో పెంటకోట గ్రామంలో ఉన్న అభయాంజనేయస్వామిఆలయం వద్ద ఆంజనేయస్వామి జయంతి సంధర్భంగా ఉమ్మడిజిల్లాల వ్యవసాయశాఖ సలహామండలి అభివృద్ధికమిటీ చైర్మన్ చిక్కాలరామారావు సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.

## గ్రామ గ్రామాన హనుమాన్ జయంతి వేడుకలు

రాజవొమ్మంగి, మే 14, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లో ఆదివారం గ్రామ గ్రామాన హనుమాన్ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జెడ్డంగిలో గ్రామ పెద్ద శింగిరెడ్డి మల్లిఖార్జున రావు ఆధ్వర్యంలో పెద్దలు, గ్రామస్థులు ఐక్యంగా హనుమాన్ జయంతి పూజలను చేసారు. పండితులు జలసూత్రం సాంబశివరావు భక్తులుతో వినాయకుడు పూజ, కుంకుమార్చన, తమల పాకులుతో పూజలు, అప్పాలు నైవేద్యంగా పెట్టి స్వామిని పూజలను చేయడం జరిగింది. రాత్రి ఆలయంలో భజనలను చేసారు.



ఎబికాలనీ, కొమరాపురం, వాతంగి, చికిలింత, కరుదేవపాలెంతో బాటు పలు గ్రామాల్లో హనుమాన్ పూజలు జరిగాయి. ఎర్రంపాడులో గ్రామస్థులు ఐక్యంగా పూజలు, అన్నదాన కార్యక్రమాలను చేసుకున్నారు. చింతల నానిబాబు, చింతల రాంబాబు, జీరెడ్డి రామకృష్ణ, చింతల నరసింహ, యూత్, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు రంపచోడవరంలో టిడిపి పార్టీ పాదయాత్రకు తరలిరండి

రాజవొమ్మంగి, మే 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ కేంద్రంలో 15 తేదీ సోమవారం టిడిపి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం జరుగుతున్నట్లు రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పూరుతో చేపట్టిన పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఈకార్యక్రమం జరుగుతుందని పార్టీ శ్రేణులు అంతా తరలి రావాలని పెద్దిరాజు, కేశవ్ కోరుతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన పాడేరు శ్రీమోదకొండమ్మ జాతర మహోత్సవాలు

**సతకంపట్టు కొలువుదీరిన అమ్మవారు, సతకంపట్టు వద్దకొలువు దీరిన ఘటాలు, పాదాలు ఉత్సవవిగ్రహం**

పాడేరు, మే 14, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత మన్యం ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు,రాష్ట్ర గిరిజన జాతర ఘనంగా ఆదివారం ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అమ్మవారి ఆలయంలో పాడేరు టిడిపి ఎమ్మెల్యే,ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు దంపతులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లి పల్లి సుభద్ర, ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, సబ్‌కలెక్టర్ అభిషేక్. జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనువాసు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తనపిన్నయ్యదొర, వర్తన ముత్యాలమ్మ దంపతులు, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహచలంనాయుడు, మాజీ మంత్రి మత్స్యరాసమణికుమారి, సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, కొట్టగుళ్లి సుబ్బారావు అమ్మవారికి ఆదివారం తెల్లవారుజామున డప్పువాయిద్యాలతో, మందుగుండు సామాగ్రి కాల్చుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.





అనంతరం ఆలయంలో ఉన్న తల్లి ఘటం, అమ్మవారి పాదాలు, ఉత్సవ విగ్రహం, ఘటాలను సతకంపట్టు వద్ద ప్రతిష్టించేందుకు శిరస్సు పై పెట్టుకొని బయటకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో బాణా సంచా కాల్చుతూ, పలు నేల వేషాలతో భారీ ఊరేగింపుగా భక్తులతో బయలుదేరి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్దకు తీసుకు వెళ్లి ప్రతిష్టించారు. అమ్మవారి పాదాలు,అమ్మవారి ఉత్సవవిగ్రహం, అమ్మవారి తల్లిఘటాలను శిరస్సుపై పెట్టుకోడానికి భక్తులు ఎగబడ్డారు.అమ్మవారి పాదాలు, ఘటాలు,ఉత్సవవిగ్రహాన్ని మోసేందుకు భక్తులు పోటీపడ్డారు.అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, పిఒ, జిల్లా చైర్‌పర్సన్ ధింసా నృత్యం చేస్తూ సందడి చేసారు.దీంతో అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. అమ్మవారి విగ్రహం, పాదాలు, తల్లి ఘటాలు మోసేందుకు భక్తులు ముఖ్యంగా మహిళలు పోటీ పడ్డారు.అలాగే అమ్మవారి ప్రతిష్ట ఊరేగింపు సందర్భంగా ధింసా నృత్యం,గరగల నృత్యం,తీన్‌మార్,కొమ్ము నృత్యం,కేరళ కళాకారులతో వాయిద్యం తదితర నేల వేషదారణలో నృత్యాలు చేస్తూ,మందుగుండ సామాన్లు కాల్చుతూ సతకంపట్టు









వరకు ఊరేగింపు నిర్వహించారు. సతకంపట్టు వద్ద ఉత్సవ విగ్రహం,ఘటాల.పాదాలు పటిష్ట ప్రతిష్ట కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై బారులుతీరి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం అంగరంగవైభవంగా అమ్మవారి సమక్షంలో ప్రతిష్ట నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోడానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి



అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు. అమ్మవారినిదర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,ఎఎస్‌పి ధీరజ్,జెసి శివశ్రీనువాసు,ప్రాజెక్టు అధికారి అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అసితోస్ శ్రీవాత్సవ, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, పరిక్షిత్‌రాజు. ఉమ్మడి జిల్లా ఎస్టీ, ఎస్సీ ఎట్రాసిటీ డిఎస్‌పి పోతురెడ్డి శ్రీనివాసరావు,గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, పూర్వ డిడి మల్లిఖార్జునరెడ్డి,ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి తమర్భ ప్రసాదనాయుడు, నవర కొండబాబు, పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు డివిఎన్ అప్పలరాజు(మూర్తి)లకే నానిపాత్రుడు, రాజుబాబు, సత్యనారాయణ, బాలన్నపడాల్, బాబురావు,కొట్టగుళ్లి రామారావు, బాలంనాయుడు. బలరాంమజ్జి, రాంనాయుడు, పోతురాజు, ధర్మారావు, యాదగిరి శ్రీను. ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,ముకుందరావు, పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు, పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్, సిహెచ్ రుద్రశేఖర్, ఎస్‌ఐలు లక్ష్మణరావు, రంజిత్, రామారావు, సంతోష్, వైసిపి నాయకులు కొట్టగుళ్లి నాగేంద్ర, అల్లాడ నాగేష్, బోనంగి రమణ, కురుసా ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల మూడు రోజుల సందర్భంగా పాడేరు మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్ద అమ్మవారి పాదాలు, అమ్మవారి తల్లిఘటం, అమ్మవారి ఉత్సవవిగ్రహం ప్రతిష్టతతో సతకంపట్టు వద్ద అమ్మవారు కొలువుదీరారు. అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున క్యూలైన్లో వెళ్ళి భక్తులు దర్శించుకున్నారు.

## పాదయాత్రకు టిడిపి శ్రేణులు తరలిరావాలి

**మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు, సీనియర్ నాయకులు అల్లు రామునాయుడుల పిలుపు**



మాకవరపాలెం మే 14 ప్రభాతవార్త

టిడిపి పొలెట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం చేపట్టిన పాదయాత్రకు టిడిపి శ్రేణులు తరలి రావాలని మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడుల పిలుపు నిచ్చారు. ఈమేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అయ్యన్నపాత్రుడు లోకేష్‌కు సంఘీభావంగా నర్సీపట్నంలో సోమవారం సాయింత్రం 4గంటలకు పాదయాత్ర ప్రారంభమౌతుందన్నారు. నర్సీపట్నం పెద్దచెరువు వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీమరడి మహలక్ష్మి అమ్మవారి గుడిలో లోకేష్ పాదయాత్ర విజయవంతంగా సాగాలని అయ్యన్న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పాత్రుడు తెలిపారు. అమ్మవారి గుడి నుంచి సాయింత్రం ప్రారంభమయిన పాదయాత్ర మేదర వీది వైశ్యవీది గుండా ఐదురోడ్లు కూడలి నుంచి కృష్ణాబజార్ చేరుకుటుందన్నారు. అక్కడ నుంచి అబీద్ సెంటర్‌లో ఉన్న అంబేథ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అదే క్రమంలో పాదయాత్ర అర్‌టిసి కాంప్లెక్స్ సమీప శ్రీదుర్గా మల్లేశ్వరి గుడి వద్దకు చేరుకుంటుందన్నారు. అమ్మవారి గుడిలో అయ్యన్నపాత్రుడు టిడిపి శ్రేణులతో కలిపి లోకేష్ పాదయాత్ర మరింత ద్విగ్విజయంగా సాగాలని పూజలు చేస్తారని పాత్రుడు తెలిపారు. పాదయాత్రకు మాకవరపాలెం మండల టిడిపి నాయకులు సర్పంచ్‌లు ఎంపిటిసి సభ్యులు గ్రామకమిటి అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు తరలిరావాలని అర్.వై.పాత్రుడు పిలుపు నిచ్చారు.

## వెంకటాపురం క్వారీ వద్ద ఐదో రోజు కొనసాగుతున్న నిరసన

మాకవరపాలెం మే 14 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం జి.వెంకటాపురం సమీప నల్లరాయి క్వారీ అనుమతులు రద్దు చేయాలంటూ చుట్టుప్రక్కల రైతులు చేస్తున్న నిరసరన దీక్ష ఐదవరోజుకి చేరుకుంది. ఈమేరకు అదివారం కూడా రైతులు దీక్షాశిబిరంలో కూర్చొని క్వారీ రద్దు చేయాలంటూ నినాదాలు చేసారు. క్వారీ నిర్వహిస్తే చుట్టుపక్కల భూములు కలిగిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఫలసాయం అందించే తోటలు ధ్వంషమయ్యే ప్రమాధం ఉందని వారు వాపోతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇంతవరకూ రైతులకు ఎటువంటి సమాచారం అధికారుల నుంచి రాలేదన్నారు. క్వారీ వ్యతికంగా నిరసన తెలుపుతున్న రైతులకు స్థానిక గ్రామాలకు చెందిన కొంతమంది నాయకులు వీరికి సంఘీభావం చెబుతున్నారు. క్వారీ అనుమతులు రద్దు చేసేవరకూ తాము నిరసన దీక్షను అపేదిలేదని వారు రైతులు చెబుతున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

మాకవరపాలెం మే 14 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో పలు గ్రామాల్లో అభయాంజనేయ అలయాల్లో అనుమాన్ జయంతి ఉత్సవాలు ఘణంగా నిర్వహించారు. ఈమేరకు ఆదివారం పలు గ్రామాల్లో వేంచేసిన అంజనాపుత్రునికి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆలయాలను అత్యంతవైభంగా పూలమాలలతో అలంకరించారు. కొన్ని అలయాల్లో అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే భక్తులు అనుమాన్ అలయాలకు భారీ తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి ఉత్సవాలు మండలంలో తూటిపాల బుచ్చన్నపాలెం చామంతిపురం పెద్దిపాలెం లచ్చన్నపాలెం కొండల అగ్రహారం తామరం చెరకు కటా దగ్గర వేంచేసిన ఆంజనేయ ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం



ఆరిలోవ, మే 14, ప్రభాతవార్త

ఇటీవల ఎన్.సి.సి లో ఉద్యోగం బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేసిన పెదవాల్తేర్ నివాసి నీలపు రమణారెడ్డికు ఆదివారం కంబాలకొండలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ శాలువాతో సత్కరించి, పూలదండతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా అనేక బాధ్యతలు నిర్వహించినందుకు అభినందిస్తూ, మిగతా జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కార్పొరేటర్ లావణ్య నాగరాజు, పోలిరెడ్డి, పాండ శ్రీను, శ్రీధర్, రవి, సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభినందన అమూల్యం..సన్మానం ఎంతోప్రోత్సాహం

**'అడవిబిడ్డలకు విద్యాదానం'లో ఉత్తమ విద్యార్ధులకు 'దుమంతి'సన్మానం**



కొయ్యూరు, మే14, ప్రభాతవార్త

అభినందన అమూల్యమైనదని, సన్మానం ఎంతో ప్రోత్సాహమని అందుకే తనవంతుగా పదోతరగతి ఉత్తమవిద్యార్థులకు భవిష్యత్ విద్యాభ్యాసంలో తనవంతుగా అడవిబిడ్డలకు విద్యాదానం పేరుతో సాయమందించనున్నట్టు తహశీల్దార్‌కార్యాలయ సీనియర్‌అసిస్టెంటు దుమంతి సత్యనారాయణ తెలిపారు. ఇటీవల జరిగిన పదోతరగతి పరీక్షల్లో మండలంలోని చీడిపాలెం గ్రామానికిచెందిన వడపలబాలపద్మజ, ముత్యాలఅభిషేక్, కె.ప్రదీప్‌కుమార్, పొత్తూరురాంజీ, కుప్పాఅశ్విత, వడపలధర్మతేజ్, పి.శ్రీవర్ధన్, బిఎజహీర్ ఉత్తమమార్కులు సాధించగా వీరిలో వడపల బాలపద్మజ 550మార్కులతో మండలటాపర్‌గా నిలిచారు. ఈమేరకు ఆదివారం విద్యార్థులను దుమంతిసత్యనారాయణ దుశ్శాలువాలుకప్పి సన్మానించి, వారి తల్లిదండ్రులతో స్వీట్లు తినిపించారు. వీరిని భవిష్యత్ విద్యాభ్యాసానికి తనవంతుసాయంగా అవసరమైన స్టడీమెటీరియల్ అందించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నత్తూరుసోమన్నదొర పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కోనా కాశీరాజు, పొగడాల అరవింద్, తల్లిదండ్రులు కుశిరెడ్డిశ్రీరాములు,కుప్పాగోపాల్, దోసపాటిశేషు, స్వర్ణప్రియ, బిఎఅబ్రహీం, శెట్టి అబ్బాయిదొర తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడిన గంజాయి-ఇద్దరు వ్యక్తుల అరెస్టు

కొయ్యూరు, మే14, ప్రభాతవార్త



ముందస్తు సమాచారంమేరకు పోలీసులు నిర్వహించిన వాహనతనిఖీల్లో గంజాయి తరలిస్తున్న నిందితులు చిక్కిన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. గంజాయి అక్రమరవాణా జరుగుతుందన్న ఖచ్చితమైన సమాచారం అందుకున్న కొయ్యూరు ఎస్ఐ రాజారావు, తన సిబ్బందితో కలిసి ఆదివారం మండలంలోని పిట్టచలంలో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ఇన్నోవా కారు, దానిముందు స్కూటీపై ఒకవ్యక్తి పైలట్‌గా వస్తుండటాన్ని అనుమినించిన పోలీసులు తనిఖీచేయగా, కారులో తరలిస్తున్న 36కిలోల గంజాయి పట్టుబడింది. దీనితో నిందితులు చినమేకల శ్రీనివాసరావు, చినమేకల రామారావులను అదుపులోనికి తీసుకుని వారివద్దనుండి గంజాయితోపాటు రెండుసెల్‌ఫోన్లు, కారు, స్కూటీని స్వాధీనంచేసుకున్నారు. ఈ సంధర్భంగా ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ-గంజాయి అక్రమరవాణాచేసినా, సహకరించినా వారిని చట్టరీత్యాశిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆపదంటే ఆదుకోవడం..కష్టమంటే కరిగిపోవడం వారినైజం

**అర్ధరాత్రి కెజిహెచ్ నుంచి మృతదేహ తరలింపునకు ఎంపి మాధవి దంపతుల కృషి**

కొయ్యూరు, మే14, ప్రభాతవార్త



అప్పుడైనా, ఇప్పుడైనా, మరెప్పుడైనా.. ఆపదంటే ఆదుకోవడం, కష్టమంటే కరిగిపోవడం తమ నైజమని అరకుఎంపి గొడ్డేటిమాధవి, శివప్రసాద్ దంపతులు మరోసారి రుజువుచేసారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వెలగలపాలెం గ్రామానికిచెందిన వాడపల్లిసోములమ్మ (68) ఈనెల13న శనివారం గ్రామానికిదరిలో జీడిమామిడికువెళ్లి తిరిగివస్తూ బైక్‌పైనుండి ప్రమాదవుశాత్తూ క్రిందపడిపోవడంతో తలకు పెద్దగాయమైంది. దీనితో ఆమెను కుటుంబీకులు చికిత్సనిమిత్తం విశాఖపట్టం కెజిహెచ్‌కు తరలించినప్పటికీ సోములమ్మ కెజిహెచ్‌లో శనివారంరాత్రి మృతిచెందారు. అయితే ఈ విషయం అర్ధరాత్రి సమయంలో తెలుసుకున్న అరకుఎంపిమాధవి, భర్త నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ హుటాహుటిన కెజిహెచ్‌కువచ్చి, పరిస్థితిని సమీక్షించి, బాధితులను ఓదార్చడమేకాకుండా, మృతదేహం స్వగ్రామానికి తరలించడానికి అవసరమైన మహాప్రస్థానం వాహనం ఏర్పాటుచేసారు. కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించడంతోపాటు ఖర్చులకు ఆర్థికసాయమందించారు. అర్ధరాత్రి, అపరాత్రి అని మొహంచాటేయకుండా కష్టమంటే కరిగిపోయివచ్చిన అరకుఎంపి మాధవి,శివప్రసాద్ దంపతుల సేవాభావాన్ని అంతా కొనియాడాల్సిందేమరి.

## దళిత బాంధవుడు పేదల పెన్నిది చంద్రన్న

చోడవరం, మే 14, ప్రభాతవార్త



దళిత బాంధవుడు పేదల పెన్నిది చంద్రన్న పోస్టర్‌ను చోడవరం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలకా మల్లిబాబు చోడవరం టీడీపీ నియోజకవర్గం ఇన్‌ఆర్జి బత్తుల తాతయ్యబాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లునాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన 27దళిత పథకాలను రద ఉద చేసిన ఘనత ఈ దళిత ద్రోహి జగన్‌రెడ్డి అని విమర్శించారు. 33వేతల కోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని 12వేల ఎకరాల దళితుల అసైన్ట్ భూములు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని 50వేల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేయలేని దళిత ద్రోహి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అలాగే దళిత మహిళల ఆత్మ గౌరవనానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలో నెంవర్ వన్ స్థానంలో వుందని తెలియజేశారు. అలాగే ఎన్టీఆర్ హయాంలో దేశంలో మొట్టమొదటి సారిగా హైదరాబాద్ నగరంలో ఎల్‌బీ స్టేడియం సెంటర్‌లో జగజీవన్ రాయ్ విగ్రహం ఏర్పాటు చేశారని చంద్రబాబు పాలనలో జగజీవన్ రామ్ భవనం నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశార. వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాలలో జగన్ రెడ్డి అనేక దళిత విద్రోహ చర్యలకు పాల్పడ్డారని దానిపై దళితులు తీవ్ర వ్యతిరేకత పెరుగుతుందని అలాగే వివేకానంద రెడ్డి హత్య కోడి కత్తి డ్రామాలతో దళిత బిడ్డను పావును చేసిన అంశాలపై జ్రలలో తీవ్ర చర్చ జరుగుతుందని రెండు వ్యతిరేకతలపై ప్రజల దృష్టి మళ్లించడానికి ప్రశాంత్ కిషోర్ ఆధ్వర్యంలో ఐ ప్యాక్ ఎర్రగొండపాలెంలో నారా చంద్రబాబునాయుడు పై ఎన్ఎస్‌జీ కమాండోలపై దళిత ఎమెమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి పైన రాళ్ల దాడి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే అంబేద్కర్ విదేశీ విద్య పేరు తసి జగన్ రెడ్డి పేరు పెట్టుకున్నారని ఇంతకన్నా దళిత ద్రోహం ఏముందని దుయ్యబట్టారు. దళితులపై దాడులు అల్యాచారాలు హత్యలు చేసిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇలా చెప్పుకొని పోతూ వుంటే రోజులు గడిచినా తరగవని అన్నారు. రాబోయే రోజుల్లో దళితులంతా ఒక తాటిపైకి వచ్చి దళిత ద్రోహి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపాలని దళితులకు మేలు చేసిన చంద్రన్న ప్రభుత్వాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మచ్చిరాజు, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, కండిపల్లి మాజీ సర్పంచ్ సత్యారావు, పట్నాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో వివాహ ఆహ్వాన పత్రిక

**నోట్ పుస్తకం వలె అందరికీ ఉపయోగకరం**

చోడవరం, మే 14, ప్రభాతవార్త



స్థానిక ఆడమ్స్ స్కూలు సంచాలకులు బద్రి మహంతి వెంకటరావు ఈ నెల 20వ తేదీన జగనబోయే తన కుమారుడు ఫల్గున్ వివాహానికి ఒక వినూత్న రీతిలో వివాహ ఆహ్వాన పత్రికను తయారు చేయించారు. ఒక నోటు పుస్తకం రూపంలో ఈ పత్రికను తయారు చేసి కవర్‌పేజీ బయట వెలుపల వివాహానికి సంబంధించిన సమాచారాన్ని పొందుపరిచారు. లోపల 50పేజీల దాకా తెల్లకాగితాలతో ఒక నోట్ పుస్తకం వలె తయారు చేయించారు. ఈ రోజుల్లో పెళ్లి కార్డు చూసిన వెంటనే అందరూ దాన్ని నిరుపయోగంగా పక్కన పెట్టేస్తారు. కానీ ఇది ఎవరైనా ఒక పుస్తక రూపంలో వాడుకోవచ్చు. అనగా ఈ ఆహ్వాన పత్రికను ఒక ఉపయోగపరమైన పుస్తకంగా తయారు చేశారు. కవర్‌పేజ్‌పై క్యూ ఆర్ కోడ్ ముద్రించారు. దీని ద్వారా వివాహం జరిగే స్థలం గూగుల్ నావిగేషన్ పద్దతి ద్వారా సులువుగా వివాహ వేదిక వద్దకు చేరుకోవచ్చు అని ఆయన తెలియజేశారు. ఈ విధంగా తయారు చేసిన వివాహ ఆహ్వాన పత్రికను చూసి పలువురు హర్షించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



## ఎసిపి నరసింహమూర్తి

జగదాంబ, మే 14, ప్రభాతవార్త

వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతాభవన్లో శ్రీగీతా ప్రచారసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకోసం విభిన్న అంశాలపై నిర్వహించిన మనోవికాస వేసవి శిక్షణా శిబిరం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎసిపి ఎ.నరసింహమూర్తి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థి దశ ఎంత విలువైనదని దానిని సక్రమంగా వినియోగించుకుని ఉత్తమ విద్యార్థులుగా రాణించాలన్నారు. శ్రీగీత్సాచార సమితి అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యఅతిథి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగీతా ప్రచార సమితి గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఉపాధ్యక్షులు పి.జగన్మోహనరావు సంస్థ ప్రతినిధులు జివిఆర్ ప్రసాద్, డి.కనకవల్లి మహిళా సభ్యులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వ్యాధిగ్రస్త బాలిక వైద్యానికి ప్రభుత్వం, దాతలు సహకరించాలి

జగదాంబ, మే14, ప్రభాతవార్త



గత కొన్నేళ్ళుగా మంచానికే పరిమితమై జిబి సిండ్రోమ్ వ్యాధితో చికిత్స పొందుతున్న ద్వారకానగర్ కు చెందిన చిన్నారి కావ్య చికిత్సకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని పలువురు దాతలు చేయూతనిచ్చి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం కోరారు. చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సిఆర్పీఎఫ్) విశాఖ నగర కమిటిప్రినిధులు సమకూర్చిన 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం ద్వారకానగర్‌లో గల బాలిక స్వగృహానికి వెళ్ళి సీతారం చేతుల మీదుగా చిన్నారి తల్లిదండ్రి హరికుమార్‌కు అందించారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ గులియన్ బ్యారీ సిండ్రోమ్ అరుదైన వ్యాధితో భాధపడుతున్న చిన్నారి వైద్య పరీక్షల్లో వైటల్స్‌గా పిలవబడే నాడీ, కర్తపోటు సాధారణస్థాయిలో ఉన్నప్పటికి అనారోగ్యమంతా అచేతనత్వంతో ఉంటుందని అన్నారు. కాళ్ళు, చేతులు ,మెడ, కండరాలు, ఒక్కోసారి అచేతనం వల్ల కళ్ళ మూసుకోవడం కష్టతరంగల ఈ వ్యాధికయ్యే వ్యయం కూడా ఎక్కువ కావడం ఇప్పటికే 50 లక్షలుఅప్పులు చేసి వివిధ ఆసుపత్రుల్లో వైద్యం చేయించిన ఈమె తండ్రి రైల్వే ఉద్యోగానికిసైతం స్వచ్ఛంద పదవీ విరమణ చేసారన్నారు. తండ్రి పెన్షన్ తోనే అరకొర వైద్యసేవలు అందిస్తు ఇక తాము ఆర్థికంగా తట్టుకోలేమని, వైద్యాన్ని నిలిపేస్తామని కన్నీటిపర్యంతంతో వాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సిఆర్పీఎఫ్ ఆధ్వర యంలో తమ వంతుసాయంగా నిలవడంతోపాటు కుటుంబ సభ్యులకు వెన్నుదన్నుగా ఉంటామని అన్నారు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. దాతృత్వం గల దాతలు చిన్నారి తండ్రి ఫోన్‌పే నంబర్ 9848323144లో ఆర్థిక సహాయాన్ని పంపించి పునర్జన్మ ప్రసాదించాలని సీతారం కోరారు. ఈ కార్యక్రమంలో పట్టా ఫౌండేషన్ అధినేత పట్టారమేష్, చైల్డ్‌రైట్స్‌ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ బి.శకుంతల, ఫోరం నగరకన్వీనర్ కె.ఎల్లయ్య, సలహాదారు డాక్టర్ ఆదిమూర్తి, కార్యదర్శి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సంతానలేమి వారికి ఐవిఎఫ్ కేంద్రం ప్రారంభం



జగదాంబ, మే14, ప్రభాతవార్త

నగరంలో 2015లో స్థాపితమైన లండన్ ఐవిఎఫ్ వేగంగా అభివృద్ధి చెందమే కాకుండా తమ సేవలను రాజమంత్రి, కాకినాడ పరిసర ప్రాంతాలవారికి సేవలు అందించడానికిశాటిలైట్‌శాఖలను కూడా ప్రారంభించిందని, ఆదివారం మఠం వీధిలో అత్యున్నతమైన సంతాన సాఫల్య కేంద్రంను నూతనంగా ప్రారంభించినట్లు డా.కె.చంద్రారెడ్డి డైరెక్టర్ ప్రకటించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిప్యూటీ మేయర్, విజయగరం మున్సిల్‌కార్పొరేషన్ డా.బివి.రవిచంద్ర, డా.సన్యాసమ్మ డిజిఒ, డా.ఎం.సుధాకుమారి గైనకాలజీ డా.ఐ.విద్యావతిడా.ఎం.పద్మకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిరా ్వహకులు డా.కె.చంద్రరెడ్డి డైరెక్టర్ తక్కువ ధరలకే లండన్‌స్థాయి వైద్య చికిత్సలు అందిస్తునమన్నారు. సంస్థ స్థాపించిన అనతికాలంలోనే సంతానం లేని అనేక జంటలకు అత్యాధునిక ప్రపంచశ్రేణి చికిత్సలను అందించి సహకరించేస్థాయికి ఎదిగామని వివరించారు. అన్ని వయోవర్గాల జంటలకువిస్తృతశ్రేణిలో మా క్లినిక్‌లో అత్యున్నతప్రమాణాలతో అధ్భుతమైన వైజ్ఞానికత, వైద్యసదుపాయాలు పనిలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయన్నారు. ఎపిలోప్రప్రథమంగా అత్యాధునిక ఐబిఎఫ్ సౌకర్యం కలిగింది. ఐవిఎఫ్ సెంటర్ యుకె వాని నాణ్యతా నియంత్రణ మద్దతు మా కేంద్రం కలిగి ఉందన్నారు. చికిత్స ప్రక్రియ పూర్తయ్యేవరకు మీ సంరక్షణకోసం స్నేహపూర్వకమైన నర్సులసేవలు నేరుగా నర్సింగ్ సంప్రదించే నెంబర్‌తో అందుబాటులో ఉంటాయన్నారు. సంతాన లేమితో భాధపడేజంటలకు కన్సల్టేషన్ పునరావృత అబార్షన్‌ల, జెనెటిక పరిశోధనలు, కౌన్సిలింగ్, ఐయుఐ/ఐవిఎఫ్‌కోసం స్టిములేషన్ చికిత్స, స్కాన్స్, సెమన్ విశ్లేషణ బ్లడ్ అండ్ హార్మోను పరీక్షలు వంటి సదుపాయాలు , సేవలు అందుబాటులో అత్యంత పారదర్శకంగా నీతివంతంగా చికిత్సలకు హామి ఇస్తున్నామన్నారు. జెనెటిక్స్ సంబంధిత, అన్ని రకాల సంతాన సాఫల్యతకు అవసరమైన ఆధునిక చికిత్సలు అందుబాటులోఉన్నాయన్నారు. నాణ్యత నియంత్రణకోసం యుకె బృందంతో అనుబంధం కలిగిన ప్రత్యేక కేంద్రం లండన్ ఐవిఎఫ్. జన్యుసంబంధిత సంతాన ఉత్పత్తి విశ్లేషణ ఆధారంగా ప్రత్యేక చికిత్సల కోసం లండన్ ఐవిఎఫ్, జెనెటిక్ హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందని తెలియచేయడానికి సంతోషిస్తున్నామన్నారు.

# గృహస్థాశ్రమ వైభవం ఎంతో విశేషమైనది

## బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

జగదాంబ, మే14, ప్రభాతవార్త




గృహస్థాశ్రమ వైభవం ఎంతో విశేషమైనదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో ధర్మవర్ధిని ట్రస్ట్ ఆధ్వర్యంలోగృహస్థా శ్రమ వైభవం అనే అంశంపై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుతో ప్రవచనాలుప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నగరవాసులను ఉద్దేశించి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రసంగిస్తూ గృహస్థాశ్రమ వైభవం ఎంతో విశేషమైనదని, గృహస్థాశ్రమంలో ఉండే ధర్మాలను పాటించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. వివాహమంటే సంసారంకోసం కాదని, భార్యాభర్తల అన్యోన్నతకు ఆదర్శానికి చిహ్నామన్నారు. భార్య, భర్త కలిసి జీవితకాలం ఆనందంగా జీవించినప్పుడే ఆ దాంపత్యానికి సార్థకత చేకూరుతుందన్నారు. ఇరుపక్షాల వారిని వారి పెద్దలని గౌరవిస్తూ జీవించాలని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని పూర్వ తిరుమలతిరుపతి దేవస్థానముల కార్యనిర్వాహణాధికారి ఎల్వీసుబ్రహ్మణ్యం జ్యోతి వెలగించి ప్రారంభించగా సిఎంఆర్ గ్రూప్స్ అధినేత మావూరి వెంకటరమణ పూర్వ దేవాదాశాఖ కమిషనర్ పంచమర్తి అనూరాధ చెరువురామకోటయ్య , ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ధర్మవధినిట్రస్టుసభుయలు, చాగంటిసత్సంగ సభ్యులు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం ,మంగళవారం కూడా పై అంశంపై ప్రవచనాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



అనకాపల్లి ,మే14, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేలు ్ప ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వేంచేసిన శ్రీ నూకాంబిక అమ్మవారి ఆదివాసం అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లుచేసారు. బాలింతలకు ఆలయం వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ఒక గది తయారు చేసారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ బండారుప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీఅభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

అనకాపల్లి ,మే14, ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణ శ్రీనాగదుర్గమ్మ ఆలయం వద్ద కొలువైన శ్రీఅభయాంజనేయస్వామి జయంతి సందర్భంగా ఆదివాం స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణస్వామి ప్రత్యేక పూజలు ,భారీ అన్నసమారాధన ప్రారంభించిన మార్కెట్‌కమిటి చైర్మన్ పలకా యశోదకవి హనుమాన్ యజ్ఞం పాల్గొన్న చైర్మన్ దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుద్ధనాగేశ్వరరావు, సెక్రటరీ పొలమరశెట్టి కాళిదాసు, కోశాధికారిదాడి పరదేశినాయుడు, కొలగార్లసంఘం గుమస్తాల సంఘం, కార్మికుల సంఘం శ్రీకనకదుర్గమ్మ కమిటి .ఎన్టీఆర్ బెల్లం మార్కెట్.

# సామాజిక భవనం ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు జగన్నాథపురంలో పదమూడు లక్షల నలభై ఐదు వేలు రూపాయల వ్యయంతో వైజాగ్ సౌండ్‌స లైటింగ్ డెకరేటర్స్ అసోసియేషన్ వారి కోసం నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు మౌలిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగాసామాజిక నూతన భవనాలను నిర్మిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు కార్పొరేటర్లు ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు కె అనిల్ కుమార్‌రాజు, ఈఈ శ్రీనివాసరావు, ఏఈ రమణమ్మసీనియర్ నాయకులు గంగా మహేష్, హబీబ్, మహదస్య గోపి, కె చిన్నా, దాడి శ్రీను, కాళీ ప్రసాద్, వైజాగ్ సౌండ్‌స లైటింగ్ డెకరేటర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఐదు తరాల తల్లులు

## -అమ్మ రుణం ఎన్ని జన్మలెతితనా తీరనిది -సృష్టిలో అపురూపమైనది అమ్మ

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

పొత్తిళ్ళలో పసికందుని చూసి ఏ తల్లయినా ప్రసవవేదన మరిచిపోయేది అమ్మ. అమ్మ గురించి ఎంత చెప్పినా చాలా తక్కువే అంటారు. అమ్మ రుణం ఎన్ని జన్మలెత్తిన తీరనిదని చెప్తుంటారు. సృష్టిలో అపురూపమైనది అమ్మేనని అటువంటి అమ్మని నేడు చాలామంది విస్మరిస్తున్న సందర్భాలు చూస్తుంటాము. తన రక్తాన్ని ధారబోసి నవ మాసాలు మోసి కనిపెంచిన తల్లిని ఎప్పుడు మరవరాదు. విశాఖలోని ఐదు తరాలకు చెందిన తల్లులు వుండటం చాలా ఆనందించాల్సి ఉంది. భగవంతుడు వారి కుటుంబాలకు దేవుడు ఇటువంటి అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం.ఆ నాలుగు తరాల కుటుంబాల తల్లులు మొదటి మహిళ పాలూరి విజయలక్ష్మికి 81వ సంవత్సరాలు, రెండోతరం మహిళ మండవల్లి రామలక్ష్మి, మూడవ తరం తీగల సుచిత్ర, నాలువ తరం కొంజేటి లికిత, ఐదవ తరం కొంజేటి స్లోకా.మాతృదినోత్సవం సందర్భంగా వారంతా వారి వారి అభిప్రాయాలను పలువురితో పంచుకున్నారు.

# పర్యావరణ అనుకూల సాగరతీరంగా రుషికొండ

## -ఏపీ నుంచి బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

పర్యావరణ అనుకూల సాగరతీరంగా రుషికొండ బీచ్ అత్యంత అరుదైన గుర్తింపు పొందిందని ప్రముఖ డెనా ్మర్క్ పర్యావరణ అధ్యన సంస్థ రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు అందించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు సుమారు 33అంశాల్ని పరిగణనలోకి తీసుకొని డెన్మార్క్ పర్యావరణ అధ్యయన సంస్థ స్వచ్ఛమైన బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ అందిస్తున్నదని అన్నారు. భారతదేశంలో 12 బీచ్‌లకు అరుదైన గుర్తింపు లభించగా ఏపీ నుంచి ఆ గుర్తింపు పొందిన ఒకే బీచ్ రుషికొండ అని అన్నారు. రుషికొండ బీచ్‌కు డెనా ్మర్క్‌సంస్థ మూడుసార్లు బ్లూ ఫ్లాగ్ రెన్యువల్ చేసిందని అన్నారు. స్వయం ఉపాధితో అక్కచెల్లెమ్మలకు ఆర్థిక స్వాతంత్ర్యంస్వయం ఉపాధితో అక్కచెల్లెమ్మలకు ఆత్మ గౌరవం పెరిగిందని ఆర్థిక స్వాతంత్ర్యం లభించిందని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రభుత్వ ప్రోత్సహంతో వారి తలరాతలు మారాయని అన్నారు. చేయూత ఆసరా పథకాలతో పేద మహిళల జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్రంలో సుమారు 7.76లక్షల మంది మహిళలు సొంత కాళ్లపై నిలదొక్కుకున్నారని అన్నారు. నగరాలు పట్టణాల్లో మహిళలు చిరువ్యాపారాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.

**2004, మే 14వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మరిచిపోని రోజు:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో 2004 మే 14 మరిచిపోలేని రోజని, పదేళ్ల టీడీపీ పాలనకు చరమగీతం పాడి, ఇదే రోజు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన రైతులకు ఉచిత విద్యుత్ అందించే ఫైలుపై తొలి సంతకం చేశారని ఆయన గుర్తుచేశారు.

# బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో మాతృదినోత్సవ వేడుకలు

## నగర మేయర్ గొలగాని

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

బ్రహ్మకుమారీస్ సంస్థ రైల్వే న్యూ కాలనీ విశాఖపట్నం వారి రాజయోగిని బి కె శశికళ ఆధ్వర్యంలో భారతదేశంలో మనలోని చెడు నాశనం చేయడానికి, పిల్లలందరికీ స్వచ్ఛమైన ఆధ్యాత్మిక ప్రేమను వ్యాప్తి చేయడానికి శక్తిని ఆరాధిస్తాము. మనం ఆది శక్తి పారాశక్తి భారత్ మాతా, వందే మాతరం అనే నినాదాలనుకూడా ఉపయోగిస్తాము అని మనం అదే విధంగా మనలోని చెడును నాశనం చేయాలి. మనమే శక్తివంతమైన శక్తులము ప్రపంచ పరివర్తన, నవ నిర్మాణం కోసం భగవంతుని చేత ఎన్నుకున్న స్త్రీలము, మాతలు ఈసందర్భంగా మాతృదినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బిడ్డపుట్టినప్పటి నుంచి, నడవడం (శారీరకంగా) నేర్చుకోవడం నుంచి (సామాజికంగా) తన కాళ్లపై నిలబడే వరకు తల్లి పాత్ర చాలా ముఖ్యమైనది తల్లిపాత్ర చాలా బాధ్యతగా ఉంటుంది అన్ని పాపాలు గంగా నదిలో కడుగుతాయని అంటారు. కానీ తల్లిదండ్రుల ఆశీర్వాదం వల్ల అన్ని పాపాలు తొలగిపోతాయని నేను నమ్ముతున్నాను. నేను కూడా అలాచేస్తాను అని సందేశం అందించారు.

# మృతదేహం కోసం 50 రోజులుగా ఎదురు చూపు

**- తల్లడిల్లుతున్న వృద్ధ దంపతులు - కనికరించమంటూ వేడుకుంటున్న భార్య, కుమార్తెలు**

**- మానవత్వంతో కనికరించమంటూ వేడుకోలు**

గోపాలపట్నం, మే 14, ప్రభాతవార్త

చేతికి అంది వచ్చిన కొడుకు అందని లోకాలకు చేరిపోయాడన్న వార్త వారి గుండెలను పిండేసింది... ఊరు కాని ఊరిలో దేశం కాని దేశంలో విగతజీవుడిగా మారాడన్న విషయం తెలుసుకున్న వారు ఏడ్చి ఏడ్చి అలసి పోయారు... ముసలి వయస్సులో అండగా వుంటాడని గంపెడాశతో బతుకునీడుస్తున్న ఆ దంపతులు దుఖాన్ని దిగమింగుకుంటూ కాలం గడుపుతున్నారు. జీవితమంతా తోడుంటాడని ఆశ పడి ఏడడుగులు నడిచిన ఆమె ఇప్పుడు అగమ్యగోచరమయిన పరిస్థితులలో అల్లాడుతుంది. ఎదిగి వస్తున్న ఇద్దరు కుమార్తెలను ఎలా సాకాలో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. కనీసం భర్త చివరి చూపుల కోసం ఆమె, తండ్రిని కడసారి చూసుకుందామనుకుంటున్న కుమార్తెల మనో వేదన అరణ్య రోదనగా మిగిలిపోతోంది. పిడుగు మీద పడ్డట్టు ఇప్పుడు వారిని మరో సమస్య వేధిస్తోంది. 50 రోజులుగా మృతదేహం కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. మానవత్వంతో తమకు సాయం చేసి తమ కుమారుడి మృతదేహాన్ని భారత్‌కు రప్పించాలని కనిపించిన వారిని వేడుకుంటున్నారు. హృదవిదారకమైన ఈ సంఘటన వివరాలిలా వున్నాయి. స్థానిక లక్ష్మీనగర్‌కు చెందిన మాణిక్యం ఎల్లయ్య, వరలక్ష్మి దంపతుల రెండవ కుమారుడు గత డిసెంబరు 8న విద్యాసాగర్ రెడ్డి(40) పొట్ట కూటి కోసం రియాద్ దేశానికి వలస వెళ్ళాడు. 2008 సంవత్సరంలో రెడ్డి తుంగ్లాంకు చెందిన వనితతో విద్యాసాగర్‌కు వివాహం జరిగింది. వీరికి రోషిత(12), దేవయాని(11) కుమార్తెలు. కాగా గత మార్చి 23న అనుమానాస్పద స్థితిలో విద్యాసాగర్ మృతిచెందినట్టుగా కుటుంబీకులకు సమాచారం అందింది. దీంతో హతాశులయిన వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యాసాగర్ మృతికి కారణాలు తెలియనప్పటికి కడసారి చూపుల కోసం కళ్ళు కాయలు కాచేలా వేచి చూస్తున్నారు. పేద కుటుంబమైన వారికి పరపతి కూడా లేకపోవడంతో గత 50 రోజులుగా పార్థివ దేహం వస్తుందేమోనని ఎదురుచూస్తున్నారు. కలెక్టరు, పోలీసు కమీషనరుకు ఈ విషయమై విన్నవించుకున్నా లాభం లేకపోయిందని వాపోతున్నారు. కడసారి చూపులకు భాగ్యం కలిగించేలా రాజకీయ నేతలు గాని అధికారులు గాని చొరవ చూపి పుణ్యం కట్టుకోమని వారు రెండు చేతులు ఎత్తి ప్రాధేయపడుతున్నారు.

# కన్నుల వైభవంగా అభయాంజనేయస్వామి జయంతి

## తరలివచ్చిన భక్తులు... భారీ అన్నసమారాధన

నక్కపల్లి, మే 14, ప్రభాతవార్త



అభయాంజనేయస్వామి జయంతోత్సవాలను హనుమాన్ సేవ సమితి ఆదివారం కన్నుల వైభవంగా నిర్వహించారు. నక్కపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఆలయం వద్ద స్వామి జయంతోత్సవాలను పురస్కరించుకుని భారీ ఏర్పాట్లు చేయగా ఉదయం నుంచే చుట్టు ప్రక్కల గ్రామాలనుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు చేశారు. ఈ జయంతోత్సవాలు సందర్భంగా పట్టణానికి చెందిన కొన్ని కుటుంబాలు హోమాలు, పూజా కార్యక్రమంలో కూర్చొని మొక్కు బడులుచెల్లించారు. స్వామి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పూజారులు పండ్లు, శ్రీపాద ప్రణవేలు అభిషేకాలను నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పండితులు స్వామివారికి



పంచామృత సేవ, సింధూర పూజతో పలు కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు నామస్మరణతో ఆలయమంతా మారు మ్రోగింది. ఈ జయంతోత్సవాలను పురస్కరించుకుని స్థానిక సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపం ఆవరణలో వేలాదిమందికి ఏర్పాటు చేసి అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లపట్ల భక్తుఉల సంతోషం వ్యక్తం చేయగా పట్టణానికి చెందని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# గిరిజన ఐటిఐ విద్యార్థి అదృశ్యం

## పది రోజులుగా కనిపించకపోవడంతో ఆందోళనలో తల్లిదండ్రులు

గూడెంకొత్తవీధి/కొయ్యూరు, మే 14, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కినపర్తి గ్రామానికి చెందిన పొట్టిగా కళ్యాణ్, నాగమణి దంపతుల కుమారుడు పొట్టిగా ప్రవీణ్ కుమార్ చింతపల్లి మండలంలోని పెంటపాడులో ఆర్ఐటిఐ కళాశాలలో ట్విట్టర్ గ్రేడ్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. గత పది రోజుల క్రితం దారకొండ ప్రాంతంలో బంధువుల ఇంటికి వెళ్ళొస్తానని తల్లితండ్రులకు చెప్పి వెళ్ళాడు. పది రోజులు గడిచినప్పటికీ కళాశాలలో గాని స్వగృహానికి గాని ఇప్పటిదాకా చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో కళాశాల యాజమాన్యానికి సంప్రదించారు అయితే యాజమాన్యం కాలేజీకి రాలేదని చెప్పడంతో తల్లిదండ్రులు నిరాశకు గురవుతున్నారు. చేతికందొచ్చిన కొడుకు ఎక్కడున్నాడో తెలియక కన్నీరు మున్నిరవుతున్నారు. ఈ విషయమై సంబంధిత ఐటిఐ కళాశాల అధ్యాపకులను సంప్రదించగా కళాశాలకు క్రమంగా వచ్చేవాడు కాదని ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ఉండేవాడని చెప్పారు. విద్యార్థి ప్రవర్తనపై పలుమార్లు తమ తల్లిదండ్రులకు సంప్రదించి హాస్టల్లో ఉండమని చెప్పినప్పటికీ హాస్టల్లో ఉండేవాడు కాదని ఇప్పుడు ఆ విద్యార్థి అదృశ్యమవడం బాధాకరమని అన్నారు. అనేక రకాల వసతులతో విద్యను అందిస్తున్నప్పటికీ భవిష్యత్తు బాగు కోసం విద్యాబుద్ధులు నేర్చుకోవలసిన విద్యార్థులు వాహనాల మీద మక్కువతో రోడ్లపై తిరుగుతూ తల్లిదండ్రుల మాట వినకుండా ఇష్టానుసారంగా తిరుగుతూ తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి ఆచూకీ తెలిస్తే 6301159061, 8985082721 నెంబర్లను సంప్రదించి సమాచారం అందించాలని కోరారు.

## అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం

# రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా బైనపల్లి పోతురాజు మాస్టరు ఎన్నిక

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను : మాస్టారు

గూడెంకొత్తవీధి, మే 14, ప్రభాతవార్త



అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా బైనపల్లి పోతురాజు మాస్టర్ ఎన్నిక కాబడ్డారు. ఆదివారం విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో డిఐజి ఎస్.వెంకటేశ్వరరావు చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు. గూడెంకొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ లింగవరం గ్రామానికి చెందిన బైనపల్లి పోతురాజు మాస్టారు గిరిజన సమస్యలపై, గిరిజన ఉద్యోగుల సమస్యలపై ప్రజా సంఘాలతో కలిసి సమస్యల పరిష్కారానికి అనేక ప్రయత్నాలు చేశారు. బైనపల్లి పోతురాజు మాస్టారు అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనేక మంది ఉద్యోగులకు, గిరిజనులకు సుపరిచితుడు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా బైనపల్లి పోతురాజు మాస్టారు ఎన్నిక కావటం అభినందనీయమని పలువురు ఉద్యోగులు, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పోతురాజు మాస్టారు గిరిజన ఉద్యోగుల సమస్యల పట్ల, గిరిజనుల సమస్యల పట్ల సమస్యల పరిష్కారానికి సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

# చోడవరంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



చోడవరం, మే14, ప్రభాతవార్త

చోడవరంలో ఆదివారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేపా వారి వీధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు సింధూరచిన బూరెల అర్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వాసవి వనితా క్లబ్ అధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనేక మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే చోడవరం అర్‌టిసి కాంప్లెక్స్ వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కూడా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు మండలంలో గల వివిధ గ్రామాలలో కూడా హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

# అంగరంగవైభవంగా తాడిపెద్దు అచ్చు...

## తరలివచ్చిన భక్తులు -తప్పెడగుళ్లు, కోలాటాలతో సంబరం



నక్కపల్లి, మే 1 4, ప్రభాతవార్త

ప్రసిద్ధి చెందిన మండలంలోని బుచ్చిరాజుపేట తాడిపెదుద అచ్చు కార్యక్రమాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందురోజు నుంచే గ్రామంలో తాడిపెద్దును ముస్తాబు చేసి ఊరేగింపు నిర్వహించారు. ఈ తాడిపెద్దు అచ్చు కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున విద్యుత్ అలంకరణలు ఏర్పాటుతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరైన తాడిపెద్దుకు నమస్కరించి ఈ ఏడాదంతా గ్రామానికి శుభం కలగాలంటూ ప్రత్యేక పూజలు చేశారు. గోవింద... గోవిందా... అంటూ దేవుని నామంను స్మరిస్తుండగా గ్రామమంతా మారుమ్రోగింది. ఈ సందర్భంగా కోలాటాలు, తప్పెడుగాళ్లతో గ్రామమంతా సందడి వాతావరణం నెలకొంది. సర్పంచ్ కాళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్.నర్సాపురం, సీతారామం రామగిరి, అర్జపురం, జానకయ్యపేట, డిఎల్ పురం గ్రామాలనుంచి వచ్చిన తప్పెడు గుళ్ల భక్తులను పులకింప జేశాయి. ఈ తప్పెడ గుళ్ల కార్యక్రమాఇనకి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి పలు రాజకీయ పార్టీ ప్రముఖులు, కేశవరావు, వై.సత్తిబాబు, దేముళ్లు, లోవరాజు, సత్తిబాబు, అప్పారావు, వై.గోవిందు, వై.సత్యనారాయణ. కె.అప్పారావు, సురేష్, కాసులు, నగేష్, జి.సత్తిబాబు, ఎం.దార్జీ, ఎం.ప్రసాదు, కె.అప్పారావు, ఎతిమాని, శ్రీను, గోవిందు, ప్రసాదు, జి.శ్రీను, కె.బాబ్జీ, రమణ, జి.శ్రీను, కె. నర్సింహమూర్తి, కె.నూకరాజు, వై.నర్సింహమూర్తి, నానాజీలు దర్శించుకున్నారు. తప్పెడ గుళ్ల గురువులను సర్పంచ్ కాళ్ల శ్రీను ఘనంగా సత్కరించారు.



# ఘనంగా వేంపాడులో హనుమాన్ జయంతోత్సవాలు



నక్కపల్లి, మే 14, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో ఆదివారం అభయాంజేయ స్వామి జయంతోత్సవాలు సంరద్భంగా పెద్ద ఎత్తున హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ జయంతోత్సవాలు సందర్భంగా ఆలయ అవరణంతా కన్నుల వైభవంగా పూలతో అలంకరించారు. ఆలయంలో అయినంపూడి సురేష్ వర్మ దంపతులతోపాటు మరో కుటుంబం ప్రధాన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి అభిషేకాలు చేశారు. ఆలయ ఆవరణలో చుట్టు ప్రక్కలో గ్రామాల నుంచి వచ్చిన వారికి అన్నసమారాధన నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలో ఈ జయంతోత్సవాలు వైభవంగా నిర్వహించారు.

# బీజేపీ జాతీయ నేతను కలిసిన తోట



నక్కపల్లి, మే 14, ప్రభాతవార్త

బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌నుబీజేపీ రాష్ట్ర పార్టీ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ శనివారం రాత్రి రాజమండ్రిలో ఒక కార్యక్రమంలో కలిశారు. ఆ సందర్భంగా రాష్ట్రానికి వచ్చిన లక్ష్మణ్‌ను తోట సత్కరించి రాష్ట్రానికి సంబంధిన రాజకీయ విషయాలపై చర్చించారు. నగేష్‌లాంటి నాయకుడు బీజేఈపకి అవసరమని, మీకు పార్టీ న్యాయం చేస్తారని రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని లక్ష్మణ్ సూచించారు. నగేష్‌తో పాటు కృష్ణంరాజు, పలు అభిమానులు ఉన్నారు.





## మోదమాంబ కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలు

మాడుగుల, మే 14, ప్రభాతవార్త

మాడుగుల మోదమాంబ కాలనీలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సింధూర అర్చన చేపట్టారు. కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సాయి శతరుద్రియంలో పాల్గొన్న పైలా

మాడుగుల, మే 14, ప్రభాతవార్త



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జన్మదిన ఉత్సవాలలో భాగంగా కె.కోటపాడు మండలం కింతాడ పంచాయితీ కూండ్రపు వానిపాలెంలో గల శ్రీరామసిద్ధిసాయి మందిరంలో ఆదివారం నిర్వహించిన నమామి సాయి శతరుద్రీయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పూజా కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి భజన మండలి సభ్యులు, కసిరెడ్డి అప్పలనాయుడు, కన్నూరు సూర్యనారాయణ, బండారు నరసింహ నాయుడు, విశ్రాంత ఉపాధ్యాయులు కన్నూరు అప్పలనాయుడు, బండారు అక్కునాయుడు, వెలగల పైడం నాయుడు, సాయిబాబా భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మాడుగుల, మే 14, ప్రభాతవార్త

శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మాడుగులతో పాటు మండలములో గల అనే గ్రామాల్లో ఈ వేడుకలు నిర్వహించారు. సుమారుగా అన్ని గ్రామాలలో కూడా హనుమాన్ దేవాలయాలు నిర్మించారు. ఆయచోట్ల జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. దానిలో భాగంగా మాడుగుల గాంధీ పార్క్ వద్ద వేంచేసియున్న శ్రీ విజయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కూడా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు సింధూర అర్చన వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఇదే సమయంలో గాజువాక మారుతి భక్తి రంజని బృందంచే 108 సార్లు నిర్వహించిన హనుమాన్ చాలీసా సంకీర్తన కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సమయంలో భక్తులు తమలపాకులపై సింధూరం నువ్వుల నూనెతో కూడిన మిశ్రమంతో శ్రీరామ అని రాసి స్వామివారి పాదాలు వద్ద నివేదించి స్వామి వారిపై వారికున్న భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వాహక ప్రతినిధి నాగోజి శ్రీనివాసరావు అధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సాయంత్రం శ్రీ మోదమాంబ బృందంచే కోలాటం ప్రదర్శన, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.. అలాగే మాడుగుల జగ్గన్న చావిడి, అర్బన్ కాలనీ, మోదమాంబ కాలనీలలో కూడా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలో ఎం.కోడూరు, కాశీపురం, సురవరం, జంపేన, గాదిరాయి, ఒమ్మలి, కింతలి, జేడీపేట, ఎం కోటపాడు, కే జే పురం, ముకుందపురం, వీరవిల్లి, వద్దాది గ్రామంలో హనుమాన్ వేడుకలు నిర్వహించుకున్నారు.

## బీజేపీ నాయకుడు సత్యప్రసాద్ మృతి



మాడుగుల, మే 14, ప్రభాతవార్త

బి.జె.పి. మాడుగుల అసెంబ్లీ కన్వీనర్గా, జిల్లా అధ్యక్షుడుగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేసిన న్యాయవాది ఎస్వి సత్యప్రసాద్ మృతి చెందారు. అనారోగ్య కారణాలతో ఆదివారం మధ్యాహ్నం ఆయన విశాఖలో మృతి చెందినట్లు స్థానిక పార్టీ నాయకులు తెలిపారు. మాడుగులలో గగన్ విహార్ అనే కళ్యాణ మండపాన్ని నిర్మించి దాని ద్వారా మన సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. వృత్తి రీత్యా న్యాయవాది అయినప్పటికీ మాడుగులతో ఉన్న అనుబంధంతో ఇక్కడి నుంచి బిజెపి కార్య కలాపాలు నిర్వహించే వారు. మాడుగుల అసెంబ్లీ కన్వీనర్గా, విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పార్టీకి ఎన్నో సేవలందించారు. స్థానిక బిజెపి నాయకులు పుట్ట గంగయ్య దంగేటి సూర్యారావు వంటి ప్రముఖుల సహచర్యం ప్రోత్సాహంతో ముందుకు సాగేవారు. అలాగే విశాఖ గ్రామీణ బ్యాంకు డైరెక్టర్గా ఆయన అనేక సేవలు అందించారు. ఆయనకున్న పరిచయాలతో ఎంపీ రాజ్యసభ సభ్యుల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేవారు, నియోజకవర్గంలో పలుచోట్ల అనేక గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్, సిమెంట్ రోడ్స్, రైతులకు పొలాల్లో బోర్లు. తీయంచారు, మాడుగుల గ్రామంలో గగనవిహార్ ప్రసాద్గా అందరికి సుపరిచితులు. అయితే ఇటీవల గత కొంత కాలం నుంచి ఆయన విశాఖలోని ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అనారోగ్యంతో ఆయన మృతి చెందడం పార్టీకి తీరనీ లోటనీ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు పుట్ట గంగయ్య, మాజీ సర్పంచ్ డి.సూర్యారావు, వద్దాది వరలక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండ సునీత, పార్టీ నాయకులు పుట్టా రాంబాబు, జి.జగన్నాధరావు, పుండూరు రాజు, ఎస్.గంగాధర్, ఎస్.వెంకట రాజు, పి.నానాజీ, పి.అప్పారావు, ఎం.వాసు, కోసూరు అప్పారావు, న్యాయవాది ఎస్.ప్రసాదరావు, సాలాపు వీరు నాయుడు తదితర పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు సత్య ప్రసాద్ మృతికి సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల కలయిక

### రజతోత్సవ వేడుకలు నిర్వహించిన విద్యార్థులు



గొలుగొండ, మే 14, ప్రభాతవార్త

జోగంపేటలో 1997-98 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 25సం.ల తరువాత జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం కలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాష్ మాస్టారు, సింగంపల్లి అప్పలరాజు మాస్టారు హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రకాష్ మాస్టారు మాట్లాడుతూ జోగంపేట పాఠశాలతో విద్యార్థులతో ఎంతో విడదీయరాని అనుబంధం ఉంది అని ఈ సందర్భంగా విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందని తెలియచేశారు. అనంతరం ఉపాధ్యాయులను దుశ్శాలువాతో సత్కరించి మెమొంటోలను అందచేశారు. అనంతరం విద్యార్థులు అప్పటి టీవీ గుర్తులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పండా శ్రీను, గాదె హేము, గాదె శివ కృష్ణ, కక్కిరాల నాగేశ్వరరావు, బైపురెడ్డి సురేష్, రాయపురెడ్డి శివ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జన్మదినోత్సవం

యలమంచిలి, మే 14, ప్రభాతవార్త



హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆదివారం యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోను గ్రామీణ మండలాల్లో హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అధిక సంఖ్యలో హనుమాన్ దర్శించుకుని ఆంజనేయ స్వామికి ఇష్టమైన తమలపాకులు సింధూరం అప్పాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల హనుమాన్ ఆలయం దగ్గర సన్యాసమ్మ చెరువు వద్ద గల హనుమాన్ దేవాలయం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. యలమంచిలి మండలం పరిధిలో పోతిరెడ్డి పాలెం జంక్షన్లో హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కొలుకులూరి విజయబాబు ఆంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొన్ని దేవాలయాలు వద్ద హనుమాన్ శోభాయాత్రలతో నిర్వహించారు. యలమంచిలి మున్సిపాలిటీ కొత్తపాలెం గ్రామంలో ధార్మిక సమితి వారి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం పుస్తకాలను భక్తులకు పంపిణీ చేశారు. పట్టణంలోని పంట కాలవ సమీపంలో గల పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## మద్ది గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబు



పద్మనాభం, మే 14, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామ జంక్షన్లో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భక్తులకు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబుతో పాటు జిటుక బట్టి యుజమానులు కె.పైడ్రాజు బి.అప్పలనాయుడు గ్రామ పంచాయితీ వార్డు మెంబర్ తాలాడ శ్రీను కృష్ణారావు మాజీ సర్పంచ్ సుంకర నారాయణరావు పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొని స్వామి ఆశీస్సులను పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించుట జరిగింది.



## ఘనంగా శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

యలమంచిలి, మే 14, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలోని ములకలాపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొని విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్ గ్రామ సర్పంచ్ అప్పలనాయుడు కొత్తది సర్పంచ్ మగ్రి రాజు ములకలపల్లి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్ష ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

యలమంచిలి, మే 14, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో ఆదివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆరోగ్య రక్ష వైద్యుల ఆధ్వర్యంలో తులసి కళ్యాణ మండపంలో జనరల్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారు 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీనివాస శాస్త్రి డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ లక్ష్మి ఆయుర్వేదిక్, డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ పిఎస్ఆర్ మూర్తి, డాక్టర్ జగన్నాథరావు వైద్య సేవలు అందించగా గ్రామస్తులు దాడి లక్ష్మణరావు, శ్రీనివాసరావు తదితరులు సేవలు అందజేశారు.

## అఖిలభారత గిరిజన ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన యు.వి.గిరి



చింతపల్లి, మే 14, ప్రభాతవార్త

మండలంలోని చౌడుపల్లికి చెందిన ఉగ్గరంగి వెంకటగిరిని విజయవాడలో జరిగిన అఖిలభారత గిరిజన ఉద్యోగులు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సంబంధించి ఉగ్గరంగి వెంకటగిరికి అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు నియామక పత్రాన్ని అందజేశారు. తనను కార్యదర్శిగా నియమించినందుకు, నాయకులకు ధన్యవాదములు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పివి రమణ, రాయలసీమ డిఐజి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షుడు కే.సత్యనారాయణ ఇతర జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా హనుమజ్జయంతి

పీఎం పాలెం, మే 14, ప్రభాతవార్త



చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకుడిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి వారికి పంచామృత సుగంధ జలం, సింధూర జలం, మొదలగు సామగ్రితో అభిషేకం జరిపించడం జరిగింది, అనంతరం చందనంతో ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక అలంకరణ ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరి స్వామి, మూర్తి శర్మ, హరి చరణ్ చేయడం జరిగింది. అనంతరం సింధూరార్చన, నాగవల్లీ ధళార్చన నీరాజన మంత్ర పుష్పం మొదలగు పూజా కార్యక్రమాలు జరిపించిరి. చంద్రంపాలెం వాస్తవ్యులు పిళ్లా తమ్మునాయుడు దంపతులు, శ్రీకాంత్ వర్మ, కళ్యాణి దంపతులు ఆర్థిక సహాయంతో ఆలయంలో తీపి బూంది ప్రసాదం ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. స్వామి వారి అలంకరణకు ద్రవ్యములు అందించిన వారు పిళ్లా సత్యనారాయణ, పిళ్లా రమణ, క్రాంతి కుమార్ తదితరులు అందించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు, ఎస్.ఎన్.మూర్తి, సెక్రటరీ నాగోతి తాతారావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస రమణ సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, బంక వాసు, పిళ్లా సన్యాసిరావు, గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, ముఖ్య సభ్యులు జగుపిల్లి అప్పారావు, పిళ్లా రాము, పిళ్లా వెంకట రమణ, పిళ్లా అప్పన్న, దుక్క అప్పారావు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం పి.ఎం.పాలెం ఆధ్వర్యంలో చైన్నై వాస్తవ్యులు తీడ శ్రీనివాసరావు, సుష్మా దంపతుల ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సేవా సంఘం పెద్దల చైర్మన్ తెడ్లాపు వెంకటేశ్వరరావు, సంఘం అధ్యక్షులు కె.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరం రేంజ్లో మిషన్ లైప్ కార్యక్రమం



మోతుగూడెం/చింతూరు, మే 14, ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవాలని సుక్కుమామిడి డీఆర్వో సత్యనారాయణ రాజు అన్నారు. పర్యావరణ రహిత జీవన శైలి (మిషన్ లైఫ్) కార్యక్రమంలో భాగంగా చింతూరు ఇన్చార్జ్ డీఎఫ్వో సౌజన్య ఆదేశాల మేరకు లక్కవరం అటవీ క్షేత్రాధికారి కొండలరావు పర్యవేక్షణలో లక్కవరం, సుక్కుమామిడి, దబ్బగూడెం సెక్షన్స్ పరిధిలోని సుక్కుమామిడి, లక్కవరం, సిరసనపల్లి, గొడ్లగూడెం, గోపాలపురం, దబ్బగూడెం గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ లైఫ్పై ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని గ్రామాల్లో, తునికాకు కల్లాల వద్ద ప్లాస్టిక్ వినియోగంపై కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఆర్వో మాట్లాడుతూ పర్యావరణ రహిత జీవనశైలిని అలవర్చుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ప్లాస్టిక్ సంచులని వినియోగించకుండా క్లాత్ సంచులను వాడాలని, మట్టిలో కలిసిపోయే పేపర్ని వినియోగించాలని, చెట్లను, అడవులను పరిరక్షించుకోవాలని, మొక్కలను విరిగా నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు బి.సరిత, రాజమ్మ, బసవయ్య, రామదాసు, వెంకట్, సీతయ్య, బేస్ క్యాంపు వాచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుక

### శోభాయాత్రకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

అరకులోయ, మే 14, ప్రభాతవార్త



అంకులోయ పెట్రోల్ బంక్ ఎదురుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ శోభాయాత్రలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా నాలుగు రోడ్ల జంక్షన్ వరకు కొనసాగిన హనుమాన్ శోభాయాత్ర తిరిగి స్వామి వారి దేవాలయం వరకు చేరుకుంది. జైశ్రీరామ్, జై హనుమాన్ అనే నినాదాలతో అరకులోయ ప్రధాన రహదారి మారు మ్రోగింది. హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర శతనామ పూజలు జరగగా, సంకల్పం విఘ్నేశ్వర పూజ మండపారాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. సాయంత్రం లక్ష నామ సింధూర పూజ, సహస్రనామ (1008) నాగావళి పత్ర (తమలపాకుల) పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకను పురస్కరించుకొని స్వామి వారి దేవాలయం వద్ద ఆలయ కమిటీ భారీ అన్న సమారాధన కార్యక్రమంను ఏర్పాట్లను చేసింది. స్వామివారి జయంతి వేడుకలో అరకులోయ భక్తులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ నాయకులు, ప్రతినిధులు, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టలి దాసుబాబు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ, ఉత్సవ కమిటీ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం సరస్వతి నీత్య కళామందిరం, సింహాచలం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడ్డాయని శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## పోలవరం నిర్వాశితులారా.. పోరాటానికి సిద్ధం కండి

### జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్



కూనవరం, మే 14, ప్రభాతవార్త

సిపిఎం మండల కమిటీ సమావేశం మండలంలోని బొజ్జరాయి గూడెం గ్రామంలో కొమరం పెంటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు కోసం తమ జీవితాలను త్యాగం చేసిన నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. నిర్వాసితులకు ఏళ్ల తరబడి సర్వేలు చేస్తూ ఆర్ అండ్ ఆర్ ఇవ్వకుండా మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఇస్తేనే ప్యాకేజీ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తూ ప్రజలను అయోమయ పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సర్వేల ద్వారా కాలయాపన చేయకుండా, కాంటూరు లెక్కలు చెప్పకుండా వరదల వల్ల నష్టపోయిన ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. అలాగే మండలంలోని ప్రతి పంచాయితీలో మంచినీటి సమస్య ఉందని ఆయన అన్నారు. మంచినీటి సమస్య నిర్మూలించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ వేసకాలంలో ఈ సమస్య తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, ఎంపీటీసీలు అమ్మాజీ, జయసుధ, సర్పంచులు బొగ్గా రామారావు, నాగమణి, బొగ్గా సుబ్బయ్య, వెంకమ్మ, ఆవుల ఉపేంద్ర, ఆవుల మురళి, కర్నాటి శ్రీనివాసరావు, నానుపల్లి వెంకటేశ్వరరావు, మడకం పొద్దయ్య, జోడే రాజు, పాయం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక విజయం పట్ల కాంగ్రెస్ పార్టీ సంబరాలు

కూనవరం, మే 14, ప్రభాతవార్త



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కూనవరం మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమంతుల వెంకటరమణ మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో రాహుల్ గాంధీ సునామి ప్రారంభమైందని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలవడం భవిష్యత్తు ఎన్నికలకు సంకేతం అన్నారు. దేశంలో జరగబోయే ఎన్నికల్లో ప్రతీ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నందికొండ శ్రీనివాసరావు, బండారు నరసింహారావు, బత్తుల నరసింహమూర్తి, శ్రీమంతుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా భారతి ఆవిర్భావ దినోత్సవం



చోడవరం, మే 14, ప్రభాతవార్త

స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రేమ సమాజం ప్రసాద్ రాజు అధ్యక్షతన క్రీడా భారతి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో అంతరించి పోతున్న క్రీడలను బాలబాలికలకు అందించి వారిన ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా జీవించే విధంగా ఉంచడమే క్రీడాభారతి ధ్యేయమని ప్రేమ సమాజం ప్రసాద్ రాజు తెలియజేశారు. బాలబాలికులకు పరుగులు పందాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. చోడవరం క్రీడా భారత అధ్యక్షుడు పుల్లేటి గణేష్, డిఫెన్స్ అకాడమీ అసిస్టెంట్ కోచ్ మారుతి, నాగమణి, సన్యాసినాయుడు, హేమ, లక్ష్మి పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ

చోడవరం, మే 14, ప్రభాతవార్త



స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వద్ద 27వ రోజు మజ్జిగ వితరణలో భాగంగా స్వామి వారి సేవా బృందం కోన అప్పారావు రొంగలిమంగ గంగావిష్ణు రాజేశ్వరి నల్లపురాజు లక్ష్మీ ఆడిగేర్ల దేవి వెంకటేష్ విజయ మాధవి సేవకుల ఆర్థిక ప్రోత్సాహంతో వృద్ధులకు బాటసారులకు మజ్జిగ వితరణ జరిగింది.



## విద్యార్థులకు చాక్లెట్ల పంపిణీ

చోడవరం, మే 14, ప్రభాతవార్త

చోడవరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పేపర్ రీడింగ్ వేసవి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణకు వస్తున్న విద్యార్థిని టి.అంజని ధరణి పుట్టిన రోజు సందర్భంగా ఆమె చేత మిలిగిన విద్యార్థులకు చాక్లేట్లు పంచి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసి తోటి విద్యార్థుల చేత ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మాతృమూర్తి దినోత్సవం సందర్భంగా తల్లి కోసం చెప్పి ఆమె మీకు జన్మను ఇవ్వటం వలన పుట్టిన రోజు చేరుకుంటున్నారు కాబట్టి ముందుగా తల్లి దీవెనలు తీసుకోవాలని మన కోసం ఆమె అనేక కష్టాలు పడుతున్నారని ఆమెను కూడా మీరు అలాగే చూసుకోవాలని తల్లీ తండ్రి విలువ తెలుకోవాలని వారి మాట వినాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయం అధికారిణి జి.తిరుమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజు



చోడవరం, మే 14, ప్రభాతవార్త

చోడవరం మండలం గజపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి హనుమాన్ జయంతి సందర్భంగా చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే రాయపురాజు పేట, కందిపల్లి, చోడవరంలో తామరచెరువు వీధి, లక్ష్మీదేవి పేట, నౌడు వీధి, వ్యాపార వీధి ఉన్న ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించే స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మచ్చిరాజు, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), ఎంపీటీసీ రూపాదేవి చిన్న, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ మాజీ చైర్మన్ సరగడం రామనాయుడు, తెలుగుదేశం పార్టీ చోడవరం మండల ప్రెసిడెంట్ బొడ్డేడ నాగ గంగాధర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాండ్రంగి పంచాయితీలో ఘనంగా వేణుగోపాలస్వామి ధ్వజస్తంభ సంప్రోక్షణ



పద్మనాభం, మే 14, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో కొలువైయున్న శ్రీ వేణు గోపాలస్వామి దేవాస్థానం నందు ఆదివారం నాడు ఘనంగా ధ్వజస్తంభ సంప్రోక్షణ కార్యక్రమం ఉ.9.16ని.లకు వైభవోపేతంగా అర్చకులు శ్రీరామఆచార్యులు ఈఓ నానాజీ దేవాలయం చైర్మన్ ఆర్.ఎస్.హరీష్ కుమార్ వర్మ, ఆలయ ధర్మకర్తలు దాతలు ఉపాధ్యాయ అప్పలనర్సయ్య (కృష్ణ) డి.వి.వి.ఎన్.రాజు (శ్రీను) సాగి సన్యాసిరాజు రాజసాగి దేముడుబాబు ఆధ్వర్యంలో జరిగినది గ్రామ సర్పంచ్ పల్లి ఝాన్సీ మహేష్ గ్రామం ఎంపీటీసీ సభ్యులు పిన్నింటి రమణ గ్రామపెద్దలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ వేణు గోపాలస్వామిని దర్శించి కొని స్వామి వారి ఆశీషిసులు పొంది తీర్థప్రసాదాలను స్వీకరించి ధ్వజస్తంభ సంప్రోక్షణ ఈ కార్యక్రమంను విజయవంతం చేశారు.

## శ్రీ వీరాంజనేయ స్వామికి మకరతోరణం బహూకరణ



భీమునిపట్నం, మే 14, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి జీవీఎంసీ 2వ వార్డ్ చిల్లపేట రోడ్డు పక్కన ఉన్న ఆలయంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి సందర్భంగా జీరు పేట వాస్తవ్యులు జీరు శ్రీనువాస్ రెడ్డి పద్మ దంపతులు, శ్రీ వీరాంజనేయ స్వామి వారికి సుమారు రూ.25వేలతో కంచు మకరతోరణం స్వామివారికి బహూకరించారు. భక్తులు ఉదయం 6గం.ల నుండి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం శ్రీ శ్రీ శ్రీ వీరంజ నేయస్వామి వారి జయంతి సందర్భంగా సాయంత్రం కీ.శే.సరగడ ఆదిమూర్తిదాసు, చిల్ల సూరిబాబు దాసు బైటో భజన బృందం వారిచే, చిల్లపేట రోడ్డు పక్కన వెలిసిన, శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయం ఆవరణలో గొప్ప బైటో భజన కార్యక్రమం, స్వామివారికి ఆ బృందం వారు ఉచితంగా భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ బృందంలో గాయకులు చిల్ల సూరిబాబు, సరగడం శివజనేయ రెడ్డి, చిల్ల ఎర్రయ్య దాసు, చిల్ల వెంకటరావు, ఉప్పాడ రమణ, చిల్లగోవిందరెడ్డి, ఉప్పాడ నర్సింగరావు, కొయ్య సూరిబాబు, హార్మోనిస్టర్ గోక అప్పన్న, డోలకిస్టర్ రవ్వ అప్పచ్చి తదితర బృందం వారు పాల్గొన్నారు.

# చంద్రన్న పర్యటనకు భారీ ఏర్పాట్లు



శృంగవరపుకోట, మే 14 ప్రభాతవార్త : టీడీపీ జాతీయపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 18వ తేదీన ఎస్.కోటలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్ర మంలో పాల్గొంటున్న నేపథ్యంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ యువనేత గొంపకృష్ణ బారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది. చంద్రన్న పర్యటనను విజయంతం చేసేందుకు గొంపకృష్ణ భారీ ఏర్పాట్లు దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం గత రెండు నెలలు క్రితం విజయనగరంలో జరిగిన చంద్రన్న పర్యటన విజయవంతం అయిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే విజయనగరంలో జరిగిన చంద్రన్న పర్యటనకు గొంపకృష్ణ ఎస్.కోట నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున టీడీపీ శ్రేణులను తరిలించి ఒకరకంగా చంద్రన్న పర్యటనను విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారనే గుసగుసలు ఆ పార్టీ నుంచే అపుడే వినవచ్చాయి. సుమారు 11 వందల ఆటోలు, 40కార్లు, 100కు పైగా మోటారు సైకిళ్ళతో భారీ ర్యాలీతో గొంపకృష్ణ ఎస్.కోట నియోజకవర్గం నుంచి సుమారు 12 వేల మంది టీడీపీ శ్రేణులను చంద్రన్న పర్యటనకు తరలించినట్లు అందరికీ తెలిసిందే. జిల్లా మొత్తం మీద చంద్రన్న పర్యటనలో ఎస్.కోట నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో యువనేత గొంపకృష్ణ టీడీపీ శ్రేణులను తరలించి అప్పుడే పార్టీ నుంచి పలువురు పెద్ద నాయకులు కూడా గొంపకృష్ణను అబినందించినట్లు సమాచారం. అదేవిధంగా ఈ నెల 18న ఎస్.కోటలో చంద్రబాబు పర్యటన నిమిత్తం ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో బారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఎస్.కోట నియోజకవర్గంలో సుమారు 50 వేల మంది టీడీపీ శ్రేణులు చంద్రబాబు పర్యటనలో పాల్గొనే విధంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా ఎస్.కోటలో జరగనున్న చంద్రబాబు పర్యటనతో యువనేత గొంపకృష్ణ తమ సత్తా చాటుకునే విధంగా తనదైనశైలిలో భారీ ఏర్పాట్లుకు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది మరి యువనేత గొంపకృష్ణ ఏ మేరకు భారీ ఏర్పాట్లు చేస్తారో వేచి చూడాల్సి ందే.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాల వేడుకలు

### – వెయ్యి మందికి అన్న సంతర్పణ కార్యక్రమం



గుమ్మలక్ష్మీపురం, మే 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల భద్రగిరి శ్రీ రామలింగేశ్వర దేవాలయ ప్రాంగ ణంలో నిర్మించిన శ్రీ అభయాజనేయ విగ్రహం వద్ద ఆదివారం హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు విగ్రహ దర్మకర్త మద్ది డిల్లేశ్వరరావు దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ పురోహితులు బర్నికల నీలమధు సమక్షంలో ఆంజనేయ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. ఈ పూజలు అనంతరం సుమారు వెయ్యింది భక్తులకు విగ్రహ దర్మకర్త డిల్లేశ్వ రరావు, కుసుమమ్మ దంపతులు స్వచ్ఛందంగా అన్న సంతర్పణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మ తలక్ష్మీపురం, ఎల్విన్‌పేట, లక్కగూడ, లేవిడి, ఎస్.కోటపాడు, ఇరిడి, గుమ్మ తదితర గ్రామాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## రాజన్నదొర డబ్బు మనిషి కాదు

### – వైసిపి నాయకులు




సాలూరు, మే 14 ప్రభాతవార్త : మూడు పర్యాయాలు ఎమ్మె ల్యేగా ఒకసారి మంత్రిగా నియోజక వర్గానికి రాష్ట్రానికి సేవలందిస్తున్న అన్ని వర్గాలలో అన్ని కులాలలో సౌమ్యుడిగా సేవాభావం కలవాడిగా మంచి మనిషిగా పేరుగాంచిన రాజన్నదొర ఈ రోజు చెడ్డవాడు అయ్యాడని అంటే నమ్మటానికి ప్రజలు ఏమైనా అమాయకులు కాదా అని సాలూరు పట్టణ వైసిపి నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక రామాథియేటర్‌లో కన్వీనర్ గిరి, రఘు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దొర అంటూ నిజాయితీతో వెళితే అక్కున చేర్చుకునే మనస్తత్వం కలవాడు మన ఎమ్మెల్యే రాజన్నదొర అంటారే కాని చెడ్డవాడు అని ఎవరినోటా విని ఎరగమన్నారు. అంతేకాకుండా ఈ 20 సంవత్సరాలు ఆయన పరిపాలన వ్యవధిలో ఏ ఒక్కరూ కూడా రాజన్నదొర డబ్బు మనిషి అని కాని లేకపోతే వేరే ప్రబోశాలకు లొంగిన వాడనిగాని నిరూపించగలిగితే మేము రాజకీయం వదలుకుంటాని ఛాలెంజ్ విసిరారు. తెలుగుదేశం నాయకులు వేరే వ్యక్తులని ప్రేరేపించి మా ఎమ్మెల్యే రాజన్నదొర మీదకి ఉసిగొల్పి పైశాచిక ఆనందాన్ని పొందుతునానరని ఆరోపించారు. కౌన్సిలర్లు రాపాక మాధవరావు, గొర్లె వెంకటరమణ, పప్పల లక్ష్మణ, హరి బాలాజీ, మండవిల్లి కామరాజు, గిరి, చిన్నిదొర, సింగారపు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



దత్తిరాజేరు, మే 14 ప్రభాతవార్త : మండలంలోని భక్తులందరూ హనమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోమటి పల్లిలో జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజ చేశారు. పెదమానాపురంలో ఆంజ నేయ స్వామి ఆలయంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. షికారుగంజి, రామచంద్రపురం, గడసాం గ్రామాల్లో ఆంజనేయస్వామికి అర్చకులు భక్తులు గోత్ర నామాలు చదివి పూజలు చేశారు. ఆకుపూజ చేసి భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆంజనేయ స్వామికి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఎళ్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే



లక్కవరపుకోట, మే 14 ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలి అనేది సీఎం జగన్ కోరిక అని, అందుకే రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమ కోసమే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం తామరాపల్లి సచివాలయం కొనమసి వానిపాలెం గ్రామంలో 195వ రోజు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకి వైసీపీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారిని మర్యాదగా పలకరిస్తూ వారి బాగోగులు అడుగుతూ అధికార్ల పని తీరు ఎలా వుంది, సంక్షమ పథకాలు సక్రమంగా అందు తున్నది లేనిది ఆరా తీశారు. అలాగే గడచిన మూడున్నర ఏళ్లుగా వైసీపీ ప్రభుత్వము నవరత్నాల పేరుతో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ది పొందుతున్నది వివరించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు అమలు చేయడం ఒక్క సీఎం జగన్‌కే సాధ్యమన్నారు. సీఎం జగన్‌ను వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, స్టేట్ డైరెక్టర్ దమ్ము రమణ, మండల ఇన్‌ఛార్జి యడ్ల కిషోర్,స్థానిక సర్పంచ్ బండ కృష్ణవేణి,ఎంపిటిసి బొడ్డు గణపతి, సచివాలయం కన్వీనర్లు కారుకొండ నరేష్, నాగులపల్లి రామకృష్ణ,గురు రమణ మాజీ సర్పంచ్ రాపర్తి కృష్ణమూర్తి, మేంటి రాంబాబు, లగుడు ఎర్రి నాయుడు, రేగ రమణ, పిల్లల రమణ, కల్లేపల్లి ముసలి నాయుడు, అప్పలపాత్రుడు, నక్క రాజు, మల్లీవీడు వెంకటేష్, మండలంలో ఉన్న ముఖ్య నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, సచివాలయం గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలుపైన ప్రజలు వినతులు తేవాలి




బొబ్బిలి, మే 14 ప్రభాతవార్త : అవినీతి అక్రమాలపై ప్రజలు ముందుకు రావాలని జిల్లా బీజేపి పార్టీఅధ్యక్షురాలు రెడ్డిపావని, నియో జవర్గ ఇన్‌ఛార్జి మరిశర్ల రామారావు నాయుడు పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక బిజేపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మే 16న బొబ్బిలిలో ప్రజా చార్జిషీట్ అనే కార్యక్రమం నిర్వ హిస్తున్నామని ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీనాయకులు సోమువీర్రాజు ముఖ్యఅతిదిగా పాల్గొంటారన్నారు. వైఎస్ఆర్‌సిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసు కొనడానికి చేస్తున్నామన్నారు.ప్రజాచార్జీషీటుతో ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేయందుకు కృషి చేస్తామన్నారు. పెద్దింటి మనోజ్‌కుమార్, తీగల హరినాద్ ముగడ అనీల్, రఘు, చక్రవర్తి, రెడ్డి శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



శృంగవరపుకోట, మే 14 ప్రభాతవార్త : హనుమాన్ జయంతి వేడుకలు మండలంలోని ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాలు వద్ద భక్తులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బొడ్డవరలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్వయంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్సీ రఘురాజు, సతీమణి వైస్ ఎంపిపి సుధారాజుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు దంతుకురి సాయికుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ మేరకు పలు హనుమాన్ ఆలయాలు వద్ద మధ్యాహ్నం అన్న సమరాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మీద హనుమాన్ జయంతి వేడుకలు మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ఘనంగా జరిగాయి.

## నేడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

రామభద్రపురం, మే 14 ప్రభాతవార్త : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమ వారం స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు మండలంలోని గొల్లపేట గ్రామంలో మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. కాబట్టి ఎంపిపి, జడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతి నిధులు, వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొనాలన్నారు.

## అధినేత నిర్ణయమే మా నిర్ణయం



గరివిడి, మే 14 ప్రభాతవార్త : పార్టీ అధినేత నిర్ణయానికి కట్టుబడి పార్టీ పటిష్టానికి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు తుమ్మగుంట సూరినాయుడు అన్నారు. అధినేత నిర్ణయమే శిరోధార్యంగా పార్టీ కోసం జనసైనికులు, పవన్‌కల్యాణ్ అభి మానులు పని చేయాలని సూచిం చారు. నాదెండ్ల మనోహర్‌పై కొందరు తప్పుడు ట్రోలింగ్‌లకు పాల్పడటంపై తుమ్మగుంట అసహనం వ్యక్తం చేశారు. బేవరపేట బాధితులకు పవన్‌కల్యాణ్ ఆర్థిక చేయూత అందివడం ఆయన ఉన్నత వ్యక్తిత్వాన్ని, దాయార్థహృదయాన్ని నిరూపిస్తుందని చీపురుపల్లి మండల జనసేన నేత విసినిగిరి శ్రీనివాసరావు అన్నారు. కాగా చీపురుపల్లి ఆగ్రహారం భూవివాదం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. సమస్య పరిష్కారానికి జనసేన అధినేత హామీ ఇచ్చారన్నారు.

## భారీగా పిడిఎఫ్ రైస్ పట్టివేత : ఎస్ఐ



సాలూరు, మే 14 ప్రభాతవార్త : సాలూరు పట్టణ బంగారమ్మ కాలనీలో ఎస్కెసెల్వ శ్రీకృష్ణ స్నాక్స్ తయారీ కేంద్రంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే డిపో రైస్ భారీగా డంప్ చేయడంతో పోలీ సులు సమాచారం అందుకుని స్వాధీనపరుచుకున్నారు. ఆదివారం ఉదయం ఎస్.ఐ నారాయణరావు ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సుమారు 600 నుంచి 700 క్వింటాళ్ళ వరకు డిపో రైస్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి పట్టణ ఎమ్మార్వో, సివిఎస్‌డిటి ఈ కేసును అప్పజెప్పడం జరుగుతుందని వారు తరుపరి చర్యలు తీసుకుంటారని అలాగే ఈ ప్యాక్టరీ యజమాని కృష్ణపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక విలేకర్లకు పోలీసులు తెలియజేశారు.

## కథలు చిన్నారుల ఆలోచనలకు పదును



గరివిడి, మే 14 ప్రభాతవార్త : కథలు, గేయాలతో చిన్నారి విద్యార్థుల ఆలోచనలుకి పదును పెడతామని విశ్రాంతి ఉపాధ్యా యులు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తా అన్నారు. విద్యార్థులు మానసిక వికా సానికి దోహదకారిగా నిలిచే వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగ పరుచుకోవాలని ఆయన ఆకాంక్షిం చారు. గరివిడిశాఖ గ్రంథాలయంలో విద్యార్థులు వేసవి ప్రత్యేక శిక్షణా శిబిరంలో పాల్గొన్న గుప్తా విద్యార్థులకు కథలు గేయాలతో పాటు గణితంలో మెళకువలు తెలిపి విద్యార్థుల విజ్ఞాన వికాసానికి పునాది వేశారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారిణి ఎం.ఉషారాణి పాల్గొన్నారు.

### చంద్రబాబు బస ఏర్పాట్లును

## పరిశీలించి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



శృంగవరపుకోట, మే 14 ప్రభాతవార్త : టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 18న ఎస్.కోటలో పర్యటిస్తున్న నేపథ్యంలో రాత్రి చంద్రబాబు బస చేసి ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్ పరిశీలించారు. ఈ మేరకు ఎస్.కోట శివారు శివరామరాజుపేట వెళ్ళే రహదారిలో ఉన్న శిరికి గ్రీన్ సిటీని పరిశీలించారు. గ్రీన్‌సిటీలో ఉన్న ఫెసిలిటీస్, పరిసర ప్రాంతాలు అనుకూలంగా ఉన్నాయో లేదో ఆయన పరిశీలించారు. అలాగే బహిరంగ సభ ప్రాంగణంను కూడా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొత్తవలస మండల టీడీపీ సీనియర్ నేత లాలం అర్జునరావు, వేపాడ మండలం టీడీపీ ప్రదాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపిటిసి మళ్ళ రామకృష్ణ, ఖాసాపేట సర్పంచ్ కోళ్ళ భూపాల్‌నాయుడు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 15 మే 2023


## మహిళలకు అందుబాటులోకి మహిళా పార్కు

### – నగర మేయర్ విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, మే14 (ప్రభాత వార్త) : నగరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా పార్కును పూర్తిస్థాయిలో మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మేయర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం మహిళా పార్కును స్వచ్ఛంద సంస్థల మహిళ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ రాష్ట్రంలోని తొలి మహిళ పార్కుగా ప్రకాశం పార్కును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తీర్చిదిద్దారని కొనియాడారు. మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును ఏర్పాటు చేయడంతో ఆయనకు మహిళలపై ఉన్న అభిమానం వ్యక్తం అవుతుందన్నారు. మహిళా పార్కు ప్రతిరోజు ఉదయం 5 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని చెప్పారు. ఐదేళ్లలోపు పిల్లలకు ప్రవేశ అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. కేవలం మహిళలకు మాత్రమే పార్కులోకి ప్రవేశించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్వహణ కోసం నిష్ణాతులైన వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. కావున మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి



విజయనగరం, మే14 (ప్రభాత వార్త) : శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఆటలో ప్రదర్శిస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎల్ఎన్ రాజు అన్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 16 విభాగంలో బాలబాలికలకు నిర్వహించిన క్రికెట్ శిక్షణ ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేసవి శిక్షణ కార్యక్రమాలతో పిల్లల ఆటల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే మెరుగుపర్చుకోవడానికి, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కొద్ది రోజుల్లో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో నైపుణ్యాలను ప్రదర్శించాలని కోరారు. కార్యక్రమంలో సెలెక్టర్ వర్మరాజు, శిక్షకులు ఎ.చంద్రశేఖర్, చందక రమేష్, మహిళా కోచ్ యమున పాల్గొన్నారు.

## కొట్యాడలో కోల్డ్ స్టోరేజ్ భూమి ఆక్రమణ



లక్కవరపుకోట, మే14 (ప్రభాత వార్త) : మండలంలోని కొట్యాడ గ్రామం లో ప్రభుత్వం రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కొరకు కేటాయిం చిన భూమి ఆక్రమణకు గురవు తుంది. ఆక్రమణ దారులు రహ స్యంగా ఆదివారం గృహ నిర్మాణ పనులు చేపట్టారు. ఇందుకు సంబంధించి గ్రామ పంచాయతీ సర్పంచ్ భర్త దేవి మహేష్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జగనన్న లేఔట్ సమీపంలో ప్రాథమిక హెల్త్ సెంటర్ వెనుక భాగాన సర్వేనెంబర్ 218/1లో (పి) పాల కోల్డ్ స్టోరేజ్‌కు కేటాయించిన భూమి ఆక్రమణకు గురవుతున్నట్లు తెలిపారు. కొట్యాడ గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రబుత్వ ఉద్యోగి ఈ ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు వివరించారు. జగనన్న మిల్క్ బల్క్ సెంటర్ కొరకు ఇక్కడ నిర్మించేందుకు ఇప్పటికే జియో టాకింగ్ అయిందని తెలిపారు. రెవెన్యూ కార్యాలయం సెలవు దినాలలో ఈ తరహా ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దార్ తామరాపల్లి రామకృష్ణకు ఫోన్ ద్వారా వివరించగా నిర్మాణ పనులు నిలుపుదల కొరకు వీఆర్వోను పంపనున్నట్లు తెలిపారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి

### – మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



గజపతినగరం, మే 14 ప్రభాతవార్త : తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి సోమవారానికి వంద రోజుల చేరుకుంటున్న సందర్భంగా గజపతి నగరంలో సోమవారం పాదయాత్ర చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కె.ఎ.నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకేష్ పాదయాత్రకు మద్దతుగా సోమవారం ఉదయం 7 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బొండపల్లి వరకు యువగళం -ప్రజాగళం అనే నినాదంతో ఈ పాదయాత్ర చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, రైతులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



మక్కువ, మే 14 ప్రభాతవార్త : మార్కొండపుట్టి గ్రామపంచాయతీ బట్టి వలస గ్రామంలో హనుమజ్జయంతి ఘనంగా జరిగింది. గ్రామస్తులు అందరూ కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులు అంతా కలిసి సామూహికంగా భోజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు మావుడి రంగు నాయుడును గ్రామస్తులు ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు రంగునాయుడు బట్టి వలస గ్రామానికి వచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

### సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో

## డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**శృంగవరపుకోట, మే 14 ప్రభాతవార్త :** మండలంలోని భవానీనగర్ గ్రామంలో గల డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. సీబీఎస్ఈ విడుదల చేసిన పదవతరగతి ఫలితాలలో పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ పి.వరలక్ష్మి ఆదివారం తెలిపారు. డాక్టర్ వరలక్ష్మి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బి. షణ్ముఖ నాయుడు 93శాతం, బి.వెన్నెల 92శాతం, పి.సిరిమహాలక్ష్మి 91శాతం చొప్పున ఎబవ్ డిస్టింక్షన్ సాధించగా.. ఏడుగురు విద్యార్థులు డిస్టింక్షన్, మిగిలిన విద్యార్థులు మంచి ఉత్తీర్ణతా శాతం సాధించారన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరైన 16మంది విద్యార్థులు సాధించిన విజయాన్ని డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ పి.వరలక్ష్మి, ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్ కొనియాడారు. కాగా పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాల పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇచ్చి తీర్చిదిద్దిన పాఠశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## రూ.3.26 లక్షలు ఆర్థిక సాయం అందించిన గ్రామస్తులు



**లక్కవరపుకోట, మే 14 ప్రభాతవార్త :** మండలంలోని తలారీ గ్రామానికి చెందిన ముమ్మన సతీష్ అనే యువకునికి రెండు కిడ్నీలు పాడవడంతో కొన్ని నెలలుగా చికిత్స పొందుతున్నాడు. ఇతను పేద రైతు కుటుంబానికి చెందిన నిరుద్యోగి కావడంతో కిడ్నీ మార్పిడి చేసుకునే ప్రయత్నం ఏసి విఫలమయ్యాడు. దీంతో ఇతని తల్లి ఒక కిడ్నీ ఇచ్చేందుకు సిద్ధం కావటంతో కిడ్నీ మార్పిడికి అవసరం మయ్యే డబ్బులు కోసం దాతల్ని ప్రభుత్వాన్ని ఆశ్రయించడం జరిగింది. సీఎం ఫండ్ నుంచి కొంత సొమ్ము చికిత్సకు మంజూరు చేసినప్పటికీ అవి సరిపోక పోవడంతో గ్రామంలోని పెద్దలు యువత చుట్టుపక్కల గ్రామానికి చెందిన యువత కలిసి ఆర్థిక సాయం చేసేందుకు నడుం బిగించారు. ఇలా అందరూ కలిసి 3.26 లక్షలు పోగు చేసి ముమ్మన మహేష్‌కి అందజేశారు. ఇలా ఒక యువకుని ప్రాణం నిలబెట్టేందుకు తమ దాతృత్వాన్ని మానవత్వాన్ని చూపుతూ తమవంతు సహయం చేశారు. యువకుని ఆరోగ్యం బాగుండాలని మనం కూడా కోరుకుందాం. ఈ కార్యక్రమంలో తలారి గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి



**గజపతినగరం, మే 14 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సంద ర్భంగా స్థానిక జాతీయ రహదారి పక్కన గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారు జాము నుంచి ఆలయ అర్చకులు రామకృష్ణ ఆచార్యులు ప్రత్యేక పూజలు చేపట్టారు. సింధూరము, తమలపాకులతో స్వామివారికి విశేష పూజలు జరిపారు. అలాగే తెల్లవారుజామున క్షీరాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.భక్తుల దర్శనానంతరం నిర్వాహకులు ప్రసాద వితరణ చేపట్టారు.

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

**గరుగుబిల్లి, మే 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పలు కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ మేరకు గ్రంథాలయంలో విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్‌లో భాగంగా పండిట్‌లాల్ బహు దూర్‌శాస్త్రి జీవిత చరిత్రను చదివి వినిపించారు. అదేవిధంగా చదరంగం, క్యారంబోర్డు పోటీలను నిర్వహించడం జరిగిందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధు సూధనరావు తెలిపారు. శాఖా గ్రంథాలయంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వేపాడ, మే 14 ప్రభాతవార్త :** మండలంలోని చినగుడిపాల, వల్లంపూడి, వేపాడలతో పాటు పలు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల ఉదయము నుండి ఆలయానికి చేరుకుని అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో భారీగా అన్న సమారాధన కార్యక్రమాలు ఏర్పాటుచేయడంతో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కోన గ్రామంలో విద్యుత్ అభివృద్ధి పనులు



**మక్కువ, మే 14 ప్రభాతవార్త :** మండలంలోని కోన గ్రామంలో ఆదివారం విద్యుత్ అభివృద్ధి పనులను ఏఈ శాంతరాం నిర్వహించారు. ఆదివారం సెలవురోజు అయినప్పటికీ వినియోగదారులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విద్యుత్ అభివృద్ధి పనులను కొన సాగించారు. గ్రామంలో పలు దెబ్బతిన్న స్తంభాలు పాత విద్యుత్ వైర్ల స్థానంలో కొత్త ఎత్తైయిన స్తంభాలను అమర్చారు. విద్యుత్ అభివృద్ధి పనులు చూసి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## జరజాపుపేటలో మెగా రక్తదాన శిబిరం



**నెల్లిమర్ల, మే14 (ప్రభాత వార్త) :** నగరపంచాయతీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన జూనియర్ లైన్‌మేన్ మద్దిల శివ జ్ఞాపకార్థం గ్రామంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 201011 పదో తరగతి పూర్వ విద్యార్థులు, రైజింగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు ప్రారంభించారు. దీనికి ముందు శివ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ ఈసి మెంబర్ పోలుబోతు దుర్గాప్రసాద్, పి ఆర్ఒ ముడిదాపు రాము, వైద్య సిబ్బంది పాల్గొని రక్త సేకరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రైజింగ్ స్టార్స్ యూత్ సభ్యులను, వారికి సహకరించిన సాధన యువజన సంఘం సభ్యులను ఎమ్మెల్సీ సురేష్ బాబు అభినందించారు. కాగా శిబిరంలో రైజింగ్ స్టార్స్ యూత్ 65మంది రక్తదానం చేసి శివకి రక్తదానంతో శ్రద్ధాంజలి ఘటించారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గరివిడి ఎంఇఒ పోలుబోతు రామారావు, నాగవంశం డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకులు సుదర్శన్ బాబు, కౌన్సిలర్స్ అవనాపు సత్యనారాయణ, నాయకులు తుమ్ము నారాయణమూర్తి, నల్లి శ్రీను, పోలుభోతు నారాయణమూర్తి, ఎంఎం నాయుడు, మద్దిల శ్రీనివాసరావు, అవనాపు మురళీకృష్ణ, మద్దిల రాజారావు, పోస్ట్ మాస్టర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతుల్లో జాప్యం..!

### – దృష్టి పెట్టని అధికారులు
### – నగర పాలక సంస్థ ఉద్యోగుల ఆవేదన




**విజయనగరం కార్పొరేషన్, మే14 (ప్రభాత వార్త) :** విజయనగరం మున్సిపల్ కార్పోరేషన్‌లో ఉద్యోగుల పదోన్నతుల్లో విపరీతమైన జాప్యం జరుగుతోంది. ఫలితంగా సంవత్సరాల తరబడి పదోన్నతులకు నోచుకోలేని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పోరేషన్‌గా 2019 జూలై 3వ తేదీన ఉన్నతీకరణ అయినప్పటి నుంచి పదోన్నతులు జరగలేదు. కారుణ్య నియమాలు చేపడుతున్న అధికారులు ఉద్యోగుల పదొన్నతులపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. దీనివల్ల పదోన్నతులు పొందలేక దిగువ స్థాయి ఉద్యోగులుగానే పదవీ విరమణ చేస్తున్నామని కొంతమంది ఉద్యోగులు వాపోతున్నారు. ఉద్యోగుల పదోన్నతుల విషయంలో మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యోగుల సంఘం నాయకులు కూడా కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు, అటెండర్లు, రికార్డు అసిస్టెంట్లుకు ఆయా కేటగిరిలను పదోన్నతులు కల్పించిన అధికారులు, జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడడంలో జాప్యం జరుగుతోందని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్లకు పదొన్నతులు కల్పించడడంలో గత కమిషనర్లు పట్టించుకోలేదని, ప్రస్తుత కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు దృష్టి సారిస్తారనే ఆశాభావంతో వారు ఉన్నారు. అలాగే సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్లుగా పదోన్నతులు కల్పిస్తారనే ఆశతో కొంతమంది ఉద్యోగులు ఉన్నారు. ముఖ్యంగా విజయనగరం మున్సిపల్ కార్పోరేషన్‌లో సీనియారిటీ ప్రకారం జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించే విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు విశాఖ జిల్లాలో ఒక మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఒక ఉద్యోగిని తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ముపాలిటీ నుంచి మున్సిపల్ కార్పోరేషన్‌కు రావాలంటే మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో పాటు ప్రభుత్వ రూల్స్‌లో కొన్ని సవరణలు చేయవలసి ఉంటుంది. ఈమేరకు ఆ ఉద్యోగిని విజయనగరం కార్పొరేషన్‌కు తీసుకు వచ్చేందుకు కౌన్సిల్‌లో తీర్మానం కూడా చేశారు. ఏది ఏమైనప్పటికీ స్థానికంగా పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించకుండా వేరొక మున్సిపాలిటీలో పని చేస్తున్న ఉద్యోగిని తీసుకురావడానికి ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమని కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**లక్కవరపుకోట, మే 14 ప్రభాతవార్త :** మండలంలో పలు గ్రామాలలో గల హనుమాన్ మందిరాల వద్ద ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఆంజనేయ స్వామి భక్తులు వైబవముగా నిర్వహించారు. ఈ సందర్బంగా హనుమంతునికి ప్రత్యేక పూజలు హోమాలు ఆయా గ్రామాలలో నిర్వహించారు. అలాగే అన్న సమారాధనలు ఏర్పాటు చేసారు. ముఖ్యంగా మళ్లివీడులో జరిగిన పూజల్లో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని పూజలు నిర్వహించగా గోలజాం గ్రామంలో గల అభయాంజనేయ మందిరంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఖాసాపేట పోతల వాని పాలెంలో గల మందిరం వద్ద గ్రామస్థులు ప్రత్యేక పూజలు అన్న సమారాధన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వైసీపీ ,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్సీ రఘురాజు




**శృంగవరపుకోట, మే 14 ప్రభాతవార్త :** మా సమస్యలు పరిష్కరించాలని ఆదివారం బొడ్డవరలోని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాసంలో ఆయనకు మండలంలో ఉన్న 104 ఉద్యోగులు వినతి పత్రంను అందజేశారు. సకాలంలో జీత భత్యాలు చెల్లించాలని ప్రతీ ఆరునెలకు ఒకసారి జీతాలు పెంచుతాయని చెప్పి విధంగా పెంచాలని, ప్రావివెంట్ ఫండ్ చెల్లించాలని, బదిలీలు ప్రక్రియలు చేపట్టాలని ఉద్యోగులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

## మార్లాపల్లి గ్రామంలో వివాహిత ఆత్మహత్య

**ఎల్.కోట మే14 (ప్రభాత వార్త) :** మండలంలోని మార్లాపల్లి గ్రామానికి చెందిన వివాహిత ఫ్యాన్‌కి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్లాపల్లి గ్రామానికి చెందిన లెక్కల రమ (35) తన భర్త చిన్నంనాయుడు ఉద్యోగ రీత్యా విశాఖలో ఓ వైద్యుని వద్ద కారు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. వీరికి వివాహమై ఏడేళ్లు గడిచినా... వారి మధ్య ఏమైందో ఏమో తెలియదు గానీ శనివారం రాత్రి ఆమె కుమారుడు, కుమార్తెలను తన చెల్లెలుకు అప్పగించి తలనొప్పిగా ఉందంటూ ఇంట్లోకి వెళ్లి పడుకుంది. తెల్లారేసరికి ఫ్యాన్‌కి వేలాడుతూ విగతజీవిగా దర్శనమిచ్చింది. మృతురాలి తల్లి గనివాడ రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలికి శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం శృంగవరపుకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఎం.ముకుందరావు తెలిపారు.

## నేడు రాజాంలో విద్యుత్ అంతరాయం

### అసిస్టెంట్ ఇంజనీర్ కుమార్

**రాజాం, మే 14 (ప్రభాత వార్త) :** రాజాం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు రోడ్లు విస్తీర్ణంలో భాగంగా పాత పాత విద్యుత్ పోల్చును తొలగించి, వాటి స్థానంలో కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసినందుకు గాను ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు, చీపురుపల్లి రోడ్డు నుంచి గాయత్రి కాలనీ వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ కుమార్ వెల్లడించారు. పట్టణవాసులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు



**చీపురుపల్లి, మే14 (ప్రభాత వార్త) :** చీపురుపల్లి మండలంలో ఆంజనేయస్వామి జయంతోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహానికి కూరగాయలతో చేసిన అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టకుంది. తెల్లవారు జామున నుంచే భక్తులు ఆంజనేయస్వామి వారి ఆలయాల వద్ద బారులు తీరారు. స్వామి విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తుల ఆధ్వర్యంలో కాషాయం రంగు జెండాలతో జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.

## ఎపిజిఇఎ కార్యాలయం ప్రారంభం



**విజయనగరం, మే14 (ప్రభాత వార్త) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) జిల్లా నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రామచంద్రరావు, కంది వెంకటరమణ ప్రారంభించారు. అతిథులుగా పింఛనుదారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దింటి అప్పారావు, నాయకులు కె.వి. ప్రసాద్, ఇస్కాన్ కార్యదర్శి సూర్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రమేష్‌చంద్ర పట్నాయక్, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, ఎక్సైజ్ జిల్లా నాయకులు పి.చిన్నంనాయుడు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పువ్వల శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రమాదేవి, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. అందరి సహకారంతో జిల్లాలోని అన్ని సంఘాలు ఏకతాటిపై నడవడం ద్వారా రాష్ట్ర నాయకత్వాలకు దిక్సూచిగా నిలిచి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు పి.రామచంద్రరావు కోరారు. జిల్లా ప్రధానకార్యదర్శి కంది వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ సమస్యలను వాట్సాప్ ద్వారా గాని, సంఘ కార్యాలయం వద్దకు వచ్చిగాని వచ్చి తెలియజేస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 22 నుంచి 31 వరకు తాలూకా కేంద్రాల్లో రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని తీర్మానించారు. 22న విజయనగరంలో ప్రారంభించి 31న చీపురుపల్లి తాలూకాలో నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యుగంధర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.భూషణరావు, ఉపాధ్యక్షులు చిన్నంనాయుడు, కిరణ్ కుమార్, కోశాధికారి వై.శంకరరావు, సంయుక్త కార్యదర్శులు లోచర్ల శ్రీనివాసరావు, బంగార్రాజు, లెంక సత్తిబాబు, పి.ఇజ్రాయెల్, అర్బన్ కార్యదర్శి సతీష్, గజపతినగరం, నెల్లిమర్ల అధ్యక్షులు సుధాకర్ పట్నాయక్, దిర, కొత్తవలస అసోసియేట్ ప్రెసిడెంట్ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏటు చూసినా వ్యర్థాలే!



**రాజాం, మే 14 ప్రభాతవార్త :** ఎటు చూసినా వ్యర్థాలే... ఏటు చూసినా దుర్వాసనలతో నగర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొంత కాలంగా రాజాంలో కాలువల్లో పూడిక పోయిన వ్యర్థాలను అక్కడ మున్సిపల్ సిబ్బంది గాని, పారిశుధ్య కార్మికులు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. వర్షాలు పడేటప్పుడు అక్కడ కాలువల నుంచి విపరీతమైన దుర్వాసనతో ప్రజలు రహదారుల వెంట వెళ్ళలేని దుస్థితి. మున్సిపాలిటీ పరిధిలో ఎస్.ఆర్.జి.ఎస్ నిధులతో కాలువల్లో పూడికుపోయిన వ్యర్థాలను తీయకపోవడంతో పట్టణమంతా దుర్వాసన వెదజల్లుతోంది. ఈగలు, దోమలలో అనేక అంటువ్యాధులు ప్రభలుతాయోనన్న భయాం దోళనలతో ప్రజలు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తప్ప, పట్టణ ప్రాంతాల్లో నిధులు లేవంటూ చేతులెత్తేసిన మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు ప్రజలు పడుతున్న బాధలను పట్టవా అంటూ కొంతమంది గుసగుసలాడుతున్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, పైఅధికారులు పట్టించుకోకపోతే రాజాం పట్టణ ప్రాంతమంతా వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందేమోన్న భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పై అదికారులు స్పందించి పూడికలు తొలగించాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

**విజయనగరం, మే 14 ప్రభాతవార్త :** జిల్లాలో సోమవారం 13 మండలాల పరిధిలో వాడగాల్పులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ విభాగం ప్రజలను హెచ్చరించింది. ఈ మండలాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. వేపాడలో 44.4, జామిలో 43.0, గజపతినగరంలో 42.5, బొండపల్లిలో 42.2, గంట్యాడలో 41.9, మెంటాడలో 40.6, కొత్తవలస, దత్తిరాజేరులో 40.3 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. వీటిలో పాటు ఎల్.కోటలో 39.6, గుర్లలో 39.5, విజయనగరంలో 30.2, రామబద్రపురంలో 38.3, ఎస్.కోటలో 35.8 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ మండలాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## హామీలు విస్మరించిన ఎమ్మెల్యే



### – మాజీ ఎమ్మెల్యే జయరాజ్

**కురుపాం (ప్రభాత వార్త) :** ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిగా శాసన సభ్యులు పాముల పుష్పశ్రీవాణి విస్మరించారని మాజీ ఎమ్మెల్యే బిజెపి జాతీయ నాయకులు నిమ్మక జయరాజు అన్నారు. ఆదివారం కురుపాం బిజెపి ప్రజా చార్జిషీటు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2014లో పాముల పుష్పశ్రీవాణి ఎన్నికల్లో దిగినప్పుడు తాను ఎమ్మెల్యే అయిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై హామీలు ఇచ్చారు. ముఖ్యంగా పూర్ణపాడు-లాబేస్ వంతెన, గుమ్మిడుగుడా కుడి కాలువ, ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం, వట్టిగెడ్డ ఆధునికీకరణ పనులు ఇలా పలు హామీలు ఇచ్చారని అన్నారు. ఇందులో ఒక్క హామీ కూడ నెరవేర్చలేదని విమర్శించారు. మరలా 2019 ఎన్నికల్లో కూడా ఇవే సమస్యలపై తమ ప్రభుత్వం వస్తే నెరవేర్చుతానని హామీ ఇచ్చారన్నారు. మంత్రి ఆయినపట్టకి ఒక్క సమస్య కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ పరంగా ప్రజా సమస్యలుపై ప్రజా చార్జిషీటు పేరుతో బిజెపి కార్యక్రమం చేపట్టిందన్నారు. కనుక ప్రజలు సమస్యలు తెలపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నేతలను అడ్డం పెట్టుకొని అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని ఆయన అన్నారు. ఈ నెల 17న జిల్లాస్థాయిలో వైసిపి చేసిన అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఆగురు వైకుంఠరావు, నడుకురు దూళికేశ్వర రావు, హిమరిక నీలకంఠం, మండల బీజేపీ కన్వీనర్ బోటు అనిల్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమిలిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### – పవన పుత్రుడికి పంచామృతాభిషేకాలు
### – గారెలు, వెన్నప్పాలతో స్వామివారికి అలంకరణ
### – ఆకు పూజలతో పాటు కుంకుమ సహస్రార్చన పూజలు



**పూసపాటిరేగ, మే14 (ప్రభాత వార్త) :** మండలంలోని ద్వాదశ దేవాలయాల్లో కొలువై ఉన్న అభయ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చ కులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి సుద్దోదక స్నానంతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకం స్వామివారికి నిర్వహిం చారు. అనంతరం పవనపుత్రుడైన అభయాంజనేయ స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో పాటు నిమ్మకాయలు, తమలపాకులతో పాటు స్వామివారికి ప్రీతికరమైన గారెలు, వెన్నప్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి తమలపాకులతో కూడిన పూజలతో పాటు సహస్ర కుంకుమార్చన పూజలు, హనుమాన్ చాలీసా దండకాలను ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను కూడా అందజేశారు. ఆలయ ప్రధాన కార్యనిర్వాహణాధికారి నగేష్ ఆదేశాల మేరకు ఆలయ అనువంశిక ధర్మకర్త రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తుల హాజరయ్యారు. కార్యక్రమాల ఆలయ సిబ్బంది బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామివారి దేవస్థానంలో హనుమత్ జయంతి

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

విశాఖ నగరం మెయిన్ రోడ్డు నుందు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఆదివారం హనుమత్ జయంతి సందర్భంగా శ్రీ స్వామివారికి విశేష పూజలు పాలతోను, పూలతోను, పంచామృతాభిషేకంతోను విశిష్ట పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి అత్యంత ప్రీతి పాత్రమైన తమలపాకులతోను సహస్రనామార్చన మరియు సింధూర అభిషేకంతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం





మధ్యాహ్నం శ్రీస్వామివారి అన్నప్రసాదము వితరణ జరిగింది. సుమారు వేయిమందికి అన్న సమారాధన నిర్వహించారు. హనుమత్ జయంతి సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ శ్రీ స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం అనేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అన్ని దేవాలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీస్వామి వారి దయకరుణా కాటాక్షంలు నగర ప్రజల అందరి పైనా వుండాలని శ్రీ స్వామి వారిని ప్రార్ధించారు.

## హనుమజ్జయంతిలో శ్రీ సీతారామ కళ్యాణం

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త



హనుమజ్జయంతిలో శ్రీ సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారి సూర్యనరగ్లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజ నేయస్వామి వారి ఆలయంలో శ్రీసీతా రామాచార్య స్వామి వారి మంగళశాసనంతో హనుమజ్జయంతి ఉత్సవం లోకకళ్యాణార్ధం శ్రీ సీతారామా కళ్యాణంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వవారు కేసరి నందన మారుతిగా భక్తులకు దర్శనమిచ్చారు. మంగళధ్వని వేద మంత్రములతో శ్రీ పంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చక బృందం లోకకళ్యాణార్ధం శ్రీ సీతారామా కళ్యాణం నిర్వహించారు జి శేషాచార్య స్వామి వారు కళ్యాణోత్యసవానికి చేసిన వ్యాఖ్యానం భక్తజనల హృదయాలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ చాంగటి కోటేశ్వరరావు భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీరామ



నామాన్ని శ్రీ రామ తత్వాన్ని తన హృదయం నిండా నింపుకున్న టువంటి ఆంజనేయ స్వామిని కేసరి నందన మారుతిగా దర్శించుకోవడం ఈ జీవితంలో ఆధ్యాత్మికంగా మరచిపోలేని మధురానుభూతిని కలిగించిన గొప్ప వరమని అన్నారు. కేసరి నందన మారుతిగా స్వామివారిని దర్శించుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. తదుపరి అర్చన భజనానంద హారతితో హనుమజ్జయింతి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. సుమారుగా 12,000 మంది భక్తులకు నారాయణ సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోధ దంపతులు మాజీ శాసన సభ్యులు పి విష్ణుకుమార్‌రాజు, ఆలయ కమిటి సభ్యులు ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ సిబ్బంది ఆత్యధిక సంఖ్యలో భక్తులు పరసర ప్రాంత వాసులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్ధప్రసాదములు అందజేశారు. శ్రీ రామనామస్మరణతో పరిసర ప్రాంతం మారుమ్రోగింది.

## పొత్తుళ్ళలో పసికందుని చూసి ప్రసవవేదన మరిచిపోయేదే అమ్మ

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త



పోత్తుళ్ళలో పసికందుని చూసి ప్రసవవేదన మరిచిపోయేదే అమ్మని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. ఆదివారం 42వ వార్డు న్యూకాలనీలో బ్రహ్మకుమారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మాతృదినోత్సవం ప్రత్యేక కార్యక్రమానికి మేయర్‌తో పాటు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అమ్మ గురించి ఎంత చెప్పినా ఇంకా సమయం మిగిలి ఉంటుందని మాటలకు అందనిది అమ్మరూపమని పోత్తుళ్ళలో పసికందుని చూసి ప్రసవవేదన మరిచిపోయేదే అమ్మని తెలిపారు ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బ్రహ్మకుమారి ట్రస్ట్ వారికి మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సృష్టిలో అపురూపమైనది అమ్మేనని అటువంటి అమ్మని నేడు చాలామంది విస్మరిస్తున్న సందర్భాలు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తన రక్తన్ని ధారబోసి నవ మాసాలు మోసి కానీ పెంచిన తల్లిని ఎప్పుడూ మరవరాదని ఆమె తెలిపారు.

## డాక్టర్ ముత్యాల బాలాజీకి అరుదైన సత్కారం

గాజువాక, మే14, ప్రభాతవార్త.



గాజువాక ప్రాంతానికి చెందిన డాక్టర్ ముత్యాల బాలాజీని సెంచూరియన్ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య డా.జీఎస్ఎస్ రాజు శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రస్తుత రోజుల్లో విద్యార్థులలో అకాడమిక్ విద్యతో పాటు వివిద లైఫ్ స్కిల్స్ అవసరం ఉండి అని వీసీ రాజు తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్ధులు ఎమోషన్ బ్యాలెన్స్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ సమస్య పరిష్కరించడంలో నైపుణ్యం వంటి అంశాలు పై అవగాహాన కలిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. సాఫ్ట్ స్కిల్ టు ఇంజనీరింగ్ విద్యార్థులు అనే అంశంపై శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమం అనంతరం డా.ముత్యాల బాలాజీ(ప్రముఖ లైఫ్ కోచ్, సైకాలజిస్ట్ హిప్నోతెరఫిస్ట్)ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు అవసరంలకు అనుగుణంగా స్కిల్ సెట్ పెంపొందించే ప్రోగ్రాంలను ఏర్పాటు చేస్తున్నందుకు యూనివర్సిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ రిజిష్టర్ డా.పి.ఎస్.వి రమణరావు మాట్లాడుతూ విద్యార్ధులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తియ్యడానికి ఇటువంటి ట్రైనింగ్ ప్రోగ్రాంలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో హెచ్ ఆర్ శ్రీనివాస్, డీన్ డా.ఆచార్యులు, మిగతా డీన్‌లు, హెచ్‌ఒడీలు పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, మే 14,ప్రభాతవార్త



అనకాపల్లి పట్టనంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కొణతాల ఎనివాసరావు అధ్యక్షతన జరిగిన అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలాగోవిందసత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన అనకాపల్లి పట్టనంంలో జరిగే మాజీ ముఖ్యమంత్రివర్యులు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. పెద్ద ఎత్తున పార్టీశ్రేనులు లరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి కోటిని బాలాజీ మాజీ ఎంపిపికొణతాల వెంకటసావిత్రి, పచ్చిఊర రాము అక్కిరెడ్డి రమణ బాబు, తలారి కాశీనాయుడు, ఎంపిటిసి విజయ్, సర్పంచ్ దుల్లా జగన్నాధం, నరసింగరావు, శెట్టి వెంకటరమణ, చిన్నారావు, దబారంకాశ్శ, అనకాపల్లి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రధమ కర్తవ్యం

### 9వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్ధాపన

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

ఆరిలోవ, మే 14, ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె 9వ వార్డు పరిధిలోని జోడుగులుపాలెం స్మశాన వాటికను అభివృద్ధి పనులకు జీవీఎంసీ నిధులతో రూ. 35 లక్షలు మరో రూ. 20 లక్షల



వ్యయంతో బర్నింగ్ ప్లాట్ఫారం నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ కోరుకోండ స్వాతిదాసుతో కలిసి శంకుస్ధాపన చేశారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వం ముందే ఉంటుందని వార్డు కార్పొరేటర్ విన్నపం మేరకు సుమారు రూ. 55 లక్షల వ్యయంతో స్మశానవాటికను అభివృద్ధి చేయడం జరుగు తుందని అంతేకాకుండా ఈ ప్రాంతంలో మరో 20 లక్షల రూపాయలు వెచ్చించి రజకులకు దోభీఖాన నిర్మాణానికి కూడా శంకుస్ధాపన చేస్తామని, ఇప్పటికే ఈ ప్రాంతంలో గ్రీనరీ పెంపొందించేందుకు సుమారు 25 లక్షలు వెచ్చించి అభివృద్ధి పరచామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే విశాఖను పరిపాలన రాజధానిగా చూడబోతున్నామని తద్వారా ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు చెబుదాం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారని తద్వారా ప్రజాస్వామ్య సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు అవి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూకు జాతీయ స్థాయిలో 9వ ర్యాంక్

ఏయూ, మే 14, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో 9వ ర్యాంక్ లభించింది. ది వీక్ హంస రీసెర్చ్ సర్వే 2023 భారత దేశ అత్యుత్తమ విశ్వవిద్యాలయా జాబితాను విడుదల చేసింది. దీనిలో అఖిల భారత స్థాయిలో మల్టీ డిసిప్లీనరీ విశ్వవిద్యాలయాల విభాగంలో ఏయూ 9వ స్థానం సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి టాప్ 10లో కేవలం రెండు విశ్వవిద్యాలయాలు మాత్రమే నిలిచాయి. 521 స్కోర్‌తో ఏయూ టాప్ 10లో స్థానం పదిలపరచుకుని తన సత్తా చాటింది. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఏయూ ఆద్వితీయ ప్రగతిని సాధిస్తోంది. ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి దార్శినిక నిర్ణయాలు ఫలితంగా ఏయూ అఖిల భారత స్థాయిలో తమ సత్తా చాటుతోంది. బోధన పరిశోధనలకు ప్రాధాన్యత కల్పిస్తూ స్టార్టప్ ఇంక్యుబేషన్ తదితర రంగాలలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ విశ్వవిద్యాలయంలోను లేని విధంగా చెయిర్ ప్రొఫెసర్‌లను సైతం ఏయూ కలిగి ఉంది. ఇటీవల జరిగిన ప్లేస్‌మెంట్‌లో అత్యధికంగా రూ. 84.5 లక్షల వేతనాన్ని ఏయూ విద్యార్థి సాధించింది. కేవలం ప్లేస్‌మెంట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు పరిమితం చేయకుండా సైన్స్ ఆర్ట్స్ ఫార్మశీ, న్యాయ కోర్సుల్లో స్థాయిలో ఏయూ ప్రాభవం పెరుగుతోంది. భవిష్యత్తులో ఏయూ మరిన్ని అత్యుత్తమ ర్యాంకులను కైవసం చేసుకునే అవకాశం ఉంది. అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ నుంచి ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నిలిపే దిశగా వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన కృషికి నిదర్శనంగా అఖిల భారత స్థాయిలో ఏయూ ది వీక్ హంస రీసెర్చ్ సర్వేలో 9వ ర్యాంక్ ను సైతం సాధించింది.

### ఎడ్యుకేషన్ వరల్డ్ సర్వేలో మొదటి స్థానం

ఎడ్యుకేషన్ వరల్డ్ సంస్థ 2023-24 విద్యా సంవత్సరానికి భారతదేశంలోని ప్రభుత్వ మల్టీ డిసిప్లీనరీ విశ్వవిద్యాలయాలపై జరిపిన సర్వేలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్థానంలో అఖిల భారత స్థాయిలో 29వ స్థానంలో నిలిచింది.



హనుమాన్ జయంతి సందర్భంగా 58వ వార్డు జింక్ ఆంజనేయస్వామి గుడిలో 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య, వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ, శ్రీనివాస్‌రాజు స్వామి వారిని దర్శించుకున్నారు. (గాజువాక, ప్రభాతవార్త)

## అంబేద్కర్‌కు ఘననివాళులు అర్పించిన ఎమ్మెల్యే గణబాబు

గాజువాక, మే14, ప్రభాతవార్త



ప్రకాష్‌నగర్ ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నెల రోజులు పండుగలో భాగంగా ముఖ్య అతిధిగా హాజరయి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రకాష్‌నగర్ ప్రజలు, నాయకులు,రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి పాల్గొన్నారు.

## ఘనంగా అగనంపూడి హైస్కూల్ 1997-98 బ్యాచ్ విద్యార్థుల 25 వసంతాల వేడుకలు

అగనంపూడి, మే 14, ప్రభాతవార్త



అగనంపూడి హైస్కూల్‌కి చెందిన 1997-1998 బ్యాచ్ విద్యార్థులు తమ 25 వసంతాల వేడుకలు స్థానిక అక్షిత గ్రాండ్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. అందరూ తమ చిన్ననాటి మిత్రులనుకలుసుకుని ఆనాటి బాల్య జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెవరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, తమ బ్యాచ్‌కు చెందిన స్నేహితులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది 1998వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోయంబత్తూరులో ఎల్ గీ సాయూర్ తయారీ కేంద్రం

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

ఎల్ గీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ జర్మనీకి చెందిన సాయుర్ కంప్రెషర్స్ గ్రూప్ మధ్య జాయింట్ వెంచర్ ఎల్ గీ సాయూర్ కంప్రెషర్స్ లిమిటెడ్ తమిళనాడులోని కోయంబత్తూరు లోని కల్లప్పలయంలో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా కార్యకలాపాలను విస్తరించింది. రూ.400 మిలియన్ల పెట్టుబడితో 50వేల చ.అడుగుల కేంద్రం భారతదేశంలో పారిశ్రామిక వాణిజ్య షిప్పింగ్ నావల్ ఆఫ్‌షోర్ మార్కెట్ల కోసం అత్యాధునిక హైప్రెజర్ కంప్రెషర్‌ల తయారీని ప్రారంభిస్తుందనీ ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ తయారీ కేంద్రం ఇంజనీరింగ్ సపోర్ట్ సెంటర్ ను కూడ కలిగిఉంటుందని, ఇది కొత్త ఉత్పత్తి అభివృద్ధి నమూనా పరీక్ష కోసం ప్రపంచవ్యాప్తంగా సాయర్ కంప్రెషర్స్ గ్రూప్‌నకు ఇంజనీరింగ్ మద్దతును అందిస్తుందన్నారు. ప్రారంభోత్సవంలో ఎల్ గీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.జైరామ్ వరదరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 106వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండెక్స్ ఇండియా అపెరల్ సిటీ

### బ్రాండెక్స్ రెడ్ క్రాస్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

### -10మంది స్వచ్ఛందంగా రక్తదానం

### -425మందికి పైగా కంటి పరీక్షలు జరిగాయి

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త



బ్రాండెక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 440మంది హాజరుకాగా 425మందికి కంటిచూపు పరీక్షించారు. ఉచిత కంటి వైద్యశిబిరంతో పాటు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ రక్తదాన శిబిరంలో 10మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 296కి ఉచిత అద్దాలను



అందించి మిగతా 95మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 55మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలిన వారికి 107వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక, పలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్ నర్ దొరస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్యశిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలివాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని అన్నారు.

## లోకరక్షకుడు అంజనీ పుత్రుడు హనుమాన్

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త



లోక రక్షకుడు అంజనీ పుత్రుడు హనుమన్ అని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ఆదివారం హనుమన్ జయంతి సందర్భంగా రెండవ జోన్ 10వ వార్డు పరిధిలోని ఆదర్శనగర్‌లో కొలువైయున్న శ్రీ భక్తాంజనేయ మందిరంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ చైత్ర శుక్ల పూర్ణిమ రోజున హనుమన్ జన్మించారని పురాణాలలో తెలపబడ్డా యిని తెలిపారు. హనుమన్ జీవితం ద్వారా మనం ఎన్నో విషయాలు నేర్చుకోగలమని రామలక్ష్మలకు నమ్మిన బంటుని సీత అన్వేషణలో రామునికి ఎంతో సహాయం చేశారని అందుకు ఫలంగా ఆయన చిరంజీవిగా ఇప్పటికీ నిలిచే ఉన్నారని తెలిపారు. భక్తులను పీడపిశాచిల నుంచి రక్షిస్తాడని ఆయనను తలచుకొని పనిపై బయటకు వెళ్ళినట్లయితే ఆ కార్యం సిద్ధింస్తుందని తెలిపారు. నగర ప్రజలను ఆపదల నుంచి కాపాడాలని కోరుకున్నట్లు మేయర్ దంపతులు తెలిపారు.

## రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

గాజువాక, మే 14, ప్రభాతవార్త



ఇంటక్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ సోదరుడు మంత్రి మూర్తి మరణవార్త తనని ఎంతో కలిచివేసిందని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం నడుపూరు మంత్రి రాజశేఖర్ నివాసంకు వెళ్లి మూర్తి కుటుంభాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర నాయకులు మంత్రి రాజశేఖర్, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, 76వ వార్డు సీనియర్ నాయకులు మంత్రి శంకర్‌నారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, నాయకులు గంట్యాడ గురుమూర్తి, నీరుకొండ రామచంద్రరావు, మంత్రి నరసింహమూర్తి, మంత్రి గోపి, పీవీ నగేష్, కారు రమణ, పీవీ రమణమూర్తి, గంటా కామరాజు, వేణువర్మ, త్రిమూర్తులు, బిరా చిన్నారావు, ఈశ్వరరావు, యల్లాజీరావు, పల్లం గోపి, ఎండా కృష్ణ, గొందేశి వెంకటరమణారెడ్డి, మధు, ఎంకె ఎన్ మూర్తి, ఎండా దేముడు, ఎస్ఎస్.రెడ్డి, చట్టి సింహాచలం, సతీష్, పంతం అప్పలరాజు, కుటుంభ సభ్యులు, మంత్రి మూర్తి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

గాజువాక, మే 14, ప్రభాతవార్త



హనుమాన్ జయంతి వేడుకలు వడ్లపూడి నిర్వాశిత కాలనీ రామాలయం వద్ద వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో 87వ వార్డు టీడీపీ కార్పొరేటర్ బొండా జగన్నాధం పాల్గొని సింధూరంతో అలంకరణ చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమం చేశారు. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పుస్తకాలు భక్తులకి ఉచితంగా అందజేశారు. అనంతరం అనాధ పిల్లలకి ఆలయ ప్రాంగణంలో భోజన ఏర్పాట్లు చేసి వారికి ఉచితంగా బహుమతులు అందజేశారు. భక్తులకు శ్రీ ఆంజనేయ స్వామి ముద్రతో ఉన్న జెండాలు, స్వామి వారిని అర్చించిన సింధూరం పంపిణీ చేశారు. సాయింత్రం వడ్లపూడి గ్రామ వీధుల్లో స్వామి వారిని తీన్‌మార్ డప్పులతో ఊరేగించారు. కార్యక్రమంలో వడ్లపూడి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం కమిటీ సభ్యులు, గ్రామ యువకులు కర్రి కృష్ణ, అశోక్, గోవిందు, రాజేష్, అప్పలరాజు, శంకర్, శ్రీధర్, గోకాడరాజు, చిన్న రాజు, నర్సింగ్ పెద్దలు పాల్గొన్నారు.

## 74వ వార్డులో నూతన బోరు ప్రారంభోత్సవం

గాజువాక, మే14, ప్రభాతవార్త.



జీవీఎంసీ 74వ వార్డు పరిధి అంభేద్కర్ కాలనీ బంగారు తల్లి గుడి ఆవరణలో నివసిస్తున్న ప్రజలు త్రాగునీటి కోసం అవస్థలు పడుతున్న సంగతి అక్కడి నాయకుల ద్వారా తెలుసుకున్న ఆ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి తక్షణమే స్పందించి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి నూతన బోరు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి హాజరయి నూతన బోరుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌వై నాయుడు, కరజాడ కృష్ణ, కోటనాయుడు, దుర్గారెడ్డి, విజయలక్ష్మి, గ్రామ కమిటీలు, ఆలయ కమిటీలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

### సవరణ

తేది 14/5/2023 తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక పత్రికా ప్రకటనలో ప్లాట్ నెంబర్లులో 163కి బదులుగా 165గా ప్రచురితమైనది గమనించగలరు.

తహసీల్దారు, గాజువాక

## అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల భర్తీ



భీమునిపట్నం, మే 14, ప్రభాతవార్త

ఒకటవ వార్డు, జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో గత రెండు వారాల నుండి జగనన్న బడిబాటలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల నుండి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను జాయిన్ చేసుకోవడం జరిగింది. వెంపాడ వారి వీధి అంగన్వాడి కేంద్రం నుండి అంగన్వాడి టీచర్ కె.మేరమ్మ ద్వారా ఆరుగురు విద్యార్థులను, రామన్నపేట అంగన్వాడి కేంద్రం నుండి అంగన్వాడి టీచర్ కె.సుశీల ద్వారా ఇద్దరు విద్యార్థులను ఒకటవ తరగతిలో చేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు. మొత్తంగా ఒకటి నుండి 5వ తరగతి వరకు 18 విద్యార్థులను చేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు. ఇంకా బడికెళ్లే విద్యార్థులు ఎవరైనా ఉంటే తమకు తెలియజేయమని తల్లిదండ్రులను కోరారు. అలాగే సమ్మర్లో సరదాగా అనే పుస్తకాలను విద్యార్థులు ఎలా చదువుతున్నారో ఇంటింటి కెళ్ళి ఉపాధ్యాయులు తెలుసుకొని సందేహ నివృత్తి చేశారు. వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపించడానికి అవకాశం లేని విద్యార్థుల ఇంటికెళ్లి వారు పుస్తకాల్లో రాసిన సమాధానాలను పరిశీలించి సరిదిద్దారు. జగనన్న బడిబాటలో భాగంగా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఎవరైనా విద్యార్థులకు సందేహాలు ఉంటే వాటిని తీర్చి రోజుకొక వీధి తిరుగుతూ పాఠశాలలో విద్యార్థులను చేర్చుకుంటున్నామని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తల్లిదండ్రులకు తెలియజేశారు. నాడు-నేడు ద్వారా పాఠశాల బాగా అభివృద్ధి చెందిందని టీవీ, కంప్యూటర్ ద్వారా విద్యార్థులకు చక్కగా బోధిస్తున్నామని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా తరగతులు చక్కగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. 30 మంది విద్యార్థుల నుండి 130కి విద్యార్థుల సంఖ్య పెరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి ఇంకా పాఠశాలను బాగా అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులు వారిని కోరారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికిల మానసా దేవి, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేత ఆరిపాక టీం

పద్మనాభం, మే 14, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవం 16వ తేదీ మంగళవారం సాయంత్రం అత్యంత వైభవపేతంగా ఉత్సవ కమిటీ వారు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశారు. ఈ సినిమాను ఉత్సవం సందర్భంగా గ్రామీణ క్రీడా అయినా వాలీబాల్ పోటీలను గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి సుమారు 20 టీములు పాల్గొనడం జరిగింది. ఈనెల 12వ తేదీన ప్రారంభమైన ఈ పోటీలు 13వ తేదీ శనివారం నాడు రాత్రికి ముగిశాయి. ఈ పోటీలకు జిల్లాల నలుమూలల నుండి మంచి ప్రావీణ్యం ఉన్న క్రీడాకారులు రావడం వల్ల నువ్వా నేనా అన్నట్లుగా మ్యాచ్ కొనసాగింది. చివరగా విశాఖపట్నం జిల్లా ఆరిపాకకు సంబంధించిన టీమునకు మొదటి బహుమతి సబ్బవరం దరి చందక టీమునకు రెండవ బహుమతి, రాయపాలెం టీమునకు మూడవ బహుమతి ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి పొందిన టీంకు రూ.15 వేలను కృష్ణాపురం గ్రామ ఎంప్లాయిస్ యూత్ అసోసియేషన్ తరపున ఇవ్వడం జరిగింది. రెండవ బహుమతి వైఎస్సార్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మోకర అన్నమయ్య పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. 3వ బహుమతి మోకర రవి రూ.5వేలు ఇవ్వడం జరిగింది. ఈ నగదు బహుమతితో పాటు వచ్చిన క్రీడాకారులకు భోజనం మరియు మంచినీటి సదుపాయం కోసం కాళ్ల రమేష్ ఇండియన్ ఆర్మీ జవాన్ రూ.5వేలు ఇవ్వడం జరిగింది. ఈ బహుమతులతో పాటు గెలిచిన మూడు టీములకు వసుధ ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు మెమొంటోలను ఇచ్చుట జరిగినది. ఈ ఆటలపోటీ సజావుగా నిర్వహించడానికి యూత్ విభాగం ఎంతగానో సహకరించినది ఈ క్రీడా పోటీలను ప్రోత్సహించిన సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు పండుగ కమిటీ తెలిపారు.

## బిడ్డల ప్రేమకు ప్రతిరూపం అమ్మ

### - మదర్స్ డే వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మే 14, ప్రభాతవార్త

అమితమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మ. అంతులేని అనురాగానికి నిలువెత్తు నిదర్శనం అమ్మ. అలుపెరగని ఓర్పు అమ్మ. అద్భుతమైన స్నేహం అమ్మ. అపురూపమైన కావ్యం అమ్మ. అరుదైన రూపం అమ్మ. అలాంటి అమ్మకు, అమ్మ ప్రేమకు ప్రతీ బిడ్డా దాసోహమేనని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి శాఖ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి కార్యాలయంలో ఆదివారం మదర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి విద్యార్థులతో వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందనలు చెప్పించి తల్లి ఆవశ్యకతను తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గంట నూకరాజు మాట్లాడారు. బిడ్డల ప్రేమకు ప్రతిరూపం అమ్మ అని అన్నారు. గర్భం దాల్చిన దగ్గర నుండి బిడ్డ భూమిమీదకు వచ్చేవరకు అనుక్షణం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుందని అన్నారు. తనకు పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న ఆకాంక్షతో ఎన్నో నోములు నోచి, ఎంత మందో దేవుళ్లకు మొక్కుకుంటుందని చెప్పారు. ఎన్ని అవమానాలు భరించినా ఎన్ని కష్టాలు పడినా తన బిడ్డ సుఖమే తల్లి లక్ష్యమని అన్నారు. అలాంటి అమ్మను అందరూ ప్రేమించాలని, గౌరవించాలని, వృద్ధాప్యంలో తోడునీడలా ఉంటూ అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకోవాలని అప్పుడే అమ్మ అనే పదానికి అర్థం ఉంటుందని విద్యార్థులకు ఉద్బోధించారు గంటా నూకరాజు మాట్లాడారు.

## విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ బుక్ వర్క్

భీమునిపట్నం, మే 14, ప్రభాతవార్త



డా.బి.ఆర్.అంబేద్కర్ జీవీఎంసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొకర పద్మావతి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ బుక్‌లో 3,4,5 తరగతుల విద్యార్థులకు తెలుగు, మాథ్స్, ఇంగ్లిష్ సబ్జక్ట్ రోజు కొకటి చేయమని విద్యార్థులను ఇంటికి వెళ్లి తెలిపారు. అక్షిమాన్ కొరకు ఇంటింటికి వెళ్లి చేర్పించుకున్నారు. సెన్సెస్ అప్డేట్ ఇంటికి వెళ్లి రాసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.దుర్గా, లీలామణి, రమేష్ పాల్గొన్నారు.

## నేటి నుండి కృష్ణాపురం గ్రామ దేవత పైడితల్లమ్మ వారి పండుగ ఉత్సవాలు



పద్మనాభం, మే 14, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో కొలువైయున్న శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు 12 సంవత్సరాల తర్వాత ఈ పండగను జరుపుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. దేశ విదేశాలలో పనిచేస్తున్న మా గ్రామ ప్రజలు పైడితల్లి అమ్మవారిని దర్శించడం కోసం ప్రత్యేకంగా వస్తున్నారని దేశ సంరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జవానులు అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక సెలవులు తీసుకుని వస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా మా గ్రామ యువత కనివిని ఎరుగని రీతిలో అమ్మవారి పండగను భుజస్కంధాల మీద తీసుకొని జరిపించడం మాకెంతో గర్వంగా ఉన్నదని గ్రామ ప్రజలు యువతను కొనియాడారు ఖర్చుతో కూడుకున్న సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పద్మనాభం జంక్షన్ నుండి కృష్ణాపురం గ్రామం అంతా విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్య కాంతులతో విరాజిల్లుతుంది తెలిపారు. ఈ గ్రామ దేవతను దర్శించుకోవడానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలతోపాటు జిల్లాల నుండి కూడా ప్రత్యేకించి వస్తారని అమ్మ వారి ఆశీస్సులు తీసుకుంటారని గ్రామ ప్రజలు తెలిపారు.

## హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన వైఎస్ఆర్ జిల్లా జేసీ శివ శ్రీనివాస్

ముంచంగిపుట్టు, మే 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ ఆదివారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయం సందర్శించి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా అటుగా వెళుతున్న జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో వాహనాన్ని ఆపి కుటుంబ సమేతంగా దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు మండల కేంద్రంలో ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో భగవన్నామ స్మరణ చేయటంతో పాటు అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో మంచి కార్యక్రమని శ్రీ దుర్గాదేవి వర్తక సంఘం సభ్యులను ఆయన ప్రశంసించారు.

### ముంచంగిపుట్టు మండల కేంద్రంలో జై దుర్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం -భారీగా తరలివచ్చిన భక్తులు



ముంచంగిపుట్టు, మే 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు మండల దుర్గాదేవి వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని దేవాలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి హోమగుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల దుర్గాదేవి వర్తక సంఘం నాయకులతోపాటు వారి కుటుంబ సభ్యులు మండల కేంద్ర ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రత్యేక అన్న సమారాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న సందర్భంగా మండలంలో భక్తులు సుమారు 1000 మందికి పైగా భక్తులు పాల్గొని అన్న సమారాధనా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ చాలీసాను పాటిస్తూ ప్రత్యేక భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రామభక్తులు హనుమాన్ భక్తులు అంతా పాల్గొని శ్రీరామ నామ జపాన్ని పలుకుతూ తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం పురవీధుల్లో హనుమాన్ భక్తులు వర్తక సంఘం వారు అంతా భారీ ర్యాలీ నిర్వహించి జై హనుమాన్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ హిందూ ధర్మాన్ని కాపాడాలంటూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జై దుర్గ వర్తక సంఘం అధ్యక్షులు నారంశెట్టి కిషోర్ కుమార్ నారంశెట్టి రాజా, ఉన్న ప్రభాకర్ రావు ఇప్పిలి శ్రీనివాసరావు అందవరపు ప్రకాష్ రావు బోనం రవికుమార్ పాంగి అమర్ కల్లూరి నాగరాజు, బిబి చైతన్య సిందిరి మణికంఠ వైశ్యరాజ మధుసూదన్ రావు ఉస్మాన్ ఖాసీం సర్ని షణ్ముఖ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు మహిళలు, మండల కేంద్రంలో గల యువత అంతా కలిసి కులమత బేధాలు లేకుండా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలో గల పెద్దలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండల కేంద్ర వాసులతో పాటు మహిళలు అంతా భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆకట్టుకున్న నృత్యాలు



పాడేరు, మే 14, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన శతకం పట్టువద్ద అమ్మ వారీ విగ్రం, ఘటాలు, పాదాలు ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన పలు నృత్యప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. గరగల నృత్యం, థింసా నృత్యం, కేరళ కళాకారుల డప్పు వాయిద్యాలు, తదితర నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## అమ్మవారిని దర్శించుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు

పాడేరు, మే 14, ప్రభాతవార్త



అమ్మవారిని దర్శించుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు, మాజీమంత్రి కుర పాం ఎమ్మెల్యే పుష్పశ్రీ వాణి, పరీక్షిత్తు రాజ్, ఎస్టీ కమిషన్ సభ్యులు మత్యారస విశ్వేశ్వర రాజు, అనకాపల్లి జిల్లా డిఎస్పీ, కొర్ర రామ లక్ష్మి, వడిషా శంకర్ నాయక్, జర్ర అప్పారావు దర్శించుకోవడం జరిగింది. ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు సభ్యులు కొట్టగుళ్ళి రామారావు, తమర్భ ప్రసాద్ నాయుడు, వుప్పాల వెంకట రత్నం, బొదంగి బలం నాయుడు, యాదగిరి శ్రీనివాసరావు, కొట్టగుళ్లి రమేష్ నాయుడు, పాలసీ బలన్న, దేశిది బాబురావు, వేంగడ బలరాం మజ్జి, పోతురాజు, సాలుగు మోహన్ పాల్గొన్నారు.

జాతర ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు



పాడేరు, మే 14, ప్రభాతవార్త

మోదకొండమ్మ జాతర పురస్కరించుకొని ఎన్జీవో హోం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. ఆదివారం జాతర ప్రారంభం సందర్భంగా ఎన్జీవో హోం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో 152 మంది రోగులకు వైద్యాధికారి చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జాతరలో 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరాన్ని డిఎం అండ్ హెచ్ఓ జమాల్ భాష లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 16వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్యాధికారి వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఫార్మసిస్టులు సుధారాణి, సంజీవ్, ఎమ్మెల్ హెచ్పీలు పద్మజ, స్వప్న, మముతీ పాల్గొన్నారు.

## జాతరలో కార్నివాల్

పాడేరు, మే 14, ప్రభాతవార్త



ఐటీడీఏ కార్యాలయం వద్ద కార్నివాల్ ప్రారంభించిన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, కార్నివాల్ ఐటిడిఎ నుండి అమ్మవారి దేవాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పాడేరు ఎఎస్పీ ధీరజ్, ట్రైనీ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఎపివోలు వివిఎస్. ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు డిడి కొండలరావు, సిఐ సుధాకర్, సీతారాం, రాష్ట్రంలో ఉన్న వివిధ కళా బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మోదకొండమ్మ జాతర విజయవంతానికి అందరూ సహకరించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మే 14,ప్రభాతవార్త

పాడేరులో వేంచేసిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం జూనియర్ కళాశాల వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జె సుభద్ర, శాసన మండలి సభ్యులు కె భాగ్యలక్ష్మి, చెట్టి ఫాల్గుణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తదితరులు సాంప్రదాయ పద్ధతిలో తుడుము డప్పు వాయించి జాతర ఉత్సవాలు ప్రారంభం అయినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత 25 రోజులుగా ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం అమ్మవారి జాతర ఏర్పాట్లపై కృషి చేసారని, అందువలనే జాతర నిర్వహణ ఇబ్బందులు లేకుండా జరుగుతోందని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఐ.టి.డి.ఎ పిఒ వి.అభిషేక్ మాట్లాడుతూ గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలు జాతర సమయానికి తెరిపి ఇవ్వడం అమ్మవారి మహిమగా భావిస్తున్నా నని, ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసిందని, అంతా శుభ సూచకమని పేర్కొన్నారు. పాడేరు శాసనసభ్యులు మాట్లాడుతూ అమ్మవారిపై విశ్వాసం ఉంచితే కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అని, ఆమె జాతరలో పాలుపంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ అందించిన సహకారంకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, అరకు ఎమ్మెల్యే, ట్రైకార్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ జాతర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సహాయ కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఎఎస్పి కిషోర్, మెడికల్ కౌన్సిల్ తమర్బ నర్సింగరావు, ఆలయ కమిటీ కార్యదర్శి సింహాచలం నాయుడు, డిడి కొండలరావు, డిఇఓ సలీం భాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయం ప్రారంభం

పాడేరు, మే 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కీముడు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయాన్ని ప్రారంభించిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి పూజారులు కోడా లక్షుందొర, నీల కంటం నాయుడు, బోదం నాయుడు, శివలింగం నాయుడు, మర్రి చెట్టు చెంచమ్మ, పెద్దింటి లక్ష్మీ, కిమూడు చిన్ని, దేవి, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, భక్తులు ఈ సందర్భంగా కోడా సింహాద్రి మాట్లడుతూ దైవ భక్తివల్ల మానవ సంబంధాలు మెరుగు పడటమే కాకుండా, మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఎప్పుడైతే మానసిక ప్రశాంతత ఉంటుందో సక్రమమైన ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. గ్రామస్తులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వినోద్ రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, పప్పల చలపతిరావు



ఎస్.రాయవరం, మే 14, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ, తెదేపా సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, మాజీ ఎంపిపి వినోద్ రాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ నెల 5న వినోద్ రాజు తల్లి అరుణమ్మ మృతి చెందారు. ఆదివారం పెదకర్మ కార్యక్రమం జరుగగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు వినోద్ రాజు, సోదరుడు నవీన్ రాజులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.


## హత్య కేసులో నిందితుడు అరెస్ట్



ఎస్.రాయవరం, మే 14, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చీడిక గ్రామంలో శనివారం జరిగిన హత్య కేసులో నిందుతుడు చీడిపల్లి నాగేంద్ర వర్మను అరెస్ట్ చేసినట్లు నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ రావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే నిందుతుడు నాగేంద్ర వర్మకు హతురాలు రాజ్యలక్ష్మికి 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వారికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం కాగా, కొద్ది సంవత్సరాలు సజావుగా సాగిన కాపురంలో నిందుతుడు చెడు అలవాట్లకు, మద్యానికి బానిస అయ్యి భార్యను వేధించేవాడని, కట్నం కింద ఇచ్చిన 5లక్షల రూపాయలను తన వ్యసానాలకు వాడుకోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారడంతో కుటుంబ పోషనార్ధం పాయకరావుపేటలో గల సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్లో సేల్స్ ప్రమోటర్గా రాజ్యలక్ష్మి జాయిన్ అయ్యిందని, ఈ క్రమంలో అక్కడ పనిచేసే వ్యక్తితో తన భార్య చనువుగా ఉంటుందని, తరచూ తనతో వాట్సాప్ మెసేజ్లు చేస్తూ తనని మోసం చేస్తుందని అనుమానం పెంచుకున్న నాగేంద్ర తన ఫోన్ తీసుకుని గొడవ పెట్టుకోగా ఇరువురి మధ్య గొడవ తారాస్థాయికి చేరుకోవడంతో శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో కత్తిపీట చెక్కతో తలపై బలంగా కొట్టడంతో చనిపోయిందని, మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామని ఆయన తెలిపారు. ఈయన వెంట నక్కపల్లి ఎస్ఐ శిరీష, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హనుమత్ జయంతి



ఎస్.రాయవరం, మే 14, ప్రభాతవార్త

మండలంలోని దార్లపూడి గ్రామంలో ఘనంగా హనుమత్ జయంతోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారికి పంచామృత సేవ, లక్ష తమలపాకు, సింధూరం పూజ, విశేష పూజలు జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భారీ అన్నసమారాధన కావించారు. ఈ పండుగను పురస్కరించుకొని ఆలయంలో భక్తులు భజనలు చేసి స్వామివారిని స్తుతించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, ఇతర నాయకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్ర జయప్రదం చేయండి : టిడిపి

నక్కపల్లి, మే 14, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు పాదయాత్రకు సంఘీభావంగా టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ వంగలపూడి అనిత ఆధ్వర్యంలో కోటవురట్ల మండలం రామచంద్రపాలెం నుండి ఎండపల్లి వరకు సుమారు గా 7 కిలోమీటర్ల పాదయాత్ర సోమవారం మధ్యాహ్నం 3గం.కు ప్రారంభం కానున్నదని, ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిది అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, సమన్వయ కమిటీ సభ్యులు, మండల అనుబంధ కమిటీల ప్రెసిడెంట్, సెక్రటరీలు, నియోజకవర్గ అనుబంధ కమిటీల ప్రెసిడెంట్, సెక్రటరీలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి గంటా

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి వేడుకలు బాగా విశాఖపట్నం మధురవాడలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన సమాధాన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు ఆదివారం హాజరయ్యారు. ఈ మేరకు నేరుగా ఆయనే భక్తులకు ప్రసాదాలను అందజేశారు. ముందుగా ఆలయంలో అభయాంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు తన కుమారుడు సినీ నిర్మాత గంటా రవితేజ జనసేన నాయకులు చంద్రరావు పలువురు పార్టీ నాయకులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

### గుళ్లేపల్లి శివారు హిమగిరికాలనీ, రామగిరికాలనీ మధ్య

## రహదారి నిర్మాణం ఎప్పుడు చేస్తారు : మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి

మాడుగుల, మే 14, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోట పాడు మండలం గుళ్లేపల్లి గ్రామంలో ఆదివారం పర్యటిం చిన మాజీ శాసనసభ్యులు రామానాయు డు మాట్లాడుతూ గ్రామ శివారు పరిధిలోని హిమ గిరికాలనీ, రామగిరికాలనీ మధ్యలో రహదారి లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నా రు. ప్రజలు తమ సొంత నిధులతో కొంచెం గ్రావెల్‌తో చదును చేయించుకున్నారనీ అది కూడా ఈ మధ్య వర్షాలు కారణంగా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ముఖ్యంగా రవాణా పరంగా చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయనీ, పంటపొలాలకు రైతులు వెళ్లాలంటే చాలా కష్టంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రోడ్ నిర్మాణం విస్మరించారన్నారు. మాడుగుల నియోజకవర్గంలో మీ ప్రభుత్వం వచ్చాక అభి వృద్ధి విస్మరించారన్నారు. మంత్రి బూడి అధికారంలో ఉన్నారు కాబట్టి ఈ సమస్యను స్వీకరించి వెంటనే రోడ్ నిర్మాణం చేపట్టండనీ కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేముడుబాబు, మాజీ వైస్ సర్పంచ్ దేముడు బాబు, పోస్టుమాస్టర్ శ్రీరామ మూర్తి, నాయకులు రాళ్లపల్లి చిన్ననారాయణమూర్తి, మాజీ వార్డ్ మెంబెర్ డొంక రాము, రామచం ద్రరెడ్డి, వేచలపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యువగళం శతదినోత్సవ వేడుకలు



మాడుగుల, మే 14, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మాడుగుల మండలం ఘాటి రోడ్డు జంక్షన్ నుంచి మాడుగుల వరకు పాదయాత్ర నిర్వహించినట్టు మాడుగుల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలె ప్రసాద్ రావు ఆదివారం తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమం సోమవారం ఉదయం 9గం.కు మాడుగుల మండలంలో ఘాట్ రోడ్ నుండి మాడుగుల టౌన్ వరకు ర్యాలీగా పాదయాత్ర చేసి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రకు సంఘీభావం తెలపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు తదితరులు పాల్గొంటారు. కాబట్టి నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జిలు, ఎక్స్ ఎంపీపీలు, ఎక్స్ జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎక్స్ ఎంపీటీసీలు, సర్పంచులు, ఎక్స్ సర్పంచులు, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగు యువత, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## వ్యాధులతో మృతి చెందుతున్న పశువులు

### పట్టించుకునే వారే లేరేవరు? -దేశానికి వెన్నెముక రైతయితే రైతుకే వెన్నెముక పశువు

గూడెంకొత్తవీధి, మే 14, ప్రభాతవార్త



మండలంలోని దామనాపల్లి పంచాయతీ పరిధిలో సిగినాపల్లి, రాంనగర్ కాలనీలో అంతు చిక్కని వ్యాధులతో పశువులు మృతి మృత్యువాత పడుతున్నా యని గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయం చేసుకొని జీవనం సాగించే రైతులు అంతుచిక్కని వ్యాధితో దుక్కిటెడ్లు మృతి చెందుతుండడంతో అయోమయంలో పడ్డారు. ఇలా జరగడంతో జీవనోపాధికి భరోసా కోల్పోతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పశు వైద్యశాఖ అధికారులు స్పందించి గ్రామంలో వెంటనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెరి ప్రభాకర్ రావు అన్నారు. దేశానికి వెన్నెముక రైతైతే ఆ రైతుకు వెన్నెముక పశువులేనని వాటిని కాపాడుకొని సంరక్షించే బాధ్యతను మనందరిపై ఉందని తెలిపారు.

11 యేళ్లనాటి దాడి కేసులో..

# బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై వచ్చే నెల కోర్టులో విచారణ



**ముంబయి, మే 14:** పదకొండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ దాడి కేసులో బాలీవుడ్ నటుడు సైఫ్‌అలీ ఖాన్, మరో ఇద్దరిపై వచ్చే నెల విచారణ జరగనున్నది. ముంబయిలోని ఓహోటల్‌లో దక్షిణాఫ్రికాకు చెందిన ఓ వ్యాపారవేత్త, అతడి మామపై దాడి జరిగిన విషయం తెలిసిందే. సెక్షన్ 325, సెక్షన్ 25కింద బాలీవుడ్ నటుడు సైఫ్‌అలీ ఖాన్, అతడిఇద్దరు స్నేహితులు షకీల్‌లడక్, బిలాల్‌అమ్రోయిపై గతనెల 24న అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అభియోగాలు నమోదుచేశారు. ఈ కేసులో వచ్చే నెల 15 నుంచి నిందితులపై విచారణ మొదలు కానున్నదని, ఈ మేరకు వారికి కోర్టు సమన్‌లు జారీ చేసింది. 2012 ఫిబ్రవరిలో ముంబయిలోని ఫైవ్‌స్టార్ హోటల్‌లో సదరు వ్యాపారవేత్త ఇక్బాల్‌మీర్ వర్మకు నటుడు సైఫ్‌అలీఖాన్ అతడి ఇద్దరు స్నేహితులతో గొడవ జరిగింది. అయితే ఈ కేసులో ఆ ముగ్గురిని పోలీసులు అరెస్టు చేయగా, నిందితులు ఆవెంటనే బెయి ల్‌పై విడుదలయ్యారు. నటుడు సైఫ్‌అలీఖాన్, అతడి స్నేహితులు తనతో గొడవ పడ్డారని, ఆ క్రమంలోనే సైఫ్‌అలీఖాన్ తన ముక్కుపై గుద్దడంలో గాయమైందని చేసిన ఫిర్యాదు మేరకు 2012 డిసెంబరు 21న చార్జిషీటు నమోదు చేశారు.

# చీటింగ్‌కేసులో దంపతులకు 12,640 యేళ్ల జైలు

## సంచలన తీర్పువెలువరించిన థాయ్ క్రిమినల్ కోర్టు

**బ్యాంకాక్, మే 14:** పొదుపుపేరుతో ప్రజలను నమ్మించి కోట్లు వసూలుచేసి చివరకు బోర్డు తిప్పేసిన ఒక జంటకు థాయిలాండ్ క్రిమినల్‌కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సింగపూర్‌స్ట్రెయిట్‌టైమ్స్ ప్రకారం పొదుపుపథకం పేరుతో ఆన్‌లైన్‌లో పోంజీస్కీంద్వారా ప్రజలను మోసం చేసినందుకుగాను దంపతుల్లో ఒక్కొక్కరికీ 12,640 సంవత్సరాలజైలుశిక్ష విధించింది. వాంటనీ తిప్పావెత్; మేతిచన్నా పాంజీ దంపతులు 2019లో ఆన్‌లైన్‌లో పోంజీ స్కీమ్‌ద్వారా మోసానికి పాల్పడ్డారు. తయ దగ్గర సొమ్ములుపెట్టుబడిపెడితే 96శాతం రిటర్నులు ఇస్తామని, స్వల్పకాలంలోనే మిలియనీర్లు కావాలంటే తమ పోంజీ పథకంలో చేరాలని ఫేస్బుక్, ఇతర సోషల్‌మీడియాల్లో ప్రచారం చేసారు. అయితే ఈస్కామ్‌లో దంపతులతోపాటు



మరో ఏడుగురు వ్యక్తులుప్రముఖ పాత్రనుపోషించారు. ఈ దంపతులు 2019 మార్చినుంచి అక్టోబరునెలమధ్యలో తమ స్కీమ్‌నిజం అని నమ్మించేలా పోంజీ పథకం గురించి తెలియజేస్తూ రకరకాల నకిలీ వీడియోలు సోషల్‌మీడియాలో షేర్‌చేసారు. తమ సంస్థ నిజాయితీ గురించి ప్రజలకు తెలియజేస్తూ తరచూ నకిలీ వీడియోలను ఆన్‌లైన్‌లోపోస్టుచేసేవారు.

తమకు వచ్చిన డబ్బులతో ఒక నగల దుకాణం కొన్నామంటూ రకరకాల బంగారు ఆభరణాలను ధరించి వీడియోలు షేర్‌చేసారు. నగలు దుకాణం మాత్రమేకాదు నగలు కూడా నకిలీవేనని తేలింది. అది జ్యూయెలరీషాప్ కాదు ఇది ఆఫీస్‌లోని ఒకగదినే జ్యూయలరీ షాప్‌గా తయారుచేసారు. నగలషాప్ అనుకునే విధంగా నకిలీ వీడియో తయారుచేసారు. దీనితో సుమారు 2500మందికిపైగా ఈ స్కీమ్‌లోచేరారు. సుమారు 51.3 మిలియన్ డాలర్లు పెట్టుబడులు వచ్చాకి ఈ దంపతులు బోర్డుతిప్పేసారు. దీనితో ఇన్వెస్టర్లు పోలీసులకు ఫిర్యాదులుచేసారు. వీరిపై కేసునమోదుచేసి దర్యాప్తుచేసి నిందితులను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. విచారణజరిపిన థాయిలాండ్‌క్రిమినల్‌కోర్టు వీరికి 12,640 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో ఈ శిక్షను 5056 ఏళ్లకు తగ్గించింది. అయితే వాంటనీ తిప్పావెత్; మేతిచిన్నపాంజీ దంపతులు థాయిలాండ్ చట్టంప్రకారం ఒక్కొక్కరు 20 ఏళ్లమాత్రమే జైలుశిక్ష అనుభవిస్తారని తెలుస్తోంది.

# పేట్రియాట్ రక్షణ వ్యవస్థలతో రష్యా క్షిపణుల కూల్చివేత

**క్యీవ్, మే 14:** రష్యాతో యుద్ధంచేస్తోన్న ఉక్రెయిన్‌కు ఆయుధసాయం అందిస్తున్న అమెరికా ఇపుడు ఉక్రెయిన్‌కు పేట్రియాట్ అనే గగనతల రక్షణ వ్యవస్థను పంపించింది. ఈ రక్షణ వ్యవస్థను ధ్వంసంచేసేందు రష్యా తీవ్రంగా యత్నించి విఫలం అయింది. పేట్రియాట్రిక్ వ్యవస్థలపై దాడికి హైపర్‌సోనిక్ క్షిపణులనుప్రయోగించి విఫలమయింది. రష్యాప్రయోగించిన హైపర్‌షోనిక్ క్షిపణులను పేట్రియాట్‌వ్యవస్థలతో ఉక్రెయిన్ కూల్చివేసింది. అమెరికా నుంచి ఈక్షిపణి వ్యవస్థ ఉక్రెయిన్ దళాలకు అందిన కొద్ది రోజుల్లోనే విజయవంతంగా వినియోగించింది. రాజధాని క్యీవ్ వెలుపల మొహరించిన పేట్రియాట్ వ్యవస్థనుంచి వెలువడిన సంకేతాని పసిగట్టిన రష్యా సైన్యం వీటిపై కింజల్ హైపర్‌షోనిక్ క్షిపణులను గురిపెట్టిందని అమెరికా దళాలు వెల్లడించాయి. రాడార్ రాబోతున్న ముప్పును ముందుగానే గ్రహించింది. తక్షణమే ఈక్షిపణులను మైకలోవ్‌ప్రాంతంలో పేట్రియాట్ ఇంటర్‌సెప్ట్ మిసైల్స్ అడ్డగించాయి. మే 4న ఈ ఘటన జరిగిందని ఉక్రెయిన్ వైమానికదళ కమాండర్ స్వయంగాప్రకటించారు. పెంటగాన్ ప్రెస్ కార్యదర్శి బ్రిగేడియర్ జనరల్ పాట్రిక్‌రైడర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ పేట్రియాట్ వ్యవస్థతో కింజల్ క్షిపణిని అడ్డుకుందనితెలిపారు. అమెరికా సరఫరాచేసిన పేట్రియాట్‌క్షిపణులు గతనెలలో ఉక్రెయిన్‌కు చేరాయి. వీటితో తమ గగనతలం సురక్షితమని క్యీవ్ వెల్లడించింది. యుద్ధవిమానాలు, ప్రత్యర్థి క్షిపణులను లక్ష్యంగాచేసుకుని



దాడినిచేస్తాయి. ఇటీవలికాలంలో రష్యా విచక్షణారహితంగా క్షిపణులతో విరుచుకుపడి ఉక్రెయిన్‌లోని వివిధ నగరాలను ధ్వంసంచేస్తున్న సంగతి తెలిసిందే. విద్యుత్, తాగునీటిసౌకర్యాలపైనే దాడులుచేస్తోంది. పేట్రియాట్ క్షిపణి వ్యవస్థ ఇపుడు సుదూర లక్ష్యాలను గుర్తించేందుకు శక్తివంతమైన రాడార్లతో ఉంది. బాలిస్టిక్ క్షిపణులతోపాటు శక్తివంతమైన ఆయుధాలను అడ్డగించే సామర్థ్యం వీటికి ఉంది. కానీ రాడార్ సంకేతాలతో పేట్రియాట్ వ్యవస్థను శత్రువులు గుర్తిస్తాయి. క్రెమ్లిన్‌ప్రతినిధి అయిన దిమిత్రి పెస్కోవ్ గతంలోనే తమకు పేట్రియాట్ క్షిపణి వ్యవస్థ ధ్వంసంలక్ష్యమని చెప్పారు. ఉక్రెయిన్‌కు అమెరికా ఒకటి, జర్మనీ మరోటి పేట్రియాట్ వ్యవస్థలను పంపించింది.



# మహారాష్ట్రలో 100% అవినీతి ప్రభుత్వం

## కర్ణాటక తరహాలోనే ఎంవిఎ భారీ విజయం ఖాయం

### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్

**ముంబయి, మే 14:** కర్ణాటకలో 40శాతం కమీషన్ల ప్రభుత్వం నడిచిందని ఆరోపణలు వస్తే ప్రస్తుతం మహారాష్ట్రలో 100శాతం అవినీతి నడుస్తున్న ప్రభుత్వం కొనసాగుతోందని ఉద్ధవ్‌థాకరే శివసేన వర్గం నేత సంజయ్‌రౌత్ ప్రకటించారు. ఎంవిఎ కూటమినేత ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌ను ఆయన నివాసంలో కలిసిన అనంతరం సంజయ్‌రౌత్ మీడియాతోమాట్లాడారు. 11నెలల ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతిని పెంచి పోషిస్తోందని, సుప్రీంకోర్టు తీర్పు ఎంవిఎకు ఊరటనిచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతిమయం అయిందని, ఖచ్చితంగా ఓటమి ఖాయం అని తెలిపారు. రానున్న రోజుల్లో వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సీట్ల వాటాలను కూడా చర్చిస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ మాత్రమే కాదని, దేశంలో మొత్తంప్రతిపక్షం విజయం సాధించినట్లయిందని సంజయ్‌రౌత్ కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపట్ల వ్యాఖ్యలుచేసారు. కర్ణాటకలో శతాధిక వర్ష పార్టీ విజయం సాధించినట్లే మహారాష్ట్రలో కూడా మహావికాస్ అగాడి భారీ మెజార్టీతో గెలుస్తుందని జోస్యం చెప్పారు.

# బిజెపి ఒత్తిళ్లు, డబ్బు ప్రభావమే నా ఓటమికి కారణం

## మాజీ సిఎం జెగదీశ్ షెట్టార్

**న్యూఢిల్లీ, మే 14:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్‌షెట్టార్ బిజెపినుంచి రాజీనామాచేసి కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో డబ్బులు, ఒత్తిళ్ల కారణంగానే తాను హుబ్లి ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గంలో ఓటమి చవిచూసానన్నారు. లింగాయత్‌లలో మంచి పలుకుబడి కలిగిన షెట్టార్ బిజెపి అభ్యర్థి మహేశ్ తెంగినాకాయ్‌పై 34 వేల ఓట్ల ఆధిక్యతతో ఓటమి చవిచూసారు. అయితే తాను బిజెపికి రాజీనామా చేసిన కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఆపార్టీకి లింగాయత్ ఓటుబ్యాంకు ఎంతో సహకరించిందని, కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో 20 నుంచి 25 స్థానాల్లో విజయానికి మార్గం వేసిందన్నారు. ప్రత్యర్థి ఎన్నికల్లో ఒక్కొక్కరికి రూ.500, రూ.1000 నోట్లు పంపిణీచేసారన్నారు. గడచిన ఆరు ఎన్నికల్లో తాను ఎప్పుడూ సొమ్మును వినియోగించలేదన్నారు. ఎప్పుడూ ఓటర్లకు డబ్బులు ఇవ్వలేదన్నారు. మొట్టమొఆదటిసారి తన నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కరెన్సీ నోట్లు ఓటర్లకు ఎరవేసారన్నారు. గడచిన వారం రోజులనుంచి కాంగ్రెస్ పార్టీ 130 నుంచి 140స్థానాల్లో గెలుస్తుందని ముందుగానే చెప్పానన్నారు. ప్రజలనుంచి మంచి స్పందన వచ్చిందని, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత



అండర్‌కరెంట్‌గా ఉందని అన్నికులాలకు చెందిన ప్రజలు కూడా తనకు ఓటువేసేందుకు కృషిచేసారన్నారు. కాంగ్రెస్, జగదీశ్‌షెట్టార్ భారీ మెజార్టీతో గెలుస్తారనే భావించామన్నారు. ఎన్నికల్లో డబ్బుపంపిణీ ఎంతో ప్రభావిం చూపిస్తుందని అదే తన ఓటమికి కీలకంగా మారిందన్నారు. తనను ఓడించేం దుకు బిజెపి ఎంతో శ్రమించిందని, మొత్తం నేతలందరూ జగదీశ్‌షెట్టార్‌నే టార్గెట్ చేసారని చెప్పాడు. నన్ను ఓడించాలని బిజెపిచూస్తే మొత్తం రాష్ట్రంలోనే ఓటమి పాలయిందని మాజీ సిఎం చెప్పారు. తనను కించపరిచి అవమానించినందునే తాను పార్టీకి దూరం అయినట్లు చెప్పారు. అయితే బిజెపి మాజీ సిఎం యెడియూరప్ప మాత్రం షెట్టార్ పార్టీ మారి తప్పుచేసారని చెప్పడం ఎంతమాత్రం సరికాదన్నారు. ఆయనకు రాజ్యసభ సభ్యత్వం ఇస్తామన్నామని, కేంద్ర మంత్రిని చేయాలన్న లక్ష్యంతో హైకమాండ్ ఉందని, అమిత్‌షా స్వయంగా మాట్లాడారని అన్నారు. అయినా కూడా షెట్టార్ పార్టీ మారి పోటీచేసి ఓటమి ఎదుర్కొనాల్సి వచ్చిందని గుర్తు చేసారు.

# భర్తను హత్యచేసి అతడిపైనే పుస్తకం



**వాషింగ్టన్, మే 14:** భర్తను చాలా తెలివిగా ప్లాన్ చేసి చంపేసింది. ఆ తర్వాత భర్తను కోల్పోయిన స్త్రీ ఎలా లైఫ్‌ని లీడ్ చేసేందుకు ఇబ్బంది పడిందో వివరిస్తూ ఓపుస్తకం రాసింది. తాను ఎంతగానో తన భర్తను మిస్సవుతున్నట్లు ఆ పుస్తకంలో కలరింగ్ ఇచ్చింది. ఆ పుస్తకం తనలాంటి ఆడవాళ్లకు ఓదార్పు అందిస్తుందని చెప్పింది. అమెజాన్‌లో ఈ పుస్తకాన్ని మంచి ప్రమోషన్ ఇచ్చి మరీ సేల్స్ చేసింది. తీరా పోలీసులు అసలు నిందితుడు ఎవరో తెలుసుకుని కంగు తిన్నారు. ఈ ఘటన అమెరికా చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే కౌరీ డార్టెన్ రిచిన్స్ అనే మహిళ తన భర్త ఎరిక్ చనిపోయాడంటూ ఓ రోజు రాత్రి అకస్మాత్తుగా పోలీసులకు ఫోన్ చేసింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కూడా అతడు మరణించినట్లు ధృవీకరించారు. పోలీసులు కూడా సహజ మృతిగానే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోస్ట్‌మార్టంలో ఫెంటానిల్ అనే డ్రగ్ ఓవర్ డోస్ వల్లే చనిపోయినట్లు తేలింది. దీంతో పోలీసులు చాలా రహస్యంగా ఈ కేసును విచారించడం ప్రారంభించారు. సదరు జంటకు ముగ్గురు పిల్లలుకూడా. తన భర్త మరణించిన ఒక ఏడాది తర్వాత ఓ పుస్తకాన్ని సైతం ప్రచురించింది. ఇది ప్రియనమైన వ్యక్తిని కోల్పోయిన కష్టమైన అనుభవం నుంచి పిల్లలను సున్నితంగా మార్గనిర్దేశం చేసేలా భరోసాఇచ్చే పుస్తకం అని అమెజాన్‌లో వివరణ ఇచ్చింది. ఇదిలా ఉండగా ఆ రోజు రిచన్స్ భర్త చనిపోయే రోజు రాత్రి ఆ ఇద్దరు ఇంటిలో వాలంటైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే భర్తలో చలనం లేదని, అందుకోసం రకరకాలుగా ప్రయత్నించినా ఫలితం కనిపించలేదని పోలీసు లకు కాల్ చేసింది. ఆరోజు అతను మిక్స్‌డ్ వోడ్కా డ్రింక్ తీసుకున్నాడని పోస్ట మార్టం రిపోర్ట్‌లో తేలింది. అంతకు మునుపు మూడురోజుల ముందే రిచన్స్ హైడ్రోకోడోన్ మాత్రలు కొనుగోలు చేసినట్లు తేలింది. అలాగే వైద్యుల కూడా పోస్టుమార్టంలో ఎరిక్‌అయిదు రెట్లు హైడ్రోకోడోన్ అనే ప్రాణాంతక మందులు సేవించినట్లు తెలిపారు. దీంతో పోలీసులు ఎరిక్ మరణించి ఏడాది తర్వాత పక్కాగా సాక్ష్యాధారాలను సేకరించి మరీ ఎరిక్‌ను అరెస్టు చేశారు. అంతేగాదు రిచిన్స్ తన భర్త చనిపోయిన తర్వాతరోజే తనస్నేహితులకు పెద్ద పార్టీ కూడా ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. తదితర ఆధారాలతో రిచన్స్ తన భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.



# మహారాష్ట్రలో ఇరువర్గాల ఘర్షణ ఒకరు మృతి, 8 మందికి గాయాలు

**ముంబయి, మే 14:** మహారాష్ట్రలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో ఒకరు మృతి చెందగా, 8 మంది గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు. అకోలా జిల్లాలోని ఓల్డ్‌సిటీలో ఈ ఘర్షణలు చెలరేగాయి. పరిస్థితులు మరింత దిగజారకుండ జిల్లా అధికార యంత్రాంగం ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించింది. అకోలా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సందీప్ ఘుఘే తెలిపారు. చనిపోయిన వ్యక్తిని 40 ఏళ్ల విశాల్ గైక్వాడ్‌గా గుర్తించారు. ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే విశాల్ రాళ్లదాడిలో తీవ్రంగా గాయపడి దుర్మరణం చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఘర్షణ జరిగిన ఇరువర్గాలతో చనిపోయిన వ్యక్తికిఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇప్పటివరకు ఈ ఘటనతో సంబంధం ఉన్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## దేశభక్తితో ఉన్నందుకు శిక్ష : సిబిఐ తనిఖీలపై సమీర్ వాంఖడే



**న్యూఢిల్లీ, మే 14:** దేశభక్తితో ఉన్నందుకు సిబిఐ దాడుల రూపంలో బహుమతి లభించిందని మాదకద్రవ్యాల నిరోధకశాఖ మాజీ అధికారి సమీర్ వాంఖడే పేర్కొన్నారు. షారుఖ్‌ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ డ్రగ్స్ కేసులో అరెస్టయిన సమయంలో రూ.25 కోట్లు డిమాండ్ చేసినట్లు సమీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన నివాసంపై సిబిఐ దాడులు నిర్వహించింది. దీనిపై సమీర్ స్పందిస్తూ తన భార్యాబిడ్డలతో ఇంట్లో ఉన్నప్పుడే 18 మంది అధికారులు వచ్చి తనిఖీలు చేశారని వెల్లడించారు. 18 మంది సిబిఐ అధికారులు నా ఇంట్లో 12 గంటలపాటు తనిఖీలు చేశారు. ఆ సమయంలో నా భార్య పిల్లలు ఇక్కడే ఉన్నారు. వారికి రూ.23,000 నగదు, కొన్ని ఆస్తి పత్రాలు దొరికాయి. ఆ ఆస్తులు నేను సర్వీసులో చేరడానికి ముందే లభించాయి అని వాంఖడే పేర్కొన్నారు. ఈ దాడుల సమయంలో సిబిఐ తన భార్య క్రాంతి వదన నుంచి ఫోన్‌ను తీసుకొన్నట్లు వివరించారు. దీంతోపాటు నా సోదరి యాస్మిన్ ఇంటి నుంచి రూ.28,000, నా తండ్రి ఇంటి నుంచి రూ.28,000, నా మామయ్య ఇంటి నుంచి 1,800 రికవరీ చేశారన్నారు. ఆర్యన్‌ఖాన్ కేసులో లంచం డిమాండ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వాంఖడేతో సహా మరో ముగ్గురు అధికారులకు సంబంధించిన 29 చోట్ల సిబిఐ తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలు ముంబయి, ఢిల్లీ, రాంచీ, కాన్పూర్‌లో జరిగాయి.

# నేను దేశానికి ప్రాతినిధ్యం వహించే సమయానికి నువ్వు పుట్టలేదు

## ఆర్మీ అధికారికి ఇమ్రాన్ కౌంటర్

**ఇస్లామాబాద్, మే 14:** అల్‌ఖదీర్ ట్రస్ట్ అవినీతి కేసులో అరెస్టయిన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ఇస్లామాబాద్ హైకోర్టులో ఊరట లభించిన విషయం తెలిసిందే. ఆయనకు రెండు వారాల బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలై ఇంటికి చేరుకున్నారు. మూడు వేర్వేరు కేసుల్లో ఆయనకు తాత్కాలిక ఉపశమని లభించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అవినీతి నిరోధక సంఘం కస్టడీ నుంచి విడుదలైన తర్వాత జాతిని ఉద్దేశించి ఇమ్రాన్ తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా సైన్యంపై ఇమ్రాన్ తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా సైన్యంపై ఇమ్రాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని పూర్తిగా గందరగోళంలో పడేయకుండా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి రాజకీయాల్లోకి రావాలని ఎద్దేవా చేశారు. తన పార్టీని నాశనం చేయడానికి సైన్యం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. సైన్యం చర్యలు ఇప్పటికే దేశాన్ని విపత్తు అంచుకు తీసుకొచ్చాయని, ఇప్పటికైనా పాకిస్తాన్ తెహ్రిక్ ఇ ఇన్సాఫ్ వ్యతిరేక విధానాన్ని సమీక్షించుకోవాలని సూచించారు. అలాగే తనను కపటవేషధారి అంటూ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ మేజర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. నేను



చెప్పేది వినండి డిజి నేను ప్రపంచంలో నా దేశానికి ప్రాతినిధ్యం వహించి మంచి పేరు సంపాదించినప్పుడు మీరు ఇంకా పుట్టలేదు. కపటవేషధారి అని, ఆర్మీ వ్యతిరేకి అని మాట్లాడినందుకు మీరు సిగ్గుపడాలి. మిలిటరీ మీడియా విభాగం ఐఎస్‌పిఆర్ ఎప్పుడూ అలాంటి మాటలు చెప్పలేదని అన్నారు. మీరు రాజకీయాల్లోకి ఎందుకు రాకూడదు. సొంత పార్టీ ఎందుకు పెట్టుకోకూడదు. ఇంత పనికిమాలిన ఆరోపణలు చేసే హక్కు నీకు ఎవరు ఇచ్చారు. నేను చేసినంతగా సైన్యానికి ఎవరు హాని చేయలేదని చెప్పడానికి సిగ్గు ఉందా? మీరు మమ్మల్ని చితకబాదారు. తాను ప్రధానిగా ఉన్నప్పుడు పాకిస్థాన్ ఆర్మీ ఇమేజ్ బాగానే ఉందా? లేదా? అప్పుడు ప్రజలు సైన్యాన్ని ఇష్టపడ్డారు. ఒక ఆర్మీ చీఫ్ నాకు వెన్నుపోటు పొడిచి పాకిస్తాన్‌లోని అత్యంత అపఖ్యాతి పాలైన అవినీతిపరులను అధికారంలోకి తీసుకువచ్చినప్పుడు ప్రజలు సైన్యాన్ని విమర్శించడం ప్రారంభించారు అని ధ్వజమెత్తారు.

# నెక్ట్స్ ప్రధానిని ప్రజలే నిర్ణయిస్తారు: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, మే 14:** కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయం సాధించడంతో నెక్ట్స్ ప్రధాని రాహుల్‌గాంధీ అని జోస్యం చెబుతున్నారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా. దాన్ని నిర్ణయించేది ప్రజలేనని ప్రియాంకగాంధీ వాద్రా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో రావడం మా బాధ్యతను మరింత పెంచింది. మేము కొన్ని హామీలతో ప్రజల వద్దకు వెళ్లాం, ముందు వాటిని నెరవేర్చాలన్నారు. ముందుగా ప్రజల కోసం పనిచేయాలి. ఆ తర్వాత ఏం జరుగుతుందో వారే చెబుతారని అన్నారు. అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేలా ప్రతిపక్షాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడని వాళ్లను, ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నించే రాజకీయాలు ఇకపై దేశంలో పనిచేయమన్నారు. అలాంటిదే హిమాచల్‌లో కూడా చూశామని అన్నారు. కన్నడ ప్రజలు తమ సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారాన్ని కనుగొనే వారినే కావాలనుకుంటున్నారని అన్నారు. ఇదిలా ఉండగా ఈ ఎన్నికల ఫలితాలు ప్రధాని మోడీకి వ్యతిరేకమని చెప్పేందుకు సంకేతమని కాంగ్రెస్ సిద్ధరామయ్య అన్నారు. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలకు ఇది మైలురాయి అవుతుందన్నారు. బిజెపియేతర పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి బిజెపిని ఓడించేలా చూస్తామని, రాహుల్ గాంధీనే నెక్ట్స్ ప్రధాని అవుతారని భావిస్తున్నా అని సిద్ధరామయ్య అన్నారు. ఈ మేరకు ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ అండగా నిలుస్తోందన్నారు. కర్ణాటకలో పేదలు క్రోనీ క్యాపిటలిస్టులను ఓడించారు. నాకు బాగా నచ్చిన విషయం ఏమిటంటే మనం ద్వేషంతో యుద్ధం చేయలేదు. ప్రేమతో ఎన్నికల్లో పోరాడామని అన్నారు. కాగా కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 224 సీట్లకు గాను కాంగ్రెస్ 135 సీట్లు గెలుచుకోగా, బిజెపి 66 స్థానాలు గెలుచుకుంది.

# రూ.24 కోట్ల విలువైన నిషేధిత విదేశీ సిగరెట్లు స్వాధీనం



**ముంబయి, మే 14:** ముంబయిలోని ఒక గోదామునుంచి పంపిణీకి సిద్ధంగా ఉంచిన 24 కోట్ల విలువైన నిషేధిత విదేశీ సిగరెట్లను డిఆర్ఐ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 1.2 కోట్ల సిగరెట్లను స్వాధీనంచేసుకున్నట్లుప్రకటన జారీచేసింది. వీటిని ఇతర ప్రాంతాలకు అక్రమంగా స్మగ్లింగ్‌చేసేందుకు వీలుగా గోదాములనుంచి రవాణాకు సిద్ధంచేస్తున్న సమయంలో కీలక సమాచారం చేరడంతో డిఆర్ఐ దాడులుచేసి స్వాధీనంచేసుకుంది. ఆర్షియా ఫ్రీట్రేడ్ వేర్‌హౌసింగ్‌జోన్‌వద్ద అన్ని క్లియరెన్సులకోసం ఉంచినట్లు తేలింది. ఈ కంటైనర్‌పై సమాచారం అందినప్పటినుంచి నిరంతర నిఘాను ఉంచింది., కంటైనర్ నవ్‌షేవా పోర్టునుంచి బయలుదేరి ఒక ప్రైవేటు గోడోన్‌కు వెళ్లిందని, ఆ గోడౌన్ అర్షియా ఎఫ్‌టిడబ్ల్యుజడ్‌పరిధిలోనిదని తేల్చారు. వెంటనే గోడౌన్ వద్ద డిఆర్ఐ అధికారులు కంటైనర్‌ఖు పట్టుకుని మొత్తం సీజ్‌చేసారు. 40 అడుగుల కంటైనర్ మొత్తం విదేశీ తయారీ సిగరెట్లతో నిండి ఉంది. దేశంలో దిగుమతిపై వీటికి నిషేధం ఉంది. భారత ప్రమాణాలకు అనుగుణంగా లేనందున వీటిపై ఆంక్షలు విదించినట్లు డిఆర్ఐ అధికారులు చెప్పారు. కంటైనర్‌నుంచి అన్‌లోడ్‌చేసి వాటిని క్లియరెన్స్‌చేసిన పత్రాలరూపంలో వాటిని స్మగ్లింగ్‌చేసేందుకు సిద్ధంచేసినట్లు తేలింది. ఈ గౌడోన్‌లో ఇప్పటికే అందుకు సంబంధించిన ఉత్పత్తులను సిద్ధంచేసారు. మరోచోట దాడుల్లో 13 లక్షల విదేశీ సిగరెట్లను స్వాధీనంచేసున్నారు. ఇదే సిండికేట్ వీటిని విదేశాలనుంచి దిగుమతులుచేసుకుని స్మగ్లింగ్‌చేస్తోంది. వీటిని కంపెనీకి చెందిన మరో గోడౌన్‌లో సిద్ధంచేసినట్లు డిఆర్ఐ ప్రకటన విడుదలచేసింది.

# ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 14:** ప్రపంచదేశాల్లో మహమ్మారివైరస్ ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది. చిన్న దేశాల్లో అయితే ఈ ఉప వేరియంట్లు మరింతగా సతమతం చేస్తున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 68.74 లక్షలమందిచనిపోయారు. మరో 38,994 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్ల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6300 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6318 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లోలమంది చనిపోయారు. మరో 15,617 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.08 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,122 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,965 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితుల్లో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,187 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,611 మంది చనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉంటే మరో 1,39,7823 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1272, మృతులు 3

## దేశంలో మొత్తం బాధితులు 4,49,80,674

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1272 కేసులు



నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,80,674కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,33,389మంది కోలుకోగా 15,515మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,770చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,328కి చేరగా, 80,18,819మంది వరకు కోలుకున్నారు. 1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,03,223కి చేరింది. అందులో 68,27,079మంది కోలుకున్నారు. 71,893మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,739కి చేరింది. అందులో 40,47,022 మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,280కి చేరింది. అందులో 35,71,677 మంది కోలుకున్నారు. 38,075 మంది మరణించారు.

# ‘పుష్ప’కు డ్రీమ్‌గర్ల్ ప్రశంసలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ‘పుష్ప’తో పాన్‌ఇండియాస్టార్‌గా మారారు.. ప్రేక్షకులతోపాటు స్టార్స్, సెలబ్రిటీల ప్రశంసలు కూద అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా, తాజాగా బాలీవుడ్ డ్రీమ్ గర్ల్ హేమమాలిని ఒక ఇంటర్వ్యూలో అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించటం విశేషం..అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప’ సినిమా చాలా బాగా నచ్చిందనిపేర్కొన్నారు. పుష్పగా అల్లు అర్జున్ లుక్ చూసి ఆశ్చర్య పోయానని అన్నారు. తాను గతంలో అల్లు అర్జున్‌ను ఇతర సినిమాల్లో చూసిన సమయంలో అతడు చాలా స్టైల్‌గా కన్పించాడని అన్నారు. అలాంటి హారో పుష్ప సినిమా కోసం అంతగా మారటం చూసి ఆశ్చర్య పోయానని తెలిపార. అందంగా స్టైల్‌గా ఉన్న సినిమా




ల్లోనే కాకుండా లుంగీ కట్టి మాస్‌లుక్‌లో కన్పించినా కూడ అల్లు అర్జున్ నచ్చాడని అన్నారు. అతను ఎలా ఉన్నా కూడ హీరోగానే ఉన్నాడు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతు న్నాయి.. కాగా అల్లు అర్జున్ తాజాగా పుష్ప 2 షూటింగ్‌లో బిజీగాఉన్నారు. సుకుమార్ దర్శ కత్వం వహిస్తున్నారు.. పుష్పకు అంతకు మించి అన్నట్టుగా పుష్ప2 అంచనాలను మేకర్స్ భారీగాపెంచేస్తున్నారు.కాగా వెయ్యికోట్ల బడ్జెట్‌తో వచ్చే ఏడాది పుష్ప2 ప్రేక్షకుల ముందుకు ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

# మాస్ మహారాజా బిజీ..

మాస్ మహారాజా రవితేజ తాజాగా టాలీవుడ్‌లో స్పీడ్‌గా సినిమాలు చేస్తూ ఉన్నారు.. ఏడాదిలో దాదాపు మూడు సినిమాలు అభిమానులు, ప్రేక్షకులకు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ఏడాదిలో వాల్తేరు వీరయ్య, రావణాసుర సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు.. వాల్తేరు వీరయ్య సినిమాలో మెగాస్టార్ చిరంజీవితోఆపటు స్క్రీన్‌షేర్‌చేసుకుని బ్లాక్‌బస్టర్ అందు కున్నారు. ప్రస్తుతం ఆయన టైగర్‌నాగేశ్వరరావు బయోపిక్ షూటింగ్‌ను ముగించే దశలో ఉన్నారు. ఈ సినిమా ఈఏడాదిలోనే రిలీజ్ కానుంది..పీరియాడిక్ జోనర్‌లో పాన్‌ఇండియా మూవీగా



తెరకెక్కుతోంది.. ఈమూవీతో కూడ ఆయన మరో బ్లాక్‌బస్టర్ మూవీని సొంతం చేసుకోవాలనే గట్టినమ్మకంతో ఉన్నారని తెలిసింది.. కాగా ప్రస్తుతం కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రవితేజ ఒక మూవీ చేస్తున్నారు.. ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. తాజాగా రెగ్యులర్‌షూటింగ్ స్టార్ట్ చేసినట్టు తెలిసింది.. ఈచిత్రంలో రవితేజకు జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటిస్తోంది.. ఈచిత్రానికి ‘డేగ’ అనేటైటిల్ పరిశీలనలోఉన్నట్టు సమాచారం..పూర్తి సస్పెన్స్ జోనర్‌లో ఈచిత్రాన్ని దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్నట్టు తెలిసింది.. ఈ మూవీని వీలైనంత త్వరగా ఈ ఏడాదిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది..

# ‘విరూపాక్ష’కు అనూహ్య స్పందన

యంగ్ సెన్సేషన్ సాయిధరమ్‌తేజ్,సంయుక్తా మీనన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కిన తాజా చిత్రం విరూపాక్ష... యువ దర్శకుడు కార్తీక్ దండు చిత్రానికి దర్శకత్వం వహించారు. యాక్షన్ థ్రిల్లింగ్ హారర్ మూవీగా సుకుమార్ రైటింగ్స్, శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు భారీ



స్థాయిలో నిర్మించారు. రాజీవ్ కనకాల, యాంకర్ శ్యామల, సునీల్, బ్రహ్మాజీ, అభినవ్ గోమఠం తదితరులు నటించారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.. ప్రస్తుతం ఈ ఈచిత్రం విజయవంతంగా నాలుగోవారంలోకి అడుగుపెట్టింది. నాలుగోవారంలో కూడ మంచి కలెక్షన్లు రాబడుతోందిన మేకర్స్ తెలిపారు. ఈ మూవీ ఇప్పటికే పలు ఇతర భాషల్లో కూడ రిలీజ్ అయి అక్కడ ప్రేక్షకుల నుంచి కూడ మంచి స్పందనవస్తోందని తెలిపారు.

# ఓటిటిలో సెన్సేషనల్ రికార్డు



విజయ్ సేతుపతి, సూరి ప్రధాన పాత్రల్లో కోలీవుడ్ దర్శకుడు వెట్రి మారన్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘విడుదల పార్ట్1’ తెలుగులో విడుదల పేరుతో, తమిళంలో విడుతలై పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. యాక్షన్ ఎమోషన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీ ఇటీవల తమిళ,తెలుగు భాషల్లో థియేటర్లలో విడుదలై మంచి సక్సెస్ అందుకుంది. ఈ మూవీ అన్‌కట్ ఫుల్ వెర్షన్‌ను ప్రముఖ ఓటిటి జీ5 మాధ్యమంలో ఆడియెన్స్ ముందుకొచ్చింది. ఈ మూవీ తమిళ వెర్షన్ ప్రస్తుతం జీ5లో భారీస్థాయి వ్యూస్‌తో సెన్సేషనల్ రికార్డు నెలకొల్పింది.. కాగా విడుదల పార్ట్1 మూవీ వేగంగా 100 మిలియన్ స్ట్రీమింగ్‌మినిట్స్ సొంతం చేసుకుంది.. ఈ విషయాన్ని జీ5 తెలిపింది. ఇదిలా ఉండగా తమ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉండటంతో విడుదల మూవీ మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విడుదలై పార్ట్2 కూడ త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.



న్యూ ఫొటో లుక్: షాలిని పాండే

# అప్పట్లో అలా..పిసి ఆసక్తికర వ్యాఖ్యలు

మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా అమెరికా ప్రియుడు నిక్ జోనాస్‌ను పెళ్లాడిన సంగతి విదితమే.కాగా పిసి అగ్ర కథానాయికగా బాలీవుడ్‌ను ఏలి ఇపుడు హాలీవుడ్‌లోనూ సత్తా చాటుకుంటోంది..కాగా ఈ జోడీ అనోన్య దాంపత్యం అభిమానుల్లో నిరంతరం స్ఫూర్తి నింపు తోంది..వీరిద్దరి మధ్య దాదాపు పదేళ్ల వయసు వ్యాత్యాసం ఉన్నా ఒకరితో ఒకరు ఒకరికోసం ఒకరు జీవిస్తున్న తీరు ఎన్నో జంటలకు లైఫ్ గోల్స్‌ను సెట్ చేస్తుందనే టాక్ కూడ ఉంది.. తాజాగా వీరి వయసు వ్యత్యాసం గురించి తాజా ఇంట ర్వ్యూలో ఓ ఆసక్తికరమైన విషయాన్ని ఆమె ప్రస్తావించింది.. 2000లో లండన్‌లో జరిగిన



మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా నిలిచినపుడు పిసి వయసు17 సంవత్సరాలు.. అదే సమ యంలో నిక్ అమెరికాలోని తన ఇంట్లో 7 7 ఏళ్ల వయసులో అందాల పోటీల్లో ఆమె గెలుపును టీవిలో చూశారట.. తన అత్తగారు డెనిస్ జోనాస్ తనతో నాటి వాస్తవ కథను షేర్ చేసుకున్నారని నిక్ ఏడేళ్ల వయసులోనే తన విజయాలను చూశాడని తెలిపింది.. జెన్నిఫర్ హడ్సన్ టాక్ షోలో మాట్లాడిన పిసి తన 17 సంవత్సరాల వయసులో 7 ఏళ్ల యువ నిక్ తనను టివిలో వీక్షించటం వింతగా అన్పించిందని పిసి పేర్కొంది. ఇపుడు ఆమె అత్తగారు మాట్లాడుతూ, నువ్వు 2000లో మిస్ వరల్డ్ పోటీలో గెలిచినపుడు టీవీల్లో చూడటం నాకు గుర్తుంది. మీరు అపుడు లండన్‌లోఉన్నారు.. నేను టెక్సాలో ఉన్నానని అని కూడ చెప్పిందట.. ఇది 22 ఏళ్ల క్రితం జరిగిన ఘటనగా పిసితెలిపింది.. కాగా జోనాస్, పిసి 2018 డిసెంబర్ 1న రాజస్థాన్‌లో హిందూ సాంప్రదాయంలో అలాగే క్రిస్టియన్ వెడ్డింగ్ స్టైల్‌లో వివాహరం చేసుకున్నారు. వీరికి పెళ్లయి నాలుగు సంవత్స రాలైంది.. వీరికి మాల్తీ మేరీ జోనాస్ అనేకుమార్తె ఉంది.. మల్తీ 2021 జనవరిలో జన్మిం చింది. ఇదిలా ఉండగా కెరీర్ పరంగాచూస్తే పిసి నటించిన ‘సిటాడెల్’ సిరీస్ ఇపుడు ప్రైమ్ లోస్ట్రీమింగ్ అవుతోంది. ఈ వెబ్‌సిరీస్‌లో రిచర్డ్ మాడెన్ సరసన నదియా సిన్ అనే గూఢచారిగా నటించింది. తదుపరిగా పిసి తన కొత్త ‘రొమ్.కామ్ లవ్ ఎగైన్’ను కోస్టార్ సామ్ హ్యూగన్‌తో కలిసి ప్రచారం చేస్తోంది.. జేమ్స్ సి. స్ట్రాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పిసి భర్త నిక్ జోనాస్ కూడ అతిథి పాత్రలో కన్పించనున్నారు. అంతేకాకుండా ‘హెడ్స్ ఆఫ్ స్టేట్’ చిత్రంలో ప్రియాంక నటించనుంది..

# బేబీ బంప్‌తో గోవా బ్యూటీ

అందాల భామ ఇలియానా డి క్రజ్ త్వరలో తల్లికాబోతున్న విషయం విదితమే. గత నెలలో ప్రెగ్నెన్సీని ఆమె ప్రకటించిన తర్వాత సైలెన్స్‌ను మెయింటెన్ చేస్తున్న ఈ భామ తొలి సారిగా బేబీ బంప్‌ను బహిర్గతం చేసిన ఫొటో లు ఇపుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి.. ఏప్రిల్‌లో తన మొదటి బిడ్డకు ఆహ్వానం పలుకుతున్నానని ఆమె ప్రకటించింది. ఆ తర్వాత ఎలాంటి విషయాలు వెల్లడించలేదు.. ఇపుడు సడెన్‌గా బేబీ బంప్‌తోఉన్న ఫొటోలను షేర్ చేసి అభిమానులకు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. గర్భంతో తన పూర్తి రూపాన్ని పోస్ట్ చేయటం కూడ మొదటిసారి. కాగా ఈఫోటోలు తన ఇంట్లో ఉన్నపుడు తీసినవి అన్నట్టుగా తెలుస్తోంది..మేకప్ లేకుండా నలుపు రంగు దుస్తుల్లో కన్పించింది. బ్లాక్ డ్రెస్ బేబీ బంప్‌ను హైలెట్ చేసింది. కెమెరా వంక చూస్తే సంతో షంగా కేకలు వేస్తూ బేబీ బంప్‌ను చూస్తూ నవ్వులు చిందిస్తోందీ బ్యూటీ..బంప్ అలర్ట్ అంటూ క్యాప్షన్‌కూడ పెట్టింది..ఇదిలా ఉండగా, ఈ ఫొటోలపై కొందరు ఆమె అందాన్ని ప్రశంసించారు.. మరికొందరు ఇలియానా బిడ్డ తండ్రి గురించి కూడ కామెంట్లు పెట్టారు. కెరీర్ పరంగా చూస్తే ఇలియానా ఇటీవల రాపర్ సింగర్ బాద్షాతోకలిసి ఒక మ్యూజిక్ వీడియోలో కన్పించింది.. తదుపరి రణదీప్ హుడాతో అన్ ఫెయిర్ అండ్ లవ్లీలో ఈ గోవా బ్యూటీ కన్పించనుంది.



# ఫేవరేట్ హీరోయిన్‌తో యంగ్‌హీరో

టాలీవుడ్‌బ్యూటీ కాజల్ అగర్వాల్, యువ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కలిసి ‘కవచం’, ‘సీత’ వంటి చిత్రాల్లో నటించారు. కాగా యువ హీరో శ్రీనివాస్ డ్యాన్సింగ్‌టాలెంట్, సీనియర్ హీరోయిన్ కాజల్‌తో స్నేహం గురించి చలా చర్చ జరిగింది..కాజల్‌పై తనకున్న క్రష్ గురించి ఇంటర్వ్యూలో శ్రీనివాస్ ఎంతో ఎగ్జయిట్ అవుతూ తన ఫేవరేట్ హీరోయిన్ అని తనంటే టీనేజ్ యువకుడిగా ఎంతో క్రష్ ఉండేదని ఓపెన్‌గానే చెప్పారు. అయితే కాజల్ తనకు శ్రీనివాస్‌మంచి స్నేహితుడు అంటూ స్పష్టంగా చెప్పటం కూడ జరిగింది.. కాగా ఇటీవల బెల్లంకొండతో కాజల్ ముంబైలో ఓ థియేటర్ ప్రాంగణంలో కన్పించింది.. ముంబైలో బెల్లంకొండ శ్రీను నటించిన



ఛత్రపతి (హిందీ) ప్రీమియర్స్‌లో కాజల్ తన హబ్బీ గౌతమ్ కిచ్లూతో కలిసి వచ్చి తనకంటే చాలా చిన్నవాడైన బెల్లంకొండకు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించింది.. ముంబై పరిశ్రమలో బెల్లంకొండకు ఇది తొలి చిత్రంగా రాబోతోంది.. కాగా బెల్లంకొండకు హిందీ మార్కెట్‌లో మంచి స్నేహ సంబం ధాలు ఉన్నాయి కాబట్టి అవి మార్కెట్ రేంజ్‌ను పెంచుతాయనటంలో ఎలాంటి సందేహం లేదనే టాక్ విన్పిస్తోంది..

# ‘అన్నీ మంచి శకునములే’ ట్రైలర్

లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం‘అన్నీ మంచి శకునములే’.. స్వప్న సినిమా , మిత్ర విందా మూవీస్ సంస్థలపై ప్రియాంక దత్, స్వప్నదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే టీజర్, సాంగ్స్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను యంగ్‌టైగర్‌ఎన్టీఆర్ విడుదల చేశారు..ట్రైలర్‌ను పరిశీలిస్తే హీరో,హీరోయిన్ల మధ్య లవ్,



రొమాంటిక్ సీన్స్‌తో పాటు ఫ్యామిలీ యాక్షన్ ఎమోషనల్ అంశాలు బాగున్నాయి..ఇక బ్యాగ్రౌండ్ స్కోర్, విజువల్స్ వంటివి కూడ ఆకట్టుకున్నాయి. మొత్తంగా అన్నీ మంచి శకునములే ట్రైలర్ ఆకట్టుకుంటూ మూవీపై మంచి అంచనాలు పెంచేసింది.. ఈ చిత్రం మే 18న థియేట్లలో భారీగాస్థాయిలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.


# పిఎస్2 కలెక్షన్ల వర్షం

విక్రమ్, కార్తీ జయం రవి, ఐశ్వరన రాయ్ బచ్చన్, శోభితా దూళిపాళ్ల, త్రిస వంటి అగ్రశ్రేణి తారాగణంతో తెరకెక్కిన పీరియాడికల్ మూవీ పొన్ని యిన్ సెల్వన్ 2.. గత ఏడాది రిలీజైన పొన్నియిన్ సెల్వన్1కి సీక్వెల్‌గా వచ్చిం ది. కాగా పిఎస్2 ఇటీవల రిలీజై బాక్సాఫీసువద్ద మంచి విజయంతో కొనసాగుతోందని మేకర్స్ తెలిపారు. మణిరత్నం ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కిం చారు.ఈమూవీని లైకా ప్రొడక్షన్స్, మద్రాసు టాకీస్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా పాననఇండియన్ రేజ్‌లో భారీ వ్యయంతో నిర్మించాయి.. ఆకట్టుకునే కథ,కథనాలు, స్క్రీన్‌ప్లేతో ఆడియెన్స్‌ను అలరించేలా మణిరత్నం తీర్చిదిద్దిన ఈమూవీ ప్రస్తుతం అన్ని భాసల్లో మంచి కలెక్షన్లను రాబడు తోందని తెలిపారు. తాజాగా ఈచిత్రం అద్భుతమైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ ఏడాది రిలీజ్ అయిన తమిళ సినిమాల్లో పిఎస్2 అత్యధిక కలెక్షన్స్ దక్కించుకున్న సినిమాగా నిలిచింది.. రివ్యూస్ పరంగా కూడ అందరి మన్నలు అందుకుంది.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంటోంది.. దీంతో యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన చేసింది.



# మళ్లీ ఉత్సాహంగా వరుస ప్రాజెక్టులు

చెన్నై బ్యూటీ త్రిష ఇపుడు ‘పొన్నియిన్ సెల్వన్’ ఫ్రాంచైజ్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ సక్సెస్‌తో ఆమె మళ్లీ రేసులోకి రాబోతున్నట్టు తెలిసింది.. గతంలో కోవిడ్ కారణంగా పలు కారణాలతో కొంత గ్యాప్ తీసుకున్న ఈ భామ ఇపుడు మళ్లీ సీరియస్‌గా సినిమాలు చేస్తుందని లైనప్ చూస్తేనే తెలుస్తోంది. తాజాగా ఈ భామ చేతిలో నాలు గైదు సినిమాలు ఉన్నాయని తెలుస్తోంది.. ఇదే ఫామ్‌లోపొన్నియిన్‌సెల్వన్ విజయం సాధిం చటం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్‌గా నిలుస్తుందనే టాక్ విన్పిస్తోంది.. ప్రస్తుతం రామ్ పార్ట్ 1 , లియో, శత్తురంగ్ వెట్టై2 చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు ‘ది రోడ్’ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తోంది. నాలుగేళ్ల క్రితం ఇదే వేగంలో సినిమాలు చేసింది. మరలా అలాంటి వేగం నాలుగేళ్ల తర్వాత కన్పిస్తోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ తెలుగులోకూడ బిజీ అయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## బాలికల ఉన్నత విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



మందస, మే 14 ప్రభాతవార్త

మండలంలో హరిపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికల జూనియర్ కళాశాలను 2023-24 విద్యాసంవత్సరంలో ఏర్పాటు చేయుచున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మనపాటి లక్ష్మణరావు తెలిపారు. మంత్రి అప్పలరాజు సహాయ సహకారాలతో హరిపురం గ్రామంలో బాలికల కళాశాల ఏర్పాటు చేయడం చాలా అదృష్టమని ఆ గ్రామవాసులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు ఉంటాయని, విశాలమైన ఆటస్థలం, లైబ్రరీ, ల్యాబ్స్ ఏర్పాటు చేయుచున్నామని లక్ష్మణరావు తెలిపారు. కార్పోరేట్‌కి ధీటుగా నెలకొల్పిన కళాశాలను ఉద్దాన ప్రాంత విద్యార్థులు, హరిపురం గ్రామ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హరిపురం సర్పంచ్, ఎంపీటీసీలు తెలిపారు. మంత్రి అప్పలరాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మర్రిపాటి లక్ష్మణరావుతో పాటు హరిపురం గ్రామపెద్దలు, యువకులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## హనుమ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే 'బగ్గు'

నరసన్నపేట, మే 14 ప్రభాతవార్త



నరసన్నపేట మండలం గోపాలపెంట గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి వారి జయంతి వేడుకల్లో నరసన్నపేట మాజీ శాసనసభ్యుడు బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఆదివారం హనుమ జయంతి సందర్భంగా ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, గ్రామ నాయకులు సాదు గరికన్నా, భీష్మచారులు, పాలకొండ సూర్యనారాయణ, గదిలి ఈశ్వరరావు, మహేష్, గోవింద తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనీలమణిదుర్గ అమ్మవారి ఉత్సవాలకు ముందస్తు చర్యలు



పాతపట్నం, మే 14 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం గ్రామంలో ఈనెల 21 నుంచి 30 వరకు సుమారు 15లక్షల పైచిలుకు ప్రజలతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవల్సిన ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు మరియు ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను గూర్చి ఎమ్మెల్యే రెడ్డి శాంతి విలేకర్ల సమావేశం నిర్వహించి పలు విషయాలను వివరించారు. పాతపట్నం మేజర్ పంచాయతీలో విద్యుద్దీకరణ పనులకు విద్యుత్ శాఖ ద్వారా 53 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు నిర్వహణ సమయంలో పాతపట్నంలో ఎటువంటి రాకపోకలకు అంతరాయం తలెత్తకుండా బూరగాం గ్రామం నుంచి పర్లాఖిమిడి ప్రయాణించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణంకు పంచాయతీరాజ్ శాఖ 13లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జలజీవన్ మిషన్ పనుల్లో భాగంగా పాతపట్నం పంచాయతీ రక్షిత మంచినీటి సరఫరా కొరకు 12 లక్షల రూపాయలతో 1లక్ష లీటర్ల నీటి స్టోరేజ్ సంప్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. పాతపట్నం గ్రామం ఉత్సవాల నిర్వహణ సమయంలో మౌళిక సదుపాయాల కల్పనకు 2లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. వీటితో పాటుగా పాతపట్నంలో నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠ్కర్ ద్వారా 5లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే శాంతి తెలిపారు. అదే విధంగా పాతపట్నంలో అమ్మవారి ఉత్సవాల నిర్వహణ సమయంలో ప్రజలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించే దిశగా 15 బయో టాయ్‌లెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.


## చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు

పాతపట్నం, మే 14 ప్రభాతవార్త



ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి జంక్షన్ వద్ద జూబ్లీ రోడ్డుకు వెళ్లే మార్గంలో ఎన్.హెచ్. అధికారులు నిర్లక్ష్యానికి అక్కడ చాలా ప్రమాదాలు జరిగాయి. పంచాయతీ సర్పంచ్ శిర్ల జోగారావు నేతృత్వంలో పంచాయతీ శాఖ, అమ్మవారు పండగల కమిటీ సభ్యులు స్పందించి పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు. ఆదివారం ఈపనులను పంచాయతీ ఈఓ కూర్మారావు, సర్పంచ్ ప్రతినిధి శిర్ల జోగారావు, అమ్మవారి పండుగల కమిటీ సభ్యులు లింగాల మధుబాబు, లింగాల రవి, అక్కంద్ర సన్యాసి, కిల్లంపల్లి రమేష్, కొండల ఎరకయ్య తదితరులు పరిశీలించారు.

## చోడవరంలో ఉచిత వైద్యఆరోగ్య శిబిరం



జలుమూరు/నరసన్నపేట, మే 14 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం చోడవరం గ్రామంలో మోహన్‌బాబు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కిమ్స్ ఆసుపత్రి శ్రీకాకుళం వారిచే గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్యఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు ఆ ట్రస్టు అధిపతులు అడపా శ్రీధరరావు, చంద్రశేఖరరావు తెలిపారు. చోడవరం ఎంపీపీ స్కూల్ ఆవరణలో ఈ ఉచిత వైద్య శిబిరంను మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. రోగులకు ఉచితంగా మందులు ఆయన అందజేశారు. గుండె, కిడ్నీకి సంబంధించి 150 మందికి చికిత్స చేయగా అందులో పది మందికి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి పంపినట్లు వైద్యాధికారులు రమణారావు, లక్ష్మినారాయణ తెలిపారు. అదే విధంగా శ్రీకాకుళం శంకర్ పౌండేషన్ వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరంలో నేత్ర వైద్యులు ఎస్.నారాయణరావు 65 మందికి కళ్ల పరీక్షలు చేయగా 33 మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేసినట్లు, వీరికి శ్రీకాకుళం శంకర్‌పౌండేషన్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పరిసర ప్రాంతాల వారు వినియోగించుకున్నారు. బిపి, షుగర్, ఇసిజి వంటి పరీక్షలు రోగులకు ఉచితంగా చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి కోఆర్డినేటర్ నక్క రమేష్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



బూర్జ, మే 14 ప్రభాతవార్త

మండలంలోని డొంకలపర్త గ్రామంలో పంచముఖ ఆంజనేయ జయంతి వేడుకలు సాంప్రదాయ బద్ధంగా వేదపండితులు చిన్ని శర్మ మంత్రోచ్చరణతో అత్యంత వైభవంగా ఆదివారం స్థానికులు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో పంచముఖ ఆంజనేయస్వామికి ఘనంగా పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వేలాది మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్.కృష్ణచందక ఆంజనేయులు, జడ్డు చిన్నంనాయుడు, అప్పలనాయుడు, బాలరాజు, గుమ్మడి రామినాయుడు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఆమదాలవలస, మే 14 ప్రభాతవార్త

ఆమదాలవలస మున్సిపాలిటీ జనసేనపార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వారసుల చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్, శ్రీకాకుళం జిల్లా నాయకులు పాత్రుని పాపారావులు ముఖ్యఅతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అతిథిగా సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళిమోహన్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు సిర్లాపు గణేష్, బాగాది ఫణికుమార్, సింహాచలం, హనుమంతు అనుష్‌కుమార్, అశోక్, గంగు కోటేష్, ధనుంజయరావు, రాజశేఖర్, శ్రీనివాస్, అప్పలరాజు, రాంబాబు, రాజు, జనసైనికులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవరహలక్ష్మి నరసింహస్వామి కళ్యాణ వేడుకలు



కొత్తూరు, మే 14 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మహసింగి గ్రామంలో ఆదివారం శ్రీవరహలక్ష్మి నరసింహస్వామి వారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గోగుల వరప్రసాదరావునాయుడు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు గ్రామంలోని భక్తులు శ్రీవరహలక్ష్మి నరసింహస్వామి కళ్యాణ వేడుకలకు పెద్దసంఖ్యలో పోటెత్తినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గోగుల వరప్రసాదరావునాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా స్వామి వారి కళ్యాణ వేడుకల్లో బక్తులు పెద్దఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గోగుల వరప్రసాదరావు నాయుడు తెలిపారు. స్వామి వారి కళ్యాణ వేడుకల్లో మహిళలు చేపట్టిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పలువురిని ఆకట్టుకోవడం విశేషం. కార్యక్రమంలో గోగుల వరప్రాదరావునాయుడు మాధవి దంపతులతో సహా స్థానిక సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు జడ్డు రామకృష్ణ, కొత్తూరు మాజీ ఎంపీటీసీ జనార్ధనరావు, కొమనాపల్లి వలసినాయుడు, పలువురు వార్డు సభ్యులు గోగుల, పడాల అనుచరులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంతబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త




మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-2001 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయు లు బరాటం కామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళన కార్యక్రమానికి ఆనాటి ఉపాధ్యాయులు రామ్మోహనరావు, ధర్మారావు, వెంకటేశ్వరరావు, రవి, వరలక్ష్మి, అలివేణి, ఈశ్వరరావులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు అందరినీ గుర్తు పెట్టుకుని ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, భారతి, హైమ, పార్వతి, శేఖర్, పాపారావు, దుర్గారావు, రమణ, లక్ష్మణరావు, కేశవ, అప్పన్న, ఉమలతో పాటు సుమారుగా 70 విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



సంతబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. సంతబొమ్మాళి పంచముఖాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పాలనాయుడుపేట అభయాంజనేయస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో పూజలు ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శివరాంపురం తదితర గ్రామాల్లో హనుమాన్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, హనుమాన్ భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా హనుమత్ జయంతి ఉత్సవాలు

ఆమదాలవలస, మే 14 ప్రభాతవార్త



మండలంలోని, పట్టణంలోని పలు దేవాల యాల దగ్గర హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కామిరెడ్డిపేట గ్రామంలో ఆలయ ధర్మకర్త కామిరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకు అర్చనలు, సింధూరార్చనలు, అర్చకుల పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 5వేల మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. వంజంగిలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, సత్యవతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వామి వారి తిరువీధి మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో మోనింగివారివీధిలో అయ్యప్పస్వామి ఆలయంలో అన్నవితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే లక్ష్మడిపేటలో వెలసియున్న అభయాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను చేపట్టి నేడు సోమవారంతో వంద రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలందరూ కొత్తపేటలోని నూతన టీడీపీ కార్యాలయం నుంచి సంతబొమ్మాళి మండలం కాళేశ్వరస్వామి గుడి వరకు సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయాలని దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త చల్ల సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. లోకేష్ పాదయాత్రకు అనూహ్య స్పందన లభిస్తుందని వివిధ మాధ్యమాల్లో మనం తిలకిస్తున్నామని ఆయన అన్నారు. నాలుగు వందల రోజులు 4వేల కిలోమీటర్ల లక్ష్యానికి పాదయాత్రకు ఇప్పటి వరకు దాదాపు 1600 కిలోమీటర్లు పూర్తయ్యిందని అన్నారు. పాదయాత్రకు మండలంలోని కార్యకర్తలందరూ సోమవారం సాయంకాలం 3 గంటలకు కార్యాలయం వద్దకు చేరుకోవాలన్నారు. యువత, మహిళలు, మైనార్టీలు పెద్దఎత్తున తరలి వచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమ జయంతి



కోటబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త

మండలంలోని తర్లిపేట పంచాయతీ చలమయ్యపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో హనుమ జయంతి ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆ గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలైన తర్లిపేట, శ్రీపురం, జియ్యన్నపేట, పాకివలస, తదితర గ్రామాలకు చెందిన భక్తులు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీకాకుళం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గేదెల వీరన్నస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలన్నీ అత్యంత వైభవంగా జరిగాయి.

## తాగునీటికి అధిక ప్రాధాన్యత



కోటబొమ్మాళి,మే 14 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావులు అన్నారు. గ్రామంలోని ప్రకాష్‌నగర్‌కాలనీలో తాగునీటి సమస్య గుర్తించామని అందుకే నూతన కొళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఇర్రి చిరంజీవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగి రాజు, వార్డు సభ్యులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## శ్రేయామిశ్రాను అభినందించిన లోతుగెడ్డ

పాతపట్నం, మే 14 ప్రభాతవార్త



పాతపట్నం హౌసింగ్ బోర్డుకు చెందిన ఎస్‌పి.మిశ్రా పద్మావతి కుమార్తె శ్రేయామిశ్రాకు కూచిపూడి నృత్యంలో జాతీయ అవార్డు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పొందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ నాయకులు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఎస్‌పి మిశ్రాను కలిసి మేధో వైకల్యం ఉన్న పిల్లల్ని ఈ విధంగా తీర్చిదిద్దడం గొప ్ప విషయమని అభినందించారు.ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఆంధ్ర రాష్ట్రానికి మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాలకు గర్వకారణమని చెప్పడం జరిగింది. అలాగే శ్రేయమిశ్రాకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రతినిధి బైపోతు అప్పలరాజు, మాజీ జిల్లావ్యవసాయ సంఘం సలహా సభ్యులు కోయిలాపు సంజీవరావు, కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, కలమట తిరుపతిరావు, పాతపట్నం టీమ్ జగనన్న సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఇసై ప్రశాంత్‌కుమార్ ఉన్నారు.

## ఆదివాసీల సేవలో సాయిరాం భక్తులు



బూర్జ, మే 14 ప్రభాతవార్త

గ్రామసేవయే రామసేవ అని, పల్లెసేవయే పరమాత్మ సేవ అని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు ఎన్ని లింగరాజు మాస్టర్ అన్నారు. మండలంలోని జంగాలపాడు అనే గిరిజన గ్రామంలో ఆమదాలవలస సత్యసాయి జోన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసేవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే బూర్జ ఎంపీపీ కర్నేన దీప చేతుల మీదుగా నిరుపేదలకు గొడుగులు, చెప్పులు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా గ్రామ సేవలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని అందుకే గ్రామ గ్రామాన సాయి సంస్థలు విస్తృతం అయ్యాయన్నారు. జిల్లా యూత్ కోఆర్డినేటర్ ఎ.శివకుమార్ మాట్లాడుతూ ఇంత చిన్న కుగ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఇలాగే మరిన్ని సేవలతో ముమ్మందు నిర్వహించాలన్నారు. జోనల్ యూత్ కన్వీనర్ ఎం.జనార్ధనరావు మాట్లాడుతూ ఆమదాలవలస జోన్‌లో ఉన్న యువత అంకితభావంతో సేవలు చేయడం వల్ల మంచి గుర్తింపును ఇచ్చిందన్నారు. అనంతరం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ పి.తాతయ్య, డాక్టర్ సుభాష్‌చంద్ర 60 మందికి వైద్య సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా గ్రామసేవకు సహకరించిన జోనల్ మహిళా యూత్ ఇన్‌చార్జ్ సాయికృష్ణ అభినందించారు. రాష్ట్ర విద్యాజ్యోతి ఇన్‌చార్జ్ ఎస్.వి.గురుప్రసాద్, జోనల్ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నామ సంకీర్తన, బాల వికాస్, మొక్కలు నాటే కార్యక్రమాన్ని పారిశుధ్య సేవ, ఇంటింటా ప్రసాదం, అమృత కలశం, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

15-5Pg10:Layout 1 5/15/23 12:21 AM Page 1



# సొంతగడ్డపై రాజస్థాన్ ఓటమి

ఆట

## 112 పరుగుల తేడాతో ఆర్సీబీ ఘనవిజయం



**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 60వ మ్యాచ్‌లో బెంగళూరుజట్టు భారీ విజయం సాధించింది. జైపూర్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగలూరుజట్టు బౌలింగ్, బ్యాటింగ్ రెండింటా తన సత్తాను చూపించింది. బెంగలూరు టీమ్ ఏకంగా 112 పరుగుల తేడాతో విజయం అందుకుంది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 171 పరుగులుచేయగా ఛేదనలో రాజస్థాన్ టీమ్ 10.3 ఓవర్లలో 59 పరుగులకే కుప్పకూలిపోయింది. సీజన్‌లో 12వ మ్యాచ్ ఆడిన బెంగలూరుకి ఇది ఆరోవిజయం కాగా 13వ మ్యాచ్ ఆడినరాజస్థాన్‌కి ఇది ఏడో ఓటమి. 172 పరుగుల లక్ష్యఛేదనలో రాజస్థాన్ టీమ్ మొదటి ఓవర్‌నుంచే వికెట్లునష్టపోతూ కనిపించింది. ఓపెనర్లు యశస్విజైస్వాల్, జోస్‌బట్లర్‌లు ఒక్కపరుగు లేకుండానే క్రీజును వీడారు. కెప్టెన్ సంజూశాంసన్‌నాలుగు, జోరూట్ పది, దేవదత్‌పడిక్కల్ నాలుగు, ధ్రువ్ జురేల్ ఒకటి, ఆడమ్‌జంపా రెండు పరుగులకే వెనక్కుపోయారు.

అలాగే అశ్విన్, కెఎంఆసిఫ్ పరుగులేలేకుండా పెవిలియన్‌కుపోయారు. కాసేపు క్రీజులో నిలిచిన సిమ్రాన్ హెట్‌మెయిర్ 35 రుగులుచేసి కొంత పరవాలేదనిపించాడు. 59 పరుగులయినా రాజస్థాన్ చేయగలిగింది. బెంగళూరు బౌలర్లలో పార్నెల్‌మూడు, బ్రాస్‌వెల్ , కర్ణ్‌శర్మ రెండేసి వికెట్లుతీసారు. మ్యాక్స్‌వెల్;సిరాజ్‌కి ఒక్కో వికెట్ దక్కింది. మ్యాచ్‌లో అంతకుముందు కెప్టెన్ డుప్లెసిస్ 55 పరుగులుచేసాడు. 44 బంతుల్లోమూడుఫోర్లు, రెండు సిక్స్‌లుసాధించాడు. పవర్ హిట్టర్ మాక్స్‌వెల్ 54పరుగులుచేసాడు. 33 బంతుల్లో ఐదు ఫోర్లు, మూడుసిక్స్‌లు సాధించి అర్ధశతకాలు రాబట్టడంతో ఆర్సీబీ ఐదు వికెట్లనష్టానికి 171 పరుగులుచేసింది. రాజస్థాన్ బౌలర్లలో కెఎం ఆసిఫ్, జంపా రెండేసి వికెట్లు సందీప్ ఒక వికెట్ తీసాడు.



## ఐపిఎల్ క్యాచ్‌ల్లో కోహ్లీ మరో రికార్డ్

**బెంగళూరు:** ఊపిఎల్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డుసాధించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివార ంజరిగిన మ్యాచ్‌లో మొదటి ఓవర్‌లోనే యశస్విజైశ్వాల్ క్యాచ్‌పట్టిన కోహ్లీ ఐపిఎల్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రెండో ఫీల్డర్‌గా ఘనత సాధించాడు. వికెట్‌కీపర్‌కాకుండా ఐపిఎల్‌లో 100కిపైగా క్యాచ్‌లు పట్టిన ప్లేయర్లు ముగ్గురే ముగ్గురు వారిలో కోహ్లీకూడా ఇపుడు చేరాడు. రాజస్థాన్‌టీమ్ మొదటి ఓవర్‌లోనే ఫామ్‌లో ఉన్న యంగ్ ఓపెనర్ యశస్వి పరుగులు లేకుండానే ఔట్ అయ్యాడు. మహ్మద్‌సిరాజ్ విసిరిన బంతిని మిడాఫ్ దిశగా బౌండరీ కొట్టేందుకు యశస్వి ప్రయత్నించాడు. కానీ బంతి నేరుగా విరాట్‌కోహ్లీచేతుల్లోకి వెళ్లిపోయింది. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా 16 ఏళ్ల ఈ టోర్నీ చరిత్రలో 100కిపైగా క్యాచ్‌లు పట్టిన ప్లేయర్ల జాబితాని పరిశీలిస్తే చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ క్రికెటర్ సురేష్‌రైనా 109 క్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. తర్వాత ఈరోజువరకూ ఈ రికార్డులో ముంబయి ఇండియన్స్ మాజీ క్రికెటర్ కీరన్‌పొలార్డ్ 103 క్యాచ్‌లతో రెండోస్థానంలో ఉంటే విరాట్‌కోహ్లీ 104 క్యాచ్‌లతో ఈరోజు ఆతడిని వెనక్కినెట్టి రెండోస్థానానికి వచ్చాడు. ముంబయి ఇండియన్స్ కెప్టెనక్ష్ 98 క్యాచ్‌లతో నాలుగోస్థానంలో ఉన్నాడు.

## ఆర్సీబీ కెప్టెన్ ఐపిఎల్ రన్ రికార్డు



**బెంగళూరు:** ఆర్సీబీ జట్టు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ఈ ఐపిఎల్‌సీజన్‌లో నాలుగువేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఆదివారం జైపూర్‌వేదికగారాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్స్‌సాయంతో 35 పరుగులుచేసిన డుప్లెసిస్ ఐపిఎల్ కెరీర్‌లో నాలుగువేల పరుగులుచేసిన రికార్డుసాధించాడు. 16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో ఇప్పటివరకూ కేవలం ముగ్గురు విదేశీ ప్లేయర్లు మాత్రమే ఈ రికార్డుసాధింగా తాజాగా డుప్లెసిస్ ఆజాబితాలోచేరాడు. ఐపిఎల్‌లో నాలుగువేలకంటే ఎక్కువపరుగులుచేసిన విదేశీప్లేయర్లనుచూస్తే ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ 6265పరుగులతో టాప్‌లో ఉన్నాడు. తర్వాతస్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరు మాజీ క్రికెటర్ ఎబి డివిలియర్స్ 5162 పరుగులతో ఉంటే బెంగళూరు, పంజాబ్‌జట్లకి ఆడిన క్రిస్‌గేల్ 4965 పరుగులుచేసాడు. తాజ3ఆగా డుప్లెసిస్ రాజస్థాన్ మ్యాచ్‌తో 4013 పరుగులతో ఆముగ్గురు పక్కనచేరాడు. ఐపిఎల్ 2023సీజన్‌లో 12వ మ్యాచ్ ఆడుతున్న డుప్లెసిస్ ఇప్పటివరకూ 600 పైచిలుకు పరుగులుచేసాడు. ఇందులో ఆరు అర్ధసెంచరీలు ఉండగా 45 ఫోర్లు, 32 సిక్స్‌లున్నాయి. అన్నింటిక ఈమించి తాజా సీజన్‌లో ఆతడు 157.81 స్ట్రైక్‌రేట్‌తో పరుగులుచేస్తున్నాడు. అత్యధిక స్కోరు 84 పరుగులు మాత్రమే ఉంది.

## అనూజ్‌రావత్ మెరుపులు!



**జైపూర్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఆర్సీబీ బ్యాటర్ అనూజ్‌రావత్ మెరుపులు మెరిపించాడు,. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో 11 బంతుల్లో 29 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, రెండుఫోర్లు ఉన్నాయి. ఆతని మెరుపుల వల్లే ఆర్సీబీ 170 పరుగులస్కోరునుచేసింది. అంతకుముందు డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌లు అర్ధశతకాలతో రాణించినప్పటికీ స్కోరును పెంచే యత్నంలో ఇద్దరు ఒకేసారి ఔట్ అయ్యాడు. ఈ క్రమంలో అనూజ్‌రావత్ తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. రాజస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు ఈ సీజన్‌లో ఆరుమ్యాచ్‌లు ఆడిన అనూజ్‌రావత్‌కేవలం 39 పరుగులేచేసాడు. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్‌లో నాలుగు బంతుల్లో ఆరుపరుగులు మాత్రమేచేసి కీలకసమయంలో వెనుదిరిగి విమర్శలు ఎదుర్కొన్నాడు. తాజాగా రాజస్థాన్ మ్యాచ్‌తో మాత్రం కీలకసమయంలో మంచి ఇన్నింగ్స్ ఆడి ఫ్యాన్స్ మెచ్చుకునేలా ఆటతీరును చూపించాడు.

## క్లాసెన్, అమిత్‌మిశ్రాలకు జరిమానా



**హైదరాబాద్:** ఉప్పల్‌మైదానంలో జరిగిన సన్‌రైజర్స్ లక్నో సూపర్‌జెయింట్స్‌మ్యాచ్‌లో హెన్రిచ్ క్లాసెన్‌కు జరిమానా పడింది. అలాగే లక్నో స్పిన్నర్ అమిత్‌మిశ్రా కూడా ఐపిఎల్ సలహా కమిటీ ఆగ్రహాన్ని చవిచూసాడు. ఇద్దరిపైనా పదిశాతం జరిమానా విధిస్తున్నట్లు కమిటీ వెల్లడించింది. నోబాల్ వ్యవహారం తర్వాత థర్డ్ అంపైర్‌నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తంచేయడమే దీనికి ప్రధాన కారణం. ఐపిఎల్ నైతిక నియమావళి 2.7 అధికరణం ఒకటోస్థాయి నేరం కింద సన్‌రైజర్స్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్‌కు పదిశాతం జరిమానా విధించారు. బహిరంగ విమర్శలుచేయడం అంపైర్‌నిర్ణయంపై అనుచిత వ్యాఖ్యలుచేసినట్లు తేలింది.

లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్ అమిత్‌మిశ్రా కూడా ఐపిఎల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ 2.2 ఆర్టికల్ లెవల్‌వన్ ప్రకారం మ్యాచ్‌సందర్భంగా క్రీడాపరికరాలను అవమానకరంగా మాట్లాడినందుకు పదిశాతం జరిమానా విధించాం అని ఐపిఎల్ సలహా కమిటీ ప్రకటించింది. ఇదిలా ఉంటే లక్నో డగౌట్‌లోని సిబ్బంది ఆటగాళ్లపై అభిమానులు బోల్టులు, నట్టులు విసిరిన సంఘటనపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అసహనం వ్యక్తంచేసాడు. హైదరాబాద్‌క్రికెట్‌సంఘంపైనా విమర్శలుచేసాడు. డగౌట్‌ను కేవలం గొడుగులతో ఏర్పాటుచేయడం సరైంది కాదన్నారు. ప్రతిచోటా ఫ్లెక్సీ గ్లాస్‌తో ఏర్పాటుచేస్తుంటే ఇక్కడ మాత్రం కేవలం గొడుగులతో ఏర్పాటుచేయడం ఏమిటని హెచ్‌సిఎపై అసహనం వ్యక్తంచేసాడు.

## గెలిచేందుకు ఆడుతున్నట్లుగా లేదు

### జట్టు ఆటతీరుపై కెప్టెన్ డేవిడ్ వార్నర్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ ఘోరంగా విఫలం అయింది. హార్ట్ హిట్టర్లు ఉన్నప్పటికీ జట్టు మాత్రం పాయింట్ల పట్టికలో పైకి ఎంతమాత్రం రాలేకపోతోంది. ప్లే ఆఫ్స్ అవకాశాలను పూర్తిగా కోల్పోయిన జట్లలో ఢిల్లీకేపిటల్స్‌ముందువరుసలో ఉన్న సంగతి తెలిసిందే. పంజాబ్‌చేతిలో ఓటమి పాలయిన ఢిల్లీ తన చివరి మ్యాచ్‌ల్లో గెలిస్తే పాయింట్లపట్టికలో కాస్తముందుకొచ్చే ఛాన్స్ మాత్రమే ఉంది. ఈక్రమంలో కెప్టెన్ డేవిడ్ వార్నర్ మాట్లాడుతూ మేం గెలవడానికి ఆడినట్లుగా లేదని సంచలన వ్యాఖ్యలుచేసాడు. పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లోనూ 168 పరుగుల టార్గెట్‌ను ఛేదించడంలో తడబాటుకు గురయింది. ఓపెనర్లు డేవిడ్ వర్నర్ 54 ఫిలిప్‌సాల్ట్ ఈ21పరుగులు చేసి మంచి బోణీ చేసినా సద్వినియోగం కాలేదు. దీనితో చివరికి ఎనిమిది వికెట్ల నష్టానికి 136 పరుగులకే పరిమితం అయింది. ఈక్రమంలోనే జట్టు ప్రదర్శనపై కెప్టెన్ డేవిడ్ వార్నర్ కీలక వ్యాఖ్యలుచేసాడు. మిడిల్ ఓవర్లలో వికెట్లను కోల్పోవడం వల్ల పుంజుకోలేకపోతున్నట్లు పేర్కొన్నాడు. అద్భుత ఆరంభం వచ్చినా సద్వినియోగంచేసుకోలేకపోయాం. ఇలాంటి ఫలితం తీవ్రంగా నిరాశపరిచింది. మంచి కాంబనేషన్‌తోనే బరిలోకి దిగామని, కానీ మధ్య ఓవర్లలో నాలుగైదు వికెట్లను నష్టపోవడం వల్ల ముందుకువెళ్లలేకపోయామని చెప్పాడు. మా ఫీల్డింగ్ సమయంలోనూ కీలక క్యాచ్‌లను విడిచిపెట్టడంకూడా కొంత నష్టం కలిగించింది. ఇక చివరి రెండుమ్యాచ్‌ల్లో స్వేచ్ఛగా ఆడేందుకే ప్రయత్నిస్తామని వార్నర్ పేర్కొన్నాడు.

# పాకిస్థాన్ రూపాయి విలవిల..

**ఇస్లామాబాద్, మే 14:** ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, రాజకీయ అనిశ్చితి వంటి కారణాలతో దాయాది పాకిస్థాన్ పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోంది. విదేశీ నిల్వలు వేగంగా తరిగి పోతున్న తరుణంలో పాకిస్థాన్ కొత్త సమస్యలను ఎదుర్కొంటోంది. చరిత్రలో మొదటి



సారిగా పాకిస్థాన్ రూపాయి విలువ డాలరుతో పోలిస్తే కొత్త కనిష్టాలకు జారుకుంది. ఈ విలువ 301కి చేరుకుంది. అంటే ఒక డాలర్ కొనుగోలు చేయాలంటే 301 పాకిస్థాన్ రూపాయలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఇంటర్ బ్యాంకు ఫారెక్స్ మార్కెట్లో ఒక డాలర్ ధర రూ.299గా నమోదైంది. దీని వల్ల దిగుమతులు మరింత ప్రియం కానున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ ఖజానా ఖాళీ అవటంతో దేశం భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పాకిస్థాన్ దివాళా తీసినట్లు హెచ్చరికలు కూడా జారీచేసింది. పాక్ వద్ద విదేశీ మారక నిల్వలు 4.5 బిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అవి కేవలం ఒక నెల దిగుమతుల చెల్లింపులకు మాత్రమే సరిపోతాయని తెలుస్తోంది. దీని వల్ల పాక్ నగదు కొరతతో సతమతమవుతోంది. దీనికి తోడు విపరీతంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజలపై భారాన్ని మోపుతున్నాయి. ప్రస్తుతం దాయాది దేశంలో కిలో చికెన్ ధర రూ.437, పిండి రూ.135, గుడ్లు డజను రూ.275, దుంపలు కిలో రూ.78, పాలు లీటరు రూ.168, డీజిల్ లీటరు రూ.289, పెట్రోల్ లీటర్ రూ.283గా కొనసాగుతున్నాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాక్‌లో ద్రవ్యోల్బణం ప్రతి నెల కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది. ఏప్రిల్ నెలలో ఇది గరిష్టంగా 36.4 శాతానికి చేరుకుంది. ఇదిఆర్థికంగా దివాలా తీసిన శ్రీలంకలో ఉన్న ద్రవ్యోల్బణం రేటు కంటే ఎక్కువ కావడం ఆందోళనలకు దారితీస్తోంది. ప్రస్తుతం పాక్ ఆసియాలో అత్యధిక ద్రవ్యోల్బణాన్ని కలిగి ఉన్నందున రోజురోజుకూ మరింతగా దిగజారుతోంది. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు ఐఎంఎఫ్ నుంచి బెయిల్ అవుట్ నిధులను పొందడం కోసం నానా తంటాలు పడుతోంది. ఐఎంఎఫ్ పెట్టిన అన్ని షరతులను పూర్తిచేసేందుకు యత్నిస్తోంది. తమకు 1.1 బిలియన్ డాలర్ల వాయిదా మొత్తాన్ని విడుదల చేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం నిరంతరం డిమాండ్ చేస్తోంది. ఒకవేళ ఈ నిధులను సకాలంలో పొందలేకపోతే పాక్ చేయాల్సిన చెల్లింపులు డిఫాల్ట్ అయ్యి దివాలా తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## లాకర్ నియమాలలో మార్పులు..

**న్యూఢిల్లీ, మే 14:**బ్యాంకు లాకర్లను చాలా మంది సురక్షితమైన ప్రదేశాలుగా భావిస్తారు. విలువైన ఆభరణాల నుంచి ముఖ్యమైన పేపర్ల వరకు అన్నీ ఆ లాకర్‌లోనే భద్రపరుస్తారు. మీకు లాకర్ కూడా ఉంటే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను తెలుసుకోవడం ముఖ్యం. ఈ మేరకు ఇప్పటికే బ్యాంకులకు ఆదేశాలు అందాయి. బ్యాంకులు లాకర్ కాంట్రాక్టులను పునరుద్ధరించాలని ఆర్‌బిఐ తెలిపింది. ఆ గైడ్‌లో కస్టమర్‌లు కొన్ని వస్తువులను ఉంచుకోవచ్చని తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం కొత్త కస్టమర్లు లాకర్లలో చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు, ఆభరణాలను మాత్రమే ఉంచుకోవచ్చు. కాంట్రాక్టు పునరుద్ధరణ సమయంలో ఏమి ఉంచుకోవచ్చో బ్యాంకు మీకు తెలియచేస్తుంది. అంతేకాకుండా లాకర్‌ను కస్టమర్ తన వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే వినియోగించాలి. దానిని ఎవరికీ బదలీ చేయలేరు. దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మోడల్ ఒప్పందాన్ని సిద్ధం చేస్తోంది. ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి స్టాంప్ పేపర్ ఖర్చును బ్యాంకు అథారిటీ భరిస్తుంది. అయితే కొత్త లాకర్ పొందడానికి కస్టమర్ స్టాంప్ పేపర్ ధరను చెల్లించాలి. అనేక వస్తువులను ఉంచడానికి పరిమితులున్నాయి. చట్టపరమైన చెల్లుబాటు లేకుండా ఏదీ ఉంచకూడదు. అవి నగలు అయినా, డాక్యుమెంట్లు అయినా. అలాగే ఏ కస్టమర్ విదేశీ డబ్బును ఉంచుకోలేరు. ఆయుధాలు, మందులు, విషపూరిత వస్తువులు ఉంచరాదని గుర్తుంచుకోవాలి.



## లెక్కలు తేలని సొమ్మును తిరిగిచ్చేందుకు ఆర్‌బిఐ పబ్లిసిటీ!

**న్యూఢిల్లీ, మే 14:** మనలో చాలా మందికి పూర్వీకులు బ్యాంకుల్లో చేసిన డబ్బు డిపాజిట్ల గురించి తెలియదు. వారు అప్పట్లో వారసుల వివరాలను అందించకపోవడం వల్ల ఆ డబ్బు బ్యాంకుల వద్దే క్లెయిమ్ చేయకుండా మిగిలిపోయాయి. అయితే ఆ డబ్బును సరైన యజమానులకు అందించాలని రిజర్వ్ బ్యాంకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో తమ టాప్-100 డిపాజిట్లను ట్రేస్ చేయడానికి, వారి డబ్బును సెటిల్ చేయడానికి బ్యాంకుల ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక ప్రచారాన్ని తీసుకొస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. దీనికి సంబంధించిన ప్రచారాన్ని బ్యాంకులు జూన్ 1, 2023 నుంచి ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం సేవింగ్స్ లేదా కరెంట్ అకౌంట్లలోని బ్యాలెన్స్ లేదా డిపాజిట్ సొమ్ము మెచ్యూరిటీ తేదీ తర్వాత 10యేళ్ల పాటు క్లెయిమ్ చేయకుండా ఉన్నట్లయితే దానిని బ్యాంకులు అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లుగా వర్గీకరిస్తాయి. ఈ క్లెయిమ్ చేయని మొత్తాలను బ్యాంకులు ఆర్‌బిఐ



నిర్వహించే "డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్" ఫండ్‌కి బదలీ చేస్తుంటాయి. తాజాగా రిజర్వ్ బ్యాంకు తీసుకొచ్చిన క్యాంపెయిన్ కింద టాప్-100 క్లెయిమ్ చేయని డిపాజిట్లను 100 రోజుల్లోగా గుర్తించి సెటిల్ చేయడానికి బ్యాంకుల కోసం '100 రోజులు 100 చెల్లింపులు' ప్రచారాన్ని తీసుకొచ్చింది. దేశంలోని సెంట్రల్‌బ్యాంకు అనేక బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను ప్రజలు తెలుసుకునేందుకు ఒక సెంట్రల్ వెబ్ పోర్టల్‌ను కూడా సెట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో ఎవరైనా తమ పూర్వీకులు విడిచిపెట్టిన క్లెయిమ్ చేయని డిపాజిట్ల గురించి తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. డిపాజిట్లను క్లెయిమ్ చేయడానికి సంబంధిత బ్యాంకును గుర్తించి ఆశ్రయించేలా సామాన్య ప్రజలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వం వెల్లడించిన డేటా ప్రకారం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు యేడాది క్రితం రూ.48,262 కోట్ల నుంచి రూ.35,012 కోట్లకు తగ్గాయి.

## నోవార్టిస్ ఇండియా ఒక్కో షేరుపై రూ.47.50 డివిడెండ్

**ముంబై, మే 14:** ప్రస్తుతం మార్కెట్లో ఫలితాల జోరు కొనసాగుతోంది. ఈ క్రమంలో చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు ఫలితాలతో పాటు, డివిడెండ్ ఆదాయాన్ని కూడా ప్రకటిస్తున్నాయి. అయితే ఫార్మా కంపెనీ నోవార్టిస్ ఇండియా కూడా తాజాగా ఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వాలని నిర్ణయించింది. కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు రూ.47.50 డివిడెండ్‌ను చెల్లించనుంది. ఈ క్రమంలో కంపెనీ షేరు ధర రూ.669.30కి చేరుకుంది. స్టాక్ మార్కెట్లకు అందించిన సమాచారంలో రూ.5 ఫేస్ వ్యాల్యూ కలిగిన షేరుపై రూ.10 తుది డివిడెండ్ ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. అలాగే ఒక్కో షేరుపై రూ.37.50 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ అందించాలని కంపెనీ నిర్ణయించింది. దీంతో ఒక్కో షేరు కలిగి ఉన్న ఇన్వెస్టర్లు రూ.47.50 డివిడెండ్ పొందుతారని తెలుస్తోంది. కంపెనీ ఈ డివిడెండ్‌ను ఆగస్టు 2, 2023న లేదా ఆ తర్వాత చెల్లించనుందని తెలుస్తోంది. మార్చి త్రైమాసికం ముగిసే సమయానికి ఆదాయం రూ.76.13 కోట్లుగా ఉందని కంపెనీ వెల్లడించింది. ఇది గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే 22.57 శాతం తక్కువ. 2023 జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర ఆదాయం 92.50 కోట్ల రూపాయలుగా నమోదైంది. 2022 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 117.87 శాతం తక్కువగా ఉంది.

# వాణిజ్యం

## స్మాల్ సేవింగ్స్ రక్షణకు సెబి కసరత్తు


**ముంబై, మే 14:** చిన్న పెట్టుబడిదారులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి), రియల్ ఎస్టేట్ ఆధారిటి చిన్న పెట్టుబడి హోల్డింగ్‌లను అందించే అన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించాలని ప్రతిపాదించింది. రియల్ ఎస్టేట్ హోల్డింగ్స్ అయినటువంటి మాల్స్, గిడ్డంగులు, భవనాలు మొదలైన వాటిలో పెట్టుబడి పెట్టడానికి గత మూడు సంవత్సరాలుగా అనేక వెబ్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటిలో కనీస పెట్టుబడి రూ.లక్ష నుంచి 2,50,000 రూపాయల వరకు ఉంటుంది. వాటిపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం వలన పెట్టుబడిదారులు మోసపోయే అవకాశం ఉంది. కొనుగోలు/ అమ్మకం సమయాల్లో ఏకరీతి ప్రామాణికరణ



లేకపోవడం వల్ల వాటిలో పెట్టుబడులు పెట్టిన వారు నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి రియల్ ఎస్టేట్ ఆధారిత పెట్టుబడిదారులను రక్షించడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించాలని ప్రతిపాదించినట్లు సెబి ఓ ప్రకటనలో పేర్కొంది.

## గృహరుణాల్లో రెండంకెల వృద్ధి

**ముంబై, మే 14:** పెరుగుతున్న ఆర్థిక అవసరాలు, ద్రవ్యోల్బణం దృష్ట్యా, దేశంలో రుణగ్రహీతలు ఎక్కువయ్యారు. ముఖ్యంగా గృహరుణాలు తీసుకునేవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. పర్సనల్ లోన్స్ కూడా మంచి వృద్ధిని కనబరిచాయి. రిటైల్ రుణాల పంపిణీ విషయంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల పాత్ర అధికంగా ఉంది. 2022 సంవత్సరంలో దేశం మొత్తం మీద 34 లక్షల గృహ రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీటి విలువ 9 లక్షల కోట్లకు పైమాటే. ఈ విభాగంలో 18శాతం వార్షిక వృద్ధి నమోదు చేయబడింది. డేటా అనలిటిక్స్ ఫర్మ్ ఈక్విఫాక్స్, లోన్ డిస్ట్రిబ్యూటర్ ఆండ్రోమెడ రిటైల్ రుణాలపై జరిపిన ఓ అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మొత్తం రుణాలలో 25 లక్షల కంటే తక్కువ సైజు కేటగిరీకి గరిష్టసంఖ్యలో ఇచ్చినట్లు అధ్యయనం తేల్చింది. 2022 కేలండర్ ఇయర్‌లో పంపిణీ చేసిన రుణాల్లోనూ 17శాతం పెరుగుదల ఉన్నట్లు చెప్పింది. అదే యేడాది పర్సనల్ లోన్ సెగ్మెంట్ కూడా 57శాతం ఆకట్టుకునే వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించింది. డిసెంబరు 2022 నాటికి రిటైల్ ఇండస్ట్రీ మార్కెట్ పరిమాణం 100 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ప్రకటించింది. వివిధ విభాగాలలో చూస్తే రిటైల్ పరిశ్రమ 54 కోట్ల యాక్టివ్ రుణాలను నివేదించినట్లు అధ్యయనం కనుగొంది. ఇక గృహ రుణం విభాగం సాధించిన వృద్ధిపై లోన్ డిస్ట్రిబ్యూటర్ ఆండ్రోమెడ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ స్వామినాథన్ పలు విషయాలు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు లేదా హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు అన్నీ మంచి సాధిస్తున్నాయని స్పష్టం చేశారు.



## ఎల్‌ఐసి పెట్టుబడులకు భారీ లాభాలు

**ముంబై, మే 14:** ఇటీవలి కాలంలో మల్టీబ్యాగర్ స్టాక్స్ ఒకటి తర్వాత మరొకటి బయటకు వస్తున్నాయి. ఇన్వెస్టర్లను సంపన్నులుగా మార్చేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఎల్‌ఐసి పెట్టుబడులు పెట్టిన కంపెనీ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఇన్వెస్టర్లకు స్వల్పకాలంలో మంచి రాబడులను అందించింది. ఈ స్టాక్ యేడాది కాలంలోనే తన ఇన్వెస్టర్లకు సూపర్ లాభాలను అందించింది. ఈ క్రమంలో స్టాక్ ధర రూ.68.50 స్థాయి నుంచి రూ.127కి పెరిగింది. అంటే వైటిడి ప్రాతిపదికన దాదాపు 85శాతం పుంజుకుంది. ఈ కంపెనీలో ఇన్సూరెన్స్ దిగ్గజం ఎల్‌ఐసికి దాదాపు 6.38శాతం వాటాలు ఉన్నాయి. ఆర్వీఎన్‌ఎల్ షేరు ధర గత నెలలో రూ.72.75 నుంచి రూ.126.35 స్థాయికి పెరిగాయి. ఎన్‌ఎస్ఇలో ఈ క్రమంలో స్టాక్ దాదాపు 70శాతం మేర పెరిగింది. అలాగే ఆరునెలల కాలాన్ని పరిశీలిస్తే స్టాక్‌ధర రూ.55 నుంచి రూ.126.35 స్థాయికి పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ అందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.